https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి: 13 | సంచిక: 266 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 21

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | గురువారం, జూన్ 4, 2026




అత్యధిక కాలం ప్రధానిగా మోడీ
నెహ్రూ రికార్డుకు మోడీ బ్రేక్

02 లో.

## తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు..?

- రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అన్నం తినలేదన్నావ్
- మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా.. బిర్యానీ పెడతా
- మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా
- పవన్ కళ్యాణ్‌కు కేటీఆర్ ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్,జూన్3(ప్రజా ప్రతిభ):** తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతా మన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నారు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. 2023 ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు. 2018లో చంద్రబాబు కూడా పోటీ చేశారని తెలిపారు. పవన్.. తెలంగాణలో పోటీ చేయండి.. ఎవరు వద్దంటున్నారు. ఇక్కడకు వచ్చి అనాయాసంగా మాట్లాడటం సరికాదు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కదం తొక్కిన నేల ఇది. ఆవిర్భావ దినోత్సవం రోజు విభజన తీరు సరిగా లేదని అంటున్నారు. తెలంగాణపై ఉల్టాపల్టా మాటలెందుకు? తెలంగాణ ఏర్పడినప్పుడు

మిగతా 2లో..





### వచ్చే ఏడాది ఖచ్చితంగా పాదయాత్ర చేస్తా

- కడుపులో కత్తులు పెట్టుకుని నవ్వుతూ మాట్లాడలేను
- తెలంగాణ అప్పులపై చర్చకు సిద్ధమే
- మీట్ ద ప్రెస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,జూన్ 3(ప్రజా ప్రతిభ):** వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు ఆయన సమాధానమిచ్చారు. పాదయాత్ర మొదలయ్యేలోపు ఫిట్ అవ్వాలని చూస్తున్నానని చమత్కరించారు. వచ్చే ఏడాది పాదయాత్ర ఎప్పుడు అనేది పార్టీ నిర్ణయిస్తుందని కేటీఆర్ తెలిపారు. 2027లో కచ్చితంగా పాదయాత్ర ఉంటుందని

మిగతా 2లో..



## కర్నాటక సీఎంగా డికె.శివకుమార్ ప్రమాణస్వీకారం

- ఉపముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్
- మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం
- సిద్దరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు
- కార్యక్రమానికి హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్ , రేవంత్ రెడ్డి

**బెంగళూరు,జూన్ 3(ప్రజా ప్రతిభ):** కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు.

మిగతా 2లో..



## అపజయమే.. అగ్నిజ్వాల!

- 'అదే నా రాస్తా.. నే వస్తున్నా' : తెలంగాణపై తగ్గేదే లేదంటున్న పవన్ కళ్యాణ్
- వరుస ట్వీట్లతో పొలిటికల్ హీట్ పెంచిన జనసేనాని
- శేషేంద్ర శర్మ పవర్‌ఫుల్ కవితతో ప్రత్యర్థులకు గట్టి కౌంటర్
- తెలంగాణలో పోటీ తథ్యం.. క్లారిటీ ఇచ్చేసిన ఏపీ డిప్యూటీ సీఎం

**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాజకీయాలపై జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి తన మార్క్ వ్యూహాన్ని ప్రకటించారు. తెలంగాణ

మిగతా 2లో..

## పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజంలో తెలంగాణ-దక్షిణాఫ్రికా భాగస్వామ్యం

**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):** నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, విద్య, పరిశ్రమలు, పెట్టుబడుల రంగాల్లో పరస్పర సహకారాన్ని విస్తరించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం, దక్షిణాఫ్రికా మధ్య కీలక చర్చలు జరిగాయి. దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఐటీ, ఫార్మా, రక్షణ, ఏరోస్పేస్



రంగాలకు ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదిగిందన్నారు. ఫార్చ్యూన్-500 కంపెనీలు తమ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల

మిగతా 2లో..



## తెలంగాణ - జర్మనీ మధ్య కీలక ఎంఓయూ

- టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో సహకారం
- తెలంగాణ రైజింగ్ విజన్‌పై జర్మనీ ప్రతినిధుల ప్రశంసలు

**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ భాగస్వామ్యాల విస్తరణలో మరో కీలక అడుగు వేసింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, జర్మనీలోని తురింగియా మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. జర్మనీ తురింగియా రాష్ట్ర ముఖ్యమంత్రి మారియో వోయిట్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం

మిగతా 2లో..

## ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

- 21మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు
- ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,జూన్3(ప్రజా ప్రతిభ):** దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో



రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న

మిగతా 2లో..

## తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు..





- భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ
- పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు..
- శాస్త్రీయ పద్ధతిలో విలువలు సవరించినట్లు తెలిపిన మంత్రి పొంగులేటి
- వాస్తవ ధరలకు అనుగుణంగా మార్పులు చేసినట్టు వెల్లడి



**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):** తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రకటించారు. వాస్తవ మార్కెట్ పరిస్థితులకు, ప్రభుత్వ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఈ సవరణ కోసం ప్రభుత్వం

మిగతా 2లో..





## ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు 'స్పెషల్ టెట్'

- ఏడాదికి రెండు సార్లు అదనంగా పరీక్షలు
- తెలంగాణ విద్యాశాఖ సంచలన నిర్ణయం.. ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ యోగితారాణా
- సాధారణ టెట్‌కు అదనంగా మరో రెండు ప్రత్యేక పరీక్షలు
- ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిపై సర్కార్ సానుకూల స్పందన

**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలోని ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ప్రయోజనాలే

మిగతా 2లో..



## రాష్ట్రాలు వేరైనా తెలుగువారంతా ఒక్కటే

- ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా రాజకీయం చేయొచ్చు
- పవన్ కళ్యాణ్‌పై విమర్శల నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్య

**అమరావతి,జూన్ 3(ప్రజా ప్రతిభ):** రాష్ట్రాలు వేరైనా తెలుగువారంతా ఒక్కటేనని, అనవసర వివాదాలతో ప్రాంతీయ విద్వేషాలు సృష్టించడం సరికాదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## డిండిలో ఘోర విషాదం

- పిడుగుపాటుకు కాపరితో పాటు 136 గొర్రెలు మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు బాలు నాయక్, బీర్ల ఐలయ్య
- మంత్రి జూపల్లితో ఫోన్లో మాట్లాడిన దేవరకొండ శాసనసభ్యుడు
- యాదవ సంఘం తరపున రూ.1 లక్ష తక్షణ ఆర్థిక సాయం అందజేత

**దేవరకొండ, జూన్ 03 (ప్రజా ప్రతిభ):** డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో మంగళవారం అత్యంత ఘోరమైన విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు (పిడుగుపాటుకు) నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలానికి చెందిన గొర్రెల కాపరి ఎల్లయ్యతో పాటు, ఆయన జీవనాధారమైన 136





గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఒకే కుటుంబానికి చెందిన పెద్ద దిక్కుతో పాటు మంద మొత్తం తుడిచిపెట్టుకుపోవడంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా పశుపోషకుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది.

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు

విషయం తెలిసిన వెంటనే దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, గొర్రెలు-మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత-తిరుపతయ్య, డైరెక్టర్ క్యామ మల్లేష్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన గొర్రెల మందను పరిశీలించి, అనంతరం

మిగతా 2లో..



## ప్రిన్స్‌టన్ విద్యా సంస్థలకు సుప్రీం మొట్టికాయలు

- అమెరికా యూనివర్సిటీ పేరు వాడటంపై ఆంక్షలు
- తక్షణం సంబంధం లేదంటూ ప్రకటన విడుదలకు ఆదేశం

**న్యూఢిల్లీ,జూన్3(ప్రజా ప్రతిభ):** అమెరికాలో ఉన్న ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ పేరు వాడుతుండటంపై తెలంగాణలోని ప్రిన్స్‌టన్ విద్యాసంస్థలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ యూనివర్సిటీకి తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ బోర్డులు పెట్టాలని తెలంగాణ కాలేజీని

మిగతా 2లో..

https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
రాష్ట్రీయం । జాతీయం
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
గురువారం
జూన్ 4, 2026

## ప్రిన్స్‌టన్ విద్యా సంస్థలకు సుప్రీం మొట్టికాయలు

మొదటి పేజీ తరువాయి..

ఆదేశించింది. జూన్ 12లోగా ప్రముఖ దినపత్రికల్లో కనీసం పావు పేజీ ప్రకటనలు ఇవ్వాలని కాలేజీ యాజమాన్యాన్ని ఆదేశించింది. అమెరికా యూనివర్సిటీ విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ 'ప్రిన్స్‌టన్' పేరుతో కాలేజీలను నడుపుతోంది. తమ ట్రేడ్‌మార్క్‌ను వినియోగిస్తున్న వాగ్దేవి సంస్థలపై అమెరికాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ' కేసు పెట్టింది. దీనికి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. కాలేజీ వెబ్‌సైట్లలో అందరికంటే పెద్ద అక్షరాలతో 'డిస్‌క్లెయిమర్ నోటీసు' స్పష్టంగా ప్రదర్శించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కళాశాలకు సంబంధించిన అన్ని రకాల సర్టిఫికెట్లు, ఇతర అన్ని పత్రాలు, ఫారాలపై తప్పని సరిగా డిస్‌క్లెయిమర్ ముద్రించాలని స్పష్టం చేసింది. నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యేలోపే నిబంధనలను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతర్జాతీయ బ్రాండ్ల పేరుతో విద్యార్థులు అయోమయానికి గురి కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు..?

మొదటి పేజీ తరువాయి..

11 రోజులు అన్నం తినలేదని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం రోజు పవన్ సభ పెడతానంటే ఎలా. పవన్ మీటింగ్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం' అని తెలిపారు. తెలంగాణకు దిక్సూచి కేసీఆర్ అని.. వేరే ఎవరూ అవసరం లేదన్నారు. 'పవన్ కళ్యాణ్.. మీరు ఇక్కడకి రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానమని పవన్ అన్నారు. మద్రాసు నుంచి ఆంధ్ర వేరు పడాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. అది కూడా ప్రాంతీయవాదమే అంటారా? మోదీ తన ప్రాంతీయవాదంతో.. తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను తరలించుకుపోతున్నారు. జాతీయవాదం ముసుగులో ఆర్థిక పాంత్రీయవాదం చేయటం సరైందేనా? దీనికి పవన్ కల్యాణ్ సమాధానం చెప్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది బలిదానాల రక్తంతో తడిసిన నేల తెలంగాణ అని మాజీ మంత్రి అన్నారు. ఒకటికి రెండు సార్లు ఆలోచించి పవన్ మాట్లాడాలని హితవుపలికారు. ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే పోటీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని కేటీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్ర, తెలంగాణను కలిపింది కాంగ్రెస్ అని విమర్శించారు. 1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కర్కశంగా అణిచివేసింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే అని.. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పోరాటం, దీక్ష లేకపోతే.. తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేంటి అని ప్రశ్నించారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. అప్పులపై ఒక్కో మంత్రి.. ఒక్కో లెక్క చెబుతున్నారన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

## అత్యధిక కాలం ప్రధానిగా మోడీ

### నెహ్రూ రికార్డుకు మోడీ బ్రేక్

**న్యూఢిల్లీ,జూన్3(ప్రజా ప్రతిభ):** నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. ఈ నెల 10న ఇండియాకు అత్యధిక కాలం పని చేసిన ప్రధానిగా నిలవబోతున్నారు. అది కూడా ఎన్నికల్లో గెలిచి, అత్యధిక రోజులు ప్రధానిగా కొనసాగిన జవహర్ లాల్ నెహ్రూను దాటేయబోతున్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ మే 13, 1952న పదవీ బాధ్యతలు చేపట్టారు. మే 27, 1964న ఆయన మరణించేవరకు ప్రధానిగానే ఉన్నారు. అలా మొత్తం 4,398 రోజులు ప్రధానిగా కొనసాగారు. ఇంతకాలం పదిలంగా ఉన్న ఈ రికార్డును మోదీ జూన్ 10న చెరిపేయబోతున్నారు. ఈ నెల 10తో మోదీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుంటారు. మోదీ మొదటిసారిగా మే 26, 2014న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన ప్రధానిగా కొనసాగుతున్నారు. మోదీ ఇంతకుముందు కూడా ప్రధానిగా మరో రికార్డును బద్దలుకొట్టారు. వరుసగా, అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ రికార్డును జూలై 5, 2025న దాటేశారు. ఇందిరాగాంధీ జనవరి 24, 1966న ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి, వరుసగా 4,077 రోజులపాటు కొనసాగారు. ఆమె మార్చి 24, 1977లో వరకు ప్రధానిగా కొనసాగారు. అలా, ఇందిరా గాంధీ కంటే ఎక్కువ రోజులు వరుసగా ప్రధానిగా మోదీ కొనసాగుతున్నారు. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి దేశ జనాభా దాదాపు 34 కోట్లు. కానీ, మోదీ 2014లో పదవి చేపట్టే సమయానికి దేశ జనాభా 131 కోట్లు. ప్రస్తుతం 146 కోట్లు అని అంచనా. ఇన్నేళ్లలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల భాగస్వామ్యం కూడా పెరిగింది. దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1951?52లో 53 రాజకీయ పార్టీలు పోటీ చేశాయి. 2014 లోక్‌సభ ఎన్నికల సమయానికి దేశంలో 464 పార్టీలు పోటీచేయగా, 2024 ఎన్నికల సమయానికి 744 పార్టీలు పోటీ చేశాయి. దేశ తొలి ఎన్నికల సమయంలో 17 కోట్ల మంది ఓటు వేయగా, 2014 నాటికి దాదాపు 84 కోట్ల మంది ఓటు వేశారు. నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యమే ఎక్కువగా ఉండేది. అప్పట్లో 489 లోక్‌సభ స్థానాలుంటే అందులో 364 సీట్లు కాంగ్రెస్ దక్కించుకుంది.

## పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

మొదటి పేజీ తరువాయి..

విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలతో హైదరాబాద్ నాలెడ్జ్ సిటీగా గుర్తింపు పొందిందన్నారు.

**మెడికల్ టూరిజానికి ప్రాధాన్యం:** తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉండటంతో అనేక దేశాల ప్రజలు చికిత్స కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని సీఎం తెలిపారు. హైదరా బాద్‌ను ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ రంగంలో దక్షిణాఫ్రికాతో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించవచ్చని సూచించారు. డిసెంబర్‌లో జరగనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026"లో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ప్రతినిధులను ఆహ్వానించారు. దీనికి స్పందించిన పాల్ మషాటిలే, పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

**భారత్ ఫ్యూచర్ సిటీపై వివరాలు:** అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న "భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టును కూడా సీఎం వివరించారు. పర్యావరణహితంగా, నెట్ జీరో విధానంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో పారదర్శక పారిశ్రామిక విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. దక్షిణాఫ్రికా పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని ఆహ్వానించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు ఉందన్నారు. ఆరోగ్య రంగంలో తెలంగాణ-దక్షిణాఫ్రికా భాగస్వామ్యం ఇరు ప్రాంతాలకు ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

### భారత్‌తో చారిత్రక బంధం

దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే మాట్లాడుతూ భారత్, దక్షిణాఫ్రికాల మధ్య దశాబ్దాలుగా బలమైన సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా భారత కంపెనీలకు ఆఫ్రికా మార్కెట్లలో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా ఫార్మా, ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దక్షిణాఫ్రికా మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కర్నాటక సీఎంగా డికె.శివకుమార్

## ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి..

లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా



ప్రమాణస్వీకారం చేశారు.

రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు.



జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్‌చందర్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేజీ జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరే గౌడ, యూటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఖర్గే, యతీంద్ర సిద్ధరామ్యయ, లక్ష్మి హెబ్బాల్కర్ ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది ఖచ్చితంగా పాదయాత్ర చేస్తా

మొదటి పేజీ తరువాయి..

పునరుద్ఘాటించారు. ఎక్కడి నుంచి ఎక్కడికి, ఏ టైమ్‌లో పాదయాత్ర చేయాలనే దానిపై పార్టీలో పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కడుపులో కత్తులు పెట్టుకుని.. పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అందుకే తనకు అహంకారమని అంటారేమో అని తెలిపారు. మీకు అహంకారమని అంతా అనుకుంటారని ఇంటర్వ్యూల్లో చెప్పారు కదా.. దాని గురించి ఎప్పుడైనా ఆలోచిస్తారా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు కేటీఆర్ ఈ మేరకు స్పందించారు.

నాకు అహంకారమని అంతా ఎందుకు అనుకుంటారని కచ్చితంగా ఆలోచిస్తుంటానని కేటీఆర్ తెలిపారు. అయితే కొంతమందికి కొన్ని కొన్ని మ్యాన్యుఫ్యాక్షరింగ్ డిఫెక్ట్ ఉంటాయని అన్నారు. అలాగే తనకు బాడీ లాంగ్వేజ్ సమస్య ఉందని తెలిపారు. అందుకే నవ్వుతూ మాట్లాడమని మిత్రులు చెబుతుంటారని.. కానీ అలా లేని నవ్వు తెచ్చుకుని నాకు మాట్లాడటం రాదని చెప్పారు. తెలంగాణ వాడిని కదా.. కడుపులో కత్తులు, పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక విప్లవాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధిలో నంబర్‌వన్‌గా ఎదిగిందని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదని స్పష్టం చేశారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలిచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. రెండేళ్లుగా ప్రభుత్వ ఆదాయం పతనమవుతోందని తెలిపారు. కరోనా కంటే డేంజర్ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూనే ప్రభుత్వ ప్రకటనల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పు రూ.2.8 లక్షలు మాత్రమేనని తెలిపారు. రెండున్నరేళ్లలో

కాంగ్రెస్ పార్టీ రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని పేర్కొన్నారు. అప్పులు చేడయంలో రేవంత్ ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని విమర్శించారు. అప్పు చేసి తీసుకొచ్చిన ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు తీరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతున్నది కాకిలెక్కలు అని కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో రూ.29వేల కోట్ల అప్పు మాత్రమే తీర్చారని తెలిపారు. నెలకు రూ.6వేల కోట్ల అప్పు తీరుస్తాన్న మనేది అబద్ధమని స్పష్టం చేశారు. రూ.2వేల కోట్లే చెల్లిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వల్ల తెలంగాణకు ముప్పు పొంచి ఉన్నదని హెచ్చరించారు. రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు.

### తెలంగాణలో పెరగనున్న

## భూముల విలువలు..

మొదటి పేజీ తరువాయి..

శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ల డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట్ల ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు.

ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ప్రజలపై అనవసర భారం పడకుండా హేతుబద్ధంగానే ఈ మార్పులు చేశామని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## అపజయమే.. అగ్నిజ్వాల!

మొదటి పేజీ తరువాయి..

గడ్డపై జనసేన జెండా ఎగరడం ఖాయమని, అక్కడ పోటీ చేసే విషయంలో తాను వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ బుధవారం రాత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక అరాచకమైన పోస్ట్ పెట్టారు. ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ రాసిన పవర్‌ఫుల్ కవితను తెలంగాణ యాసలో కోట్ చేస్తూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు.

"మరణం మహాప్రబంధంగా ప్రతిధ్వనిస్తుందో.. అదే నా రాస్తా.."

తెలంగాణపై తనకున్న నిబద్ధతను, పోరాట పటిమను చాటిచెప్పేలా పవన్ కళ్యాణ్ షేర్ చేసిన ఆ కవితా పంక్తులు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి:

"ఏ రస్తా యుద్ధాలు చేస్తుందో.. ప్రాణాల్ని ఆటబంతుల్లా విసిరేస్తుందో.. గెలుస్తుందో, ఓడుతుందో.. కానీ ముందుకు పోతుందో.. అదో నా రస్తా..

ఏ రస్తాలో సంకెళ్లు కూడా సవాల్ చేస్తాయో.. ఏ రస్తాలో అపజయం కూడా అగ్నిజ్వాలై మండుతుందో.. ఏ రాస్తాలో మరణం మహాప్రబంధంగా ప్రతిధ్వనిస్తుందో.. అదే నా రాస్తా.."

ఈ పవర్‌ఫుల్ కవితను పోస్ట్ చేయడానికి ముందే ఆయన.. "జై తెలంగాణ.. జై భారత్.. జైహింద్" అంటూ స్లోగన్స్ ఇవ్వడం విశేషం.

### వెనక్కి తగ్గేదే లేదు.. మీడియా ముందే క్లారిటీ!

ఇటీవల జరిగిన మీడియా సమావేశంలోనే తెలంగాణలో జనసేన కచ్చితంగా పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. తాజా ట్వీట్ ద్వారా తాను అన్న మాటపై ఎంత బలంగా ఉన్నారో పొలిటికల్ సర్కిల్స్‌కు మరోసారి హింట్ ఇచ్చారు.

గెలుపోటములతో సంబంధం లేకుండా, ఎన్ని అవరోధాలు ఎదురైనా తెలంగాణ సమాజం కోసం తన పోరాటం సాగుతుందని, అపజయాలనే అగ్నిజ్వాలలుగా మార్చుకుని ముందుకు సాగుతానని ఈ కవిత ద్వారా జనసేనాని చాటిచెప్పారు. ఈ ట్వీట్‌తో తెలంగాణ జనసైనికుల్లో కొత్త జోష్ నెలకొంది.

### ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు

## 'స్పెషల్ టెట్'

మొదటి పేజీ తరువాయి..

ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ఇవాళ ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలకు 'టెట్' అర్హత తప్పనిసరి కావడంతో.. ప్రస్తుతం సర్వీస్‌లో ఉండి టెట్ అర్హత సాధించాల్సిన టీచర్ల కోసం ఏడాదికి అదనంగా రెండు 'స్పెషల్ టెట్' పరీక్షలు నిర్వహించేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సెక్రెటరీ డాక్టర్ యోగితారాణా బుధవారం అధికారికంగా ఉత్తర్వులు (జీఓ) జారీ చేశారు.

### సాధారణ టెట్‌కు అదనం.. ఉపాధ్యాయులకు బంపర్ ఛాన్స్!

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు సాధారణ టెట్ పరీక్షలను నిర్వహిస్తోంది. అయితే, వీటితో సంబంధం లేకుండా కేవలం ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసమే ప్రత్యేకంగా మరో రెండు టెట్ ఎగ్జామ్స్ నిర్వహించనుండడం విశేషం. దీనివల్ల ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు టెట్ క్వాలిఫై కావడానికి మరిన్ని అదనపు అవకాశాలు లభించినట్లయింది. ఈ ప్రత్యేక టెట్ నిర్వహణకు సంబంధించి తక్షణ చర్యలు చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

### నివేదికల సమగ్ర అధ్యయనం తర్వాతే..

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టెట్ ఛైర్మన్ సమర్పించిన ప్రతిపాదనలు, నివేదికలను సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే ఉపాధ్యాయులకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

### ఉపాధ్యాయ సంఘాల పోరాటానికి లభించిన విజయం

టీచర్ల నియామకాలు, ప్రమోషన్ల ప్రక్రియకు టెట్ అర్హత తప్పనిసరి అని నిబంధనలు ఉన్న నేపథ్యంలో.. ఇన్-సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక పరీక్షలు పెట్టాలని ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున కోరాయి. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డితో పాటు పీఆర్టీయూటీఎస్, ఎస్టీయూటీఎస్, టీఆర్టీఎఫ్ వంటి ప్రముఖ ఉపాధ్యాయ ఫెడరేషన్ల నుంచి వచ్చిన వినతులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించింది. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన ఈ విజ్ఞప్తులకు రెస్పాండ్ అవుతూ సర్కార్ ఈ కీలక జీవోను విడుదల చేయడంతో ఉపాధ్యాయుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### ఢిల్లీ హోటల్‌లో

## ఘోర అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది. హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### రాష్ట్రాలు వేరైనా

## తెలుగువారంతా ఒక్కటే

మొదటి పేజీ తరువాయి..

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని తెలంగాణలో కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎక్కడైనా రాజకీయం చేసే హక్కు ఉంటుందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో నేను తమిళనాడు వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ కూడా ఇతర రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ తాము జాతీయ పార్టీ అని ప్రకటించుకుంది కదా.. ఇప్పుడెందుకు అనవసరంగా మాట్లాడుతున్నారు. అమెరికాలో కూడా తెలుగువారు సెనేటర్లు అవుతున్నారు. ప్రజాసేవ చేసినవారినే ప్రజలు ఆదరిస్తారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు తెలంగాణలో మాట్లాడుతున్న మాటలు ఎంతమాత్రం కరెక్ట్ కాదు. రెండు రాష్ట్రాలుగా విడిపోయి 12 ఏళ్లు అవుతోంది. ఇన్నాళ్ల తర్వాత ఇప్పుడెందుకు మళ్లీ ఇవన్నీ సృష్టిస్తున్నారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం ఎవరికీ మంచిది కాదు. తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ.. తెలుగువారిగా అంతా కలిసికట్టుగా ఉండాలి. రెండు రాష్ట్రాలనూ ప్రగతి పథంలో నడిపించుకోవడమే అందరి లక్ష్యం కావాలి' అని అన్నారు.

## డిండిలో ఘోర విషాదం

మొదటి పేజీ తరువాయి..

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎల్లయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

### మంత్రి జూపల్లితో ఎమ్మెల్యే చర్చలు

బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున గరిష్టంగా న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఎమ్మెల్యే బాలు



నాయక్ ఫోన్లో మాట్లాడారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధిత కుటుంబానికి అవసరమైన ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### యాదవ సంఘం తక్షణ సాయం

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వేదికగా బాధిత కుటుంబానికి యాదవ సంఘం ప్రతినిధులు రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రమజీవి అయిన ఎల్లయ్య కుటుంబాన్ని కోల్పోవడం యాదవ సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

### గొర్రెలకు బీమా తప్పనిసరి: ఎమ్మెల్యే బాలు నాయక్

ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గొర్రెల కాపరులు తాము పెంచుకునే జీవాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ (బీమా) చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు బీమా మాత్రమే కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఈ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## తెలంగాణ - జర్మనీ మధ్య కీలక ఎంఓయూ

మొదటి పేజీ తరువాయి..

బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మారియో వోయిట్ మాట్లాడుతూ తెలంగాణను భారతదేశంలో ఆవిష్కరణలు, అభివృద్ధికి కేంద్రబిందువుగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన "తెలంగాణ రైజింగ్-2047" దార్శనికతపై ప్రశంసలు వ్యక్తం చేశారు. భారత-జర్మనీ సంబంధాల్లో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంతో కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నాయని వివరించారు. జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దేందుకు సహకరించాలని తురింగియా ప్రభుత్వాన్ని కోరారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాల ఆధునీకరణకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మారియో వోయిట్, తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు జర్మనీ పరిశ్రమలు, విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ యువత ప్రతిభ కనబరుస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీతో పాటు అనేక అంతర్జాతీయ సంస్థల్లో తెలంగాణకు చెందినవారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని చెప్పారు. జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం జర్మన్ భాషా పరిజ్ఞానం అవసరమని, హైదరాబాద్‌లో భాషా శిక్షణ కార్యక్రమాల విస్తరణకు సహకరించాలని కోరారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు గురించి కూడా సీఎం వివరిం చారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్-500 సంస్థలను ఆకర్షించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడుల అవకాశాలు తురింగియా ముఖ్యమంత్రి మారియో వోయిట్, సెమీకండక్టర్ రంగానికి చెందిన జర్మన్ కంపెనీల ప్రతినిధి బృందాన్ని తెలంగాణకు పంపేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను పరిశీలించనున్నట్లు తెలిపారు.

# ఇన్‌ఛార్జ్ డాక్టర్‌తోనే నెట్టుకొస్తున్న మంగపేట పీహెచ్‌సీ..

- డాక్టర్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- మంగపేట దవఖానాలో టాబ్లెట్స్ కరువు.
- వైద్యం అందక పేదలు అల్లాడటంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం
- ప్రైవేట్ ఆస్పత్రుల వైపు పేదల చూపు
- డీఎంహెచ్వో కి విద్యార్థి సంఘాలు వినతి పత్రం అందజేత






**ములకలపల్లి, జూన్ 3 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మండల కేంద్రంలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు నెలలుగా ఖాళీగా ఉన్న రెగ్యులర్ డాక్టర్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి (డిఎంహెచ్వో) వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ములకలపల్లి మండలంలోని పేద, గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో మంగపేట పీహెచ్‌సీ ఎంతో కీలకమైనదన్నారు. అయితే ఇక్కడ రెగ్యులర్ వైద్యులు లేకపోవడం, కేవలం ఇన్‌ఛార్జ్ డాక్టర్లతోనే నడిపించడం వల్ల ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జ్ వ్యవస్థ వల్ల రోగులకు సరైన సమయం కేటాయించే వారే కరువయ్యారని మండిపడ్డారు. ఆస్పత్రిలో సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, మందులు ఇచ్చే ఫార్మసిస్ట్‌లు, పరీక్షలు చేసే ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. దీనివల్ల మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నిలువునా దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. ఇన్‌ఛార్జ్ విధానాన్ని పక్కన పెట్టి ములకలపల్లి పీహెచ్సీ కి వెంటనే రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి. రోగులకు సకాలంలో మందులు అందేలా ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్ పోస్టును భర్తీ చేయాలి. రోగ నిర్ధారణ పరీక్షల కోసం పేదలు ఇబ్బంది పడకుండా వెంటనే ల్యాబ్ టెక్నీషియన్‌ను అందుబాటులోకి తీసుకురావాలి అన్నారు. ఈ సమస్యల తీవ్రతను గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే మంగపేట పీహెచ్సీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# "నకిలీ విత్తనాల ఆరోపణలు అవాస్తవం

## - రైతుల ఘాటు కౌంటర్"





**దమ్మపేట జూన్ 03,( ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఏకులపోతమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో రైతు ధారా ప్రసాద్ శ్రీకర విత్తనాలపై చేసిన ఆరోపణలను మండల రైతులు తీవ్రంగా ఖండించారు. శ్రీకర్ మేజ్ సీడ్ ఆర్గనైజర్ బొబత్తుల శివ నాగరాజుకు మద్దతుగా నిలిచిన రైతులు, తమకు అందించిన శ్రీకర్-161 విత్తనాలలో ఎలాంటి లోపాలు లేవని స్పష్టం చేశారు. 350 ఎకరాల్లో 29 మంది రైతులు ఈ విత్తనాలు సాగు చేయగా, ఒక్క గట్టుగూడెం గ్రామానికి చెందిన ధారా ప్రసాద్ కు మినహా మిగిలిన వారందరికీ మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు సీడ్ పెట్టిన తరువాత దాని ఆలనా పాలన చూడవాల్సిన బాధ్యత రైతు కు ఉంటుందని అన్నారు పంటను గాలికి వదిలేస్తే దిగుబడి ఎలా వస్తుందని రైతులు ప్రశ్నించారు

ఎకరానికి రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు పెట్టుబడి అవసరమయ్యే ఫర్టిలైజర్స్ వ్యవసాయంలో బ్యాంకులు కూడా హామీలు అడుగుతున్న సమయంలో, ఎలాంటి పూచీకత్తు లేకుండా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులకు పెట్టుబడులు అందిస్తున్న ఆర్గనైజర్లను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రైతులు మండిపడ్డారు.ధారా ప్రసాద్ వంటి వ్యక్తుల చర్యల వల్ల భవిష్యత్తులో రైతులకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోతే తమ పరిస్థితి ఏమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మోసపురితమైన ఆరోపణలతో రైతులను, ఆర్గనైజర్లను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

# మురుగు కాలువల సమస్యలు పరిష్కరిస్తాం - సర్పంచ్

## బంజారా కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ నిర్వహణ

**దమ్మపేట జూన్03, (ప్రజా ప్రతిభ):**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామ పంచాయతీ 3, 4 వ వార్డులలో వర్షాకాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలలో భాగంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు బుధవారం కార్యదర్శి బండి అనంత కుమార్, 4వ వార్డు సభ్యులు మరియు ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, 3 వ వార్డు సభ్యులు ధర్మసోతు పద్మ, నరేష్ తో కలిసి వీధి వీధిన తిరిగారు. ముఖ్యంగా సిమెంట్ రోడ్ల పై నీరు నిలిచే ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలు, మురుగునీటి కాలువలలో అడ్డుగా వేసిన వాటిని తొలగించాలి అని సంబంధింత ఇంటి యజమానులకు తెలియజేస్తూ, సిమెంట్ రోడ్డు అంచుకు డ్రైనేజ్ పై కంచెలు వేసినవారికి తొలగించాలి అని, పాడుబడ్డ ఇండ్లలో నుండి పాములు వస్తున్నాయి అని వచ్చిన పిర్యాదులు మేరకు శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తొలగించాలి అని, ఖాళీ ఇండ్ల స్థలాలలో చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలి అని, మురుగు నీరు వెళ్ళకుండా ఇండ్ల ముందు ర్యాంప్ లు తీయాలి అని, పెన్షన్ రానివారు అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగాలి అని తెలియజేశారు. తదనంతరం బంజారా కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన పిల్లలను మన ఊరి బడిలోనే చదివిద్దాం అంటూ, ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం మరియు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం చదువుతో పాటు ప్రతీరోజు హోమ్ వర్క్, ఎఫ్.ఎ, ఎస్.ఎ పరీక్షలు నిర్వహించబడతాయి అని విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానికులకు ఉపాధ్యాయులు తెలియచేయగా సర్పంచ్ ప్రభుత్వ పథకాలు అందే వారు తప్పనిసరిగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి అని అవగాహన కల్పించారు. తదనంతరం నెమలిపేట ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, చిన్నశెట్టి ముక్తేశ్వరావు, సిబ్బంది పగడాల గోపి, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు నిత్యవసరాలు పంపిణీ

- గుడ్ షెఫర్డ్ సేవలు అభినందనీయం
- సర్పంచ్ విజయ





**ములకలపల్లి, జూన్ 03 (ప్రజా ప్రతిభ):**

సమాజంలో వెనుకబడిన వర్గాలకు గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని స్థానిక సర్పంచ్ విజయ కొనియాడారు. బుధవారం ములకలపల్లి మండల పరిధిలోని రాచన్నగూడెం పంచాయతీలో గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ కుటుంబాలకు సంస్థ ప్రతినిధులు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయతో పాటు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గుడ్ షెఫర్డ్ సంస్థకు చెందిన సిస్టర్ ఉదయ, సిస్టర్ దీప్తి, సిస్టర్ బెనోసియా, అలాగే పొడియం శ్రీరాములు, సుజాత, నాగరాజు, బాలరాజు మరియు అంగన్వాడీ టీచర్ కరుణ తదితరులు పాల్గొని వలస ఆదివాసీలకు నిత్యవసరాలను అందజేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తాటి

- ఘనంగా ఓణీల అలంకరణ, పంచకట్ట వేడుక
- చిన్నారులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలు అందజేత



**ములకలపల్లి , జూన్ 3 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మండల కేంద్రంలోని రాజుపేట కాలనీలో గల రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఓణీల అలంకరణ మరియు పంచకట్ట వేడుకల్లో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తుమ్మలపల్లి రాజేష్ - లక్ష్మి దంపతుల కుమార్తె అమృతసాయి, కుమారుడు త్రిలోచన సాయిల సాంప్రదాయ వేడుకకు హాజరైన ఆయన, చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేసి, వారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ శుభకార్యంలో మాజీ సర్పంచ్ బైటి రాజేష్, ఉరబద్ది వెంకన్న, వనమా శీను మరియు పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న బత్తుల అంజి

- చిన్నారులను ఆశీర్వదించిన బత్తుల అంజి



**ములకలపల్లి, జూన్ 03 (ప్రజా ప్రతిభ):**

ములకలపల్లి మండల కేంద్రంలోని రాజుపేట కాలనీలో రాయల్ ఫంక్షన్ హాల్ నందు తుమ్మలపల్లి రాజేష్ - లక్ష్మీ దంపతుల కుమార్తె, కుమారుల నూతన వస్త్రాలంకరణ (ఓణీల అలంకరణ మరియు పంచకట్టు) వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పిటిసి బత్తుల అంజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకలో పాల్గొన్న ఆయన చిన్నారులను ఆశీర్వదించి, వారికి నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి జహీరుద్దీన్, అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల మహేష్, సాదం శ్రీను, నరేష్ మేకల మరియు స్థానిక ముఖ్య నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి
# హరీష్ రావు జన్మదిన వేడుకలు

### నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట జూన్03, (ప్రజా ప్రతిభ):**

అశ్వరావుపేట నియోజకవర్గంతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, ట్రబుల్ షూటర్,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దారా యుగంధర్ గాజుబోయిన యేసుబాబు బుడే, అబ్దుల్ జిన్నా , పెద్దగొల్లగూడెం ఉప సర్పంచ్ రామకృష్ణ ,కాసిని శ్రీను దమ్మపేట వార్డ్ మెంబర్లు దారా రాము గోళ్ళ భవనీ కృష్ణ యాదవ్ ,ఉయ్యాల లక్ష్మీ నారాయణ ,రూపా రాంబాబు ,తాళ్ళ వెంకటేశ్వరరావు పెద్దగోళ్ళగూడెం వార్డ్ మెంబర్ మేడి వెంకటరావు,మద్దెల పుల్లారావు ,వెలుగోటి మహేష్ ,దండాబత్తుల కాంతారావు ,పోలరాజు ,వెంకన్న ,పాశం ప్రసాద్ , ఇప్ప భద్రతదితరులు పాల్గొన్నారు.

# గోమాతకు జాతీయ గౌరవం దక్కాలి

### - ఘనంగా 'గో సమ్మాన్ ఆహ్వానం అభియాన్'
### - ఎంఆర్ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ
### సంపూర్ణ గోహత్య నిషేధ చట్టం తేవాలి
### గోరక్ష ప్రముఖ్ హేమంత్ దాసు



**ములకలపల్లి, జూన్ 03 (ప్రజా ప్రతిభ):**

దేశంలో సంపూర్ణ గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలని, గోమాతకు జాతీయ గౌరవం అందించడంతో పాటు గోవుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ ములకలపల్లి మండల రెవెన్యూ కార్యాలయం లో బుధవారం వినతి పత్రం సమర్పించారు. 'గో సమ్మాన్ ఆహ్వానం అభియాన్' (గోవులకు గౌరవం, రక్షణ కల్పించే ఉద్యమం) లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గోమాత భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ఆవులను పూజించడమే కాకుండా వాటికి పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గోవుల సంరక్షణకు పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ్ హేమంత్ దాసు, జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ గొడ్ల రాజు, పలువురు గోమాత ప్రేమికులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

# మొద్దులగూడెంలో త్రాగునీటి కష్టాలు తీర్చిన

### వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు

**దమ్మపేట జూన్ 03, (ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలంమొద్దులగూడెం:గ్రామంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ప్రజలు గత కొన్ని రోజులుగా ఇక్కడి త్రాగునీటి మోటార్ పంపు పాడవటంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు దృష్టికి వచ్చింది.సమస్య తీవ్రతను తెలుసుకున్న శివ నాగరాజు వెంటనే స్పందించి, పాత మోటారు స్థానంలో కొత్త మోటారును తెప్పించి, పంచాయతీ సిబ్బందితో దగ్గరుండి అమర్చారు. మోటార్ పునరుద్ధరణ జరగడంతో నీటి సరఫరా యధావిధిగా సాగింది.
చాలా రోజుల నుంచి పడుతున్న నీటి కష్టాలు తీరడంతో స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, తమకు తాగునీటి ఇబ్బంది లేకుండా చేసిన వార్డు సభ్యులు బుబత్తుల శివ నాగరాజు కి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావు రఘు, దొడ్డ లక్ష్మణరావు, ఈడ వెంకట్రావు, నక్క అప్పారావు, దొడ్డ నరేష్, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# గోదావరి వరదలపై ముందస్తు చర్యలకు అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశాలు

### ఏడు ముంపు మండలాల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
### పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి
### శాఖల మధ్య సమన్వయంతో వరదలను సమర్థంగా ఎదుర్కోవాలి
### ప్రాణ, ఆస్తి, పశు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి

**భద్రాచలం జూన్ 3(ప్రజా ప్రతిభ )**



2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఉండి జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే ఏజెన్సీ మండలాలలోని గ్రామాలకు చేపట్టవలసిన మౌలిక సదుపాయాల గురించి డివిజనల్ లెవెల్ సమావేశంలో ఆయన పాల్గొని శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పునరావాస కేంద్రాలలో మంచినీరు సరిపడా ఆహారము మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. వరదలు ఎక్కువైనప్పుడు రోడ్లమీద గ్రామాలకి వెళ్లే మార్గాలలో కెనాల్సు పొంగిపొర్లుతాయని, ప్రజలు వెళ్లకుండా పంచాయతీ సెక్రటరీలు పోలీస్ శాఖ వారు కాపలా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, మత్స్య శాఖ వారు బోట్లు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ సిబ్బంది 24 గంటలు గిరిజనులకు సేవ చేయాలని అన్నారు. గోదావరి వరదలు వస్తున్నప్పుడు రైతులు కరెంటు మోటార్లు ద్వారా పొలాలకు నీళ్లు సరఫరా చేయడానికి అమరుస్తారని వారికి కరెంటు మోటార్లు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలలో ముందస్తుగానే సంబంధిత అధికారులు పంచాయతీ సెక్రెటరీ ద్వారా గ్రామములో మైకుల ద్వారా ప్రచారం చేయించి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని అలాగే గోదావరి పరివాహక ప్రాంతాలైన లంక గ్రామాలలో ఉన్న ప్రజలను ముందస్తుగా జాగ్రత్తలు పాటించి వారికి ప్రాణ నష్టం మరియు పాడి పంటలు పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని, వరద ముంపునకు గురి అయ్యి రవాణా సౌకర్యం అందుబాటు లేని గ్రామాలలో డ్రోన్ సౌకర్యం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు మంచినీరు మరియు ఆహార పొట్లాలు సరఫరా చేసే విధంగా సంబంధిత డ్రోన్ ఆపరేటర్లకు ఇప్పటినుండే శిక్షణ అందించాలని, ఇరిగేషన్ శాఖ, మత్స్యశాఖ అధికారులు వాగులు మరియు చెక్ డ్యాములు పొంగిపొర్లేటప్పుడు వరదలను అదుపు చేయడానికి తగినన్ని ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని అలాగే జెసిబి లు డీజిల్ జనరేటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని, గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ముందస్తు చర్యలుగా రక్షక బృందాలను ముంపుకు గురి అయ్యే ప్రాంతాల సమీపంలో ఏర్పాట్లు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు ఎన్ డి ఆర్ ఎఫ్ డిడిఆర్ఎఫ్ సింగరేణి రెస్క్ టీం అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసే బోట్లు లైఫ్ జాకెట్లు రోడ్స్ చెట్లను తొలగించడానికి కావలసిన కట్టర్లను ఇతర రక్షణ సామాగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు అనేవి అనుకోని రావని అనుకోకుండా జరిగే ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే గుర్తించి ప్రజల ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ వచ్చే సమావేశానికి గోదావరి వరదలలో విధులు నిర్వహించే అధికారులు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి అరుణ్ కుమార్, ఎస్ డి సి ఆనంద్ కుమార్ మరియు డి ఎల్ పి ఓ సుధీర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్, ఏవో భగవాన్ రెడ్డి, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఇంటి పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే వెంకట్రావు

### పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న ఇందిరమ్మ ఇండ్లు
### 99 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ
### ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల్లో ఆనందం

**భద్రాచలం, జూన్ 3(ప్రజా ప్రతిభ ):**

దుమ్ముగూడెం మండల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అంజిపాక, గౌరారం, మారాయిగూడెం, తూరుబాక గ్రామాలకు చెందిన మొత్తం 99 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా అంజిపాక గ్రామానికి చెందిన 25 మంది, గౌరారం గ్రామానికి చెందిన 25 మంది, మారాయిగూడెం గ్రామానికి చెందిన 25 మంది, తూరుబాక గ్రామానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. గతంలో మంజూరైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇండ్లుగా మార్చి అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల పాలిట వరంగా మారిందన్నారు. సొంతింటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ-గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలతో
# రైతులు భూసారం పెంచుకోవాలి

### మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

**ఎర్రుపాలెం, జూన్ 3 (ప్రజా ప్రతిభ):**

వ్యవసాయ భూముల సారాన్ని పెంపొందించడంతో పాటు పంటల దిగుబడులను మెరుగుపర్చే పచ్చిరొట్ట విత్తనాలను రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పిలుపునిచ్చారు. మండలంలోని రాజుపాలెం సహకార సంఘంలో బుధవారం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వంసబ్సిడీపై అందజేస్తున్న జీలుగు (పచ్చిరొట్ట) విత్తనాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చిరొట్ట పంటలను సాగు చేసి భూమిలో కలియదున్నడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. ఫలితంగా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించాలంటే రైతులు పచ్చిరొట్ట పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, వారిని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేర్చి రైతును రాజును చేయటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వివిధ పథకాలు, సబ్సిడీలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సర్పంచ్ లు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, గురిజాల మరియమ్మ, ముక్కర రామకృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ చావా రామకృష్ణ, పీసీసి సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ లు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, కోగంటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దోమందుల నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ దోమందుల సామేలు, నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, శీలం వెంకట్రామిరెడ్డి, కర్నాటి రామకోటారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, కోగంటి నాగేశ్వరావు, నున్నా మోహనరావు, కన్నా శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ,షేక్ జాన్ బాషా, పురుషోత్తం, బూసిపల్లి తిరుమలరెడ్డి, సీఈఓ లు బొగ్గుల శివారెడ్డి, మోహన్ రావు, ఏఈఓ వంశీకృష్ణ, కుంపటి శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# కొయ్యూరులో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నూతన పంచాయతీ కార్యాలయం

### గ్రామాభివృద్ధికి పంచాయతీలే కేంద్ర బిందువు: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





భద్రాచలం నియోజకవర్గం , జూన్ 3(ప్రజా ప్రతిభ ):

గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలు కేంద్ర బిందువులుగా పనిచేయాలని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల పాత్ర ఎంతో కీలకమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భవనంలోని వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు.
అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా ఆధునిక సౌకర్యాలతో గ్రామ పంచాయతీ కార్యాలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో పలు సొసైటీలలో జిలుగులు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్

ఎర్రుపాలెం, జూన్ 3 (ప్రజా ప్రతిభ):

మండలంలొ పలు పిఏసిఎస్ సెంటర్లలో ఆయా సొసైటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో జిలుగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరై రైతులకు జిలుగులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 50% రాయితీతో ఇస్తున్న జిలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి విక్రయాలకు పాల్పడుద్దని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు శెట్టిపల్లి మదన్ మోహన్ రెడ్డి, శీలం అక్కిరెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి, సర్పంచులు వేమిరెడ్డి పరమేశ్వరి, బలుసుపాటి జయరాజు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, ముక్కర రామకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల ఉప అధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, చావా రామకృష్ణ, అనుమోలు వెంకటకృష్ణారావు, ఏ ఈ ఓ బాల కృష్ణ, కార్యదర్శి ఏసుబాబు, ఉప సర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు తలపరెడ్డి నాగిరెడ్డి, షేక్ జానీ భాష, సముద్రాల పురుషోత్తమరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, మాజీ సొసైటీ అధ్యక్షులు యన్నం సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు వైస్ సర్పంచ్. వడ్లకుంట. ఇశ్రాయేలు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, శీలం పుల్లారెడ్డి, బాణాల శ్రీనివాసరావు, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, తలపరెడ్డి రామిరెడ్డి. కొత్తపెల్లి మరియమ్మ, వేమిరెడ్డి సంజీవరెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, జవ్వాజి భాస్కర్ రావు, మాజీ కృష్ణారెడ్డి, వేమిరెడ్డి సుబ్బారెడ్డి, శీలం బ్రహ్మారెడ్డి, లక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శీలం



కృష్ణారెడ్డి, మోదుగుల లక్ష్మణ్, పంగా వెంకట శివ రామకృష్ణ, శీలం వెంకటరామిరెడ్డి, శీలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా ఐటీడీఏ పీఓ బి. రాహుల్‌కు అవార్డు

### గిరిజన సంక్షేమంలో విశిష్ట సేవలకు జాతీయ పురస్కారం

### ఢిల్లీలో బి. రాహుల్‌కు రూ. 5 లక్షల ప్రోత్సాహక అవార్డు

### ఐటీడీఏ భద్రాచలం సేవలకు జాతీయ గుర్తింపు

భద్రాచలం, జూన్ 3( ప్రజా ప్రతిభ)

ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న గిరిజన సంక్షేమ పథకాలు అమలులో అంకిత భావం నిబద్ధత మరియు గిరిజనుల సంక్షేమం కొరకు అభివృద్ధి పట్ల విశిష్ట సేవలు అందించినందుకు గాను ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డు అందుకోవడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో జరిగిన జాతీయ పీవోస్ కార్పొరేషన్ లో దేశంలోని ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డును నీతి అయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ ట్రైబల్ అఫైర్స్ మినిస్ట్రీస్ సెక్రెటరీ రంజాన్ చోప్రా చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల ప్రోత్సాహ పురస్కారాన్ని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తో కలిసి అందుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అవార్డు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటుచేసినగిరిజన మ్యూజియం, ఎస్ సి హెచ్ జి మహిళలు గిరిజన రైతులు చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ మరియు జిపిఎస్ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు విద్యార్థిని విద్యార్థులకు ఉద్దీపకం మరియు కెరీర్ గైడెన్స్ అమలు చేయడం గిరిజన తెగల గోత్రాల సేకరణ చేసి ఇలవేల్పుల చరిత్ర తో పాటు క్రీడల ప్రోత్సాహం తదితర కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసినందుకు ఈ పురస్కారం లభించిందని అన్నారు. మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పని చేసినప్పుడు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీ సెస్ అవార్డును గవర్నర్ చేతులు మీదుగా బెస్ట్ రూరల్ టూరిజం అవార్డును ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆదివాసి గిరిజనుల ఐక్యవేదిక తరపున ఆదివాసి వికాసరత్న బిరుదును అందుకోవడం జరిగిందని ఐటిడిఏ సంక్షేమ పథకాలు మరియు గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నందుకు ఇప్పుడు జాతీయ స్థాయిలో అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.




# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ది 04-06-26 నుండి 10-06-26

### వరకు జరుగు వార్డు సభలను వినియోగించుకోండి...

### వైరా మున్సిపల్ కమిషనర్- రామచంద్రరావు

### గురువారం జరుగు వార్డు సభలు 2 6 9 12 16 వార్డులో జరుగు సభలను వినియోగించుకోండి.... మున్సిపల్ చైర్మన్ కాపా.చంద్రకళ

వైరా జూన్ 3( ప్రజా ప్రతిభ )

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాలుగవ తేదీ నుండి పదవ తేదీ వరకు జరుగు వార్డు సభలను ప్రజలు వినియోగించుకోవాలని వైరా మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తెలిపారు వార్డులో ఉన్న పనులు గాని వార్డు ప్రజల యొక్క పెన్షన్లు ఇంద్ర మీ ఇల్లు ఎటువంటి సమస్య ఉన్న వార్డు ఆఫీసర్లకు తెలియజేసి వాటిని తీర్చుకునే విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో సామాను దగ్ధం

### రూ.3.15 లక్షల ఆస్తి నష్టం



ఎర్రుపాలెం, జూన్ 3 (ప్రజా ప్రతిభ):

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి భారీ ఆస్తి నష్టం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోట యేసు కుటుంబ సభ్యులతో కలిసి వేసవి కాలం కావడంతో మంగళవారం రాత్రి ఇంటి బయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉంచిన రూ. 1. 15 లక్షల నగదు పూర్తిగా దగ్ధమైంది. అదేవిధంగా సుమారు రూ. 2 లక్షల విలువైన గృహోపకరణాలు, బట్టలు తదితర వస్తువులు మంటల్లో కాలిపోయాయి. మొత్తంగా రూ. 3. 15 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు కోట యేసు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. అనంతరం బుధవారం రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. తమకు జరిగిన నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం, అధికారులు తగిన సహాయం అందించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## శీలం నర్సిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

### మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



ఎర్రుపాలెం, జూన్ 3 (ప్రజా ప్రతిభ):

ఎర్రుపాలెం మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం నర్సిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. శీలం నర్సిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పార్టీలో పనిచేసి పార్టీకి కట్టుబడి ఉన్న ఏకైక నాయకుడు. ఈ కార్యక్రమంలోమండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకట క్రిష్ణారావు, కిసాన్ సెల్ అధ్యక్షులు లక్ష్మీపురం సర్పంచ్ తలపురెడ్డి నాగిరెడ్డి, వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, చొప్పకట్లపాలెం సర్పంచ్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ బాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట రామిరెడ్డి, మండల ఐ ఎన్ టి యు సి కార్యదర్శి దేవరకొండ సుధాకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు..

## 'ఆయా' పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రభుత్వ పాఠశాలలో 'ఆయా' పోస్టుకు నోటిఫికేషన్.

### జూన్ 13 లోగా దరఖాస్తుకు అవకాశం

### - అర్హత 8వ తరగతి

### - మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ

ములకలపల్లి, జూన్ 03 (ప్రజా ప్రతిభ):



ములకలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఎల్కేజీ, యూకేజీ (ప్రీ-ప్రైమరీ) విద్యార్థులకు బోధన మరియు సంరక్షణ అందించేందుకు 'ఆయా' పోస్టుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం 8వ తరగతి పూర్తి చేసి ఉండాలి. అభ్యర్థులు తప్పనిసరిగా ములకలపల్లి గ్రామానికి చెందిన మహిళలై ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 13వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర పూర్తి వివరాలు మరియు దరఖాస్తుల కొరకు ములకలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని గడువు తేదీ లోగా సంప్రదించాలని ఆయన సూచించారు.

## మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం

కొణిజర్ల, జూన్ 3 (ప్రజా ప్రతిభ ) :



మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో శ్రీ సాయి గణేష్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష నేత్రత్వంలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలోని రాజ్యతండా, అమ్మపాలెం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మై భారత్ ఖమ్మం జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు హాజరై సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన ప్రపంచ సైకిల్ దినోత్సవం గురించి అవగహన కల్పించారు. అనంతరం సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్, మెడల్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వాలటీర్ గాంధీ, వినయ్, భారత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
గురువారం
జూన్ 04, 2026

## కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజావాణి ఉచిత వైద్య శిబిరం...

**నాలుగవ తేదీన నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి - డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ**

**జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ బిపి షుగర్ పరీక్షలు...**

వైరా జూన్ 3 ( ప్రజా ప్రతిభ )



కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన నాలుగో తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం జరగనుంది ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుంది అలాగే జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కాప మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ చెకప్ బిపి షుగర్ పరీక్షలు చేయబడును ఇటువంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు కాపమురళీకృష్ణ తెలియజేశారు

## చాకచక్యంగా సెల్ ఫోన్ పట్టుకున్న ఎస్సై గోపాల్ రావ్

**- తక్షణమే స్పందించిన పెద్దవూర ఎస్సై గోపాల్ రావ్**

**- సీ ఈ ఐ ఆర్ సహాయంతో ఫోన్ ట్రాక్**

**- పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



పెద్దవూర, జూన్ 03(ప్రజా ప్రతిభ):

పెద్దవూర మండలం గెమ్యానాయక్ తండాకి చెందిన బణావత్ శంకర్ నాయక్, షేక్ అబ్దుల్ మజీద్ ఒక నెల క్రితం సెల్ ఫోన్స్ పోగొట్టుకున్నారు. ఇట్టి విషయంలో పెద్దవూర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన స్థానిక ఎస్సై గోపాల్ రావ్ ఐ ఎం ఈ ఐ నంబర్ తో సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రాక్ చేసి చాకచక్యంగా సెల్ ఫోన్స్ పట్టుకున్నారు. పిర్యాదు చేసిన వెంటనే స్పందించి సెల్ ఫోన్ అప్పగించిన ఎస్సై గోపాల్ రావ్ కి, పెద్దవూర పోలీస్ సిబ్బందికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. పిర్యాదు చేసిన వెంటనే స్పందించి విలువ గల సెల్ ఫోన్స్ బాధ్యత గా అప్పగించినందుకు పోలీస్ సిబ్బంది కి పెద్దవూర మండల ప్రజలు సెల్యూట్ చేస్తున్నారు.

## 18వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



నల్గొండ ప్రతినిధి జూన్ 3 ప్రజా ప్రతిభ

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ ఆలకుంట ఝాన్సీరాణి నాగరత్నం రాజు ఆధ్వర్యంలో మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐ జె యూ గుర్రంపోడు మండల ఎన్నిక

గుర్రంపోడి జూన్ 3 : ప్రజా ప్రతిభ




గుర్రంపోడు మండల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీ యూ డబ్ల్యు జె ఐ జె యూ ) నల్గొండ జిల్లా మహాసభ నకిరేకల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కమిటీలు, మండల కమిటీలను ఎన్నిక చేశారు గుర్రంపోడు మండలం వద్దిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మద్ది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా, గుర్రంపోడు మండల అధ్యక్షునిగా సాక్షి దినపత్రికకు చెందిన పిట్టల గూడెం గ్రామానికి చెందిన చింత రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కొప్పోలు గ్రామానికి చెందిన కొత్త నాగరాజు( ప్రజావాణి), కార్యదర్శిగా చామలేడు గ్రామానికి చెందిన దాం వేలాద్రిని( మన సాక్షి), కోశాధికారిగా కోప్పోల్ గ్రామానికి చెందిన అయితరాజు నాగరాజు( ప్రజా ప్రతిభ )ని సహాయ కార్యదర్శి గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పోలేపల్లి శేఖర్( జనం సాక్షి) ని ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పిట్టలగూడెం గ్రామానికి చెందిన పాలడుగు శ్రీధర్( సూర్య) ని కార్యవర్గ సభ్యులుగా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రావుల వెంకటనారాయణ గౌడ్( తెలంగాణ గళం ) ని కార్యవర్గ సభ్యులుగా పాల్వాయి గ్రామానికి చెందిన బైరెడ్డి రమేష్( మన తెలంగాణ), వెంకటాపురం విష్ణు ( ప్రజా వాయిస్)ను ఎన్నుకున్నారు

# ప్రతి ఇంటితో అనుబంధం .. ప్రతి హృదయంలో స్థానం ..

**కార్యదర్శి భాదిని అశోక్‌కు ఘన సన్మానం**

**బదిలీ అయినా బంధం చెదరదు .. భాదిని అశోక్ సేవలను కొనియాడిన తీదేడు గ్రామం**






చింతపల్లి జూన్ 03(ప్రజా ప్రతిభ )

చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామ అభివృద్ధి కోసం గ్రామ కార్యదర్శిగా విశేష సేవలు అందించిన భాదిని అశోక్ సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. గత 6 సంవత్సరాల 6 నెలలుగా తీదేడు గ్రామ కార్యదర్శిగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన భాదిని అశోక్ బదిలీలో భాగంగా తక్కళ్లపల్లి గ్రామ కార్యదర్శిగా నియమితులయ్యారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన భాదిని అశోక్ అందరి మన్ననలు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం ప్రశంసనీయమని అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి భాదిని అశోక్‌ను సన్మానించి, తక్కళ్లపల్లి గ్రామంలో కూడా ఇదే విధంగా ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధరణిపతి రమణారావు, సోనగంటి గోవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, బొడ్డు ఆంజనేయులు, వీరమల్ల జగదీష్, మద్రు శ్రీనివాసరావు, మద్రు రంగారావు, దాసరి మల్లయ్య, గంటెల చంద్రయ్య, రాశిక పాండయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామి కావాలి

**తీదేడు బడిబాటలో సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పిలుపు**





చింతపల్లి జూన్ 03:(ప్రజా ప్రతిభ )

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'మన ఊరు -- మన బడి' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని సృష్టించారని చెప్పారు. అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి 'మన ఊరు -- మన బడి' కార్యక్రమాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, గ్రామ ప్రజలు కూడా పాఠశాలల పరిరక్షణ, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా రంగంలో అనేక సానుకూల మార్పులు చోటుచేసుకున్నాయని, ప్రతి విద్యార్థికి కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా సకల వసతులతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, గంటెల అలివేలు సోమయ్య, రెడ్డి పద్మ పరమేష్, తీదేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్, వీరమల్ల వెంకటయ్య, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామంలోని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యా విధానం గురించి అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

# టీయూడబ్ల్యుజె నూతన కార్యవర్గం నియామకం

**మండల అధ్యక్షులుగా ఎస్.కె రసూల్**

**ప్రధాన కార్యదర్శిగా దర్శనం రాంబాబు**

మాడుగులపల్లి, జూన్ 03(ప్రజా ప్రతిభ):



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో, బుధవారం నకిరేకల్ లోని వినాయక గార్డెన్ లో నిర్వహించిన జిల్లా మహాసభలో, మాడుగులపల్లి మండలం నూతన కార్యవర్గని యామకం చేపట్టడం జరిగింది. (టీయూడబ్ల్యూజె ) ఐజెయూ, మండల అధ్యక్షులుగా, షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి గా, దర్శనం రాం బాబు, గౌరవ అధ్యక్షులు గా చిట్యాల సురేంద ర్, ఉపాధ్యక్షులు గా, పి. శ్రీనివాస్, నాగరాజు, సహాయ కార్యదర్శి గా, గంట రవి, కోశాధికారి కారిగా చిట్యాల సైదులును ఎన్నుకోవడం జరిగిందని, జిల్లా అధ్యక్షులు కృష్ణ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి తోటి పాత్రికేయ మిత్రులు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, ఇండ్ల స్థలాల కొరకు, పత్రికా విలేకరుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని అన్నారు.

# యువతా మేలుకో...
# భవిష్యత్తును కాపాడుకో!

## ఒక సామాజిక వేత్తగా నా ఆవేదన
## - మారం శ్రీనివాస్



**మిర్యాలగూడ ప్రతినిధి జూన్ 03(ప్రజా ప్రతిభ):**

నేను పదే పదే చెబుతూనే ఉన్నాను... 10 ఏళ్ల పిల్లల్లోనే మార్పు మొదలవుతుంది జాగ్రత్త! అని. కానీ జరుగుతున్నది చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. 1. తల్లిదండ్రులారా, మీరేం చేస్తున్నార చిన్న పిల్లలకు ఏడ్చినప్పుడల్లా ఫోన్ చేతిలో పెడుతున్నారు. గేమ్స్, రీల్స్‌కు బానిసలను చేస్తున్నారు. ఆ పసి మనసులను మీరే చెడగొడుతున్నారు. 2. రోడ్డు మీద కనిపించే దృశ్యం చూశారా - పాన్ షాపు, సిగరెట్ డబ్బాల దగ్గర వృద్ధులు ఉండాలి... కానీ 15 ఏళ్ల కుర్రాళ్లు నిలడి ఉన్నారు. లిక్కర్ షాపుల క్యూలైన్‌లో పెద్దవాళ్లు ఉండాలి... కానీ 20 ఏళ్ల యువకులు సీసాలు పట్టుకొని తిరుగుతున్నారు. 3. ఫలితం ఏంటి యువతకు 40 - 50 ఏళ్లు వచ్చేసరికే అడ్డమైన వ్యసనాలకు బానిసై... షుగర్, బీపీ, గుండె జబ్బులు, కిడ్నీ ఫెయిల్యూర్, యాక్సిడెంట్లు, అంగవైకల్యంతో రోడ్డున పడుతున్నారు. ఈరోజు రోడ్ల మీద చూడండి... 80% శ్రద్ధాంజలి ఫ్లెక్సీలు 25 నుండి 35 ఏళ్ల యువతవే. ఒక తరం మొత్తం సమాధి అవుతుంది. ఈ బాధంతా ఎవరు మోయాలి ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు ఎవరు తుడవాలి ఆ భార్యా పిల్లల బతుకు ఎవరు చూడాలిదీనికి కారణం ఎవరు? మీరే చెప్పండి: 1. ఫోన్ అలవాటు చేసిన తల్లిదండ్రులదా 2. విలువలు నేర్పని ఉపాధ్యాయులదా 3. మద్యం ఏరులై పారిస్తున్న ప్రభుత్వాలదా 4. చెడు వ్యసనాల వైపు వెళ్తున్న యువతదా

తప్పు అందరిదీ ఉంది. బాధ్యత అందరూ తీసుకోవాలి. విన్నపం: 1. తల్లిదండ్రులారా: పిల్లలకు 16 ఏళ్ల వరకు స్మార్ట్ ఫోన్ ఇవ్వకండి. వాళ్లతో టైం గడపండి. 2. యువతా: నీ జీవితం నీ చేతుల్లోనే ఉంది. కిక్ కోసం కుటుంబాన్ని రోడ్డున పడేయకు. 3. ప్రభుత్వాలారా: స్కూళ్లలో వ్యసనాలపై అవగాహన కార్యక్రమాలు పెట్టండి. ఒక తరాన్ని కాపాడుకుందాం. ఇది ఆవేదన, న విజ్ఞప్తి.

## కొప్పోలు గురుదేవ హైస్కూల్లో
## ఘనంగా వేసవి కరాటే శిక్షణ శిబిరం ముగింపు

**గుర్రంపోడు, జూన్ 03 : ప్రజా ప్రతిభ**

గుర్రంపోడు మండలం కొప్పోలు,గ్రామంలో గురుదేవ హైస్కూల్లో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి వేసవి కరాటే శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం బుధవారం రోజున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ప్రిన్సిపల్ షేక్ మోయిన్ విద్యార్థినీ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్ మరియు కలర్ బెల్ట్ సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్కూల్ తరపున నిర్వహించిన వేసవి కరాటే శిక్షణ శిబిరం అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని విద్యలో మెలకువలు నేర్చుకున్నందుకుగాను సంతోషంగా ఉందని అంటూ విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు. ప్రిన్సిపల్ మంచికంటి స్వప్న వేసవి కరాటే శిక్షణ శిబిరం విజయవంతంగా పూర్తి అయినందుకు గాను మాస్టర్ను అలాగే విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకోగా, శిక్షణలో ప్రతిభ కనబరిచిన భైరవోని భరత్ మరియు బొడ్డు విక్రమ్ ఎల్లో బెల్ట్ సాధించారు. ఈ కార్యక్రమంలో భైరవోని లింగయ్య, బొడ్డు శ్రీను, కోట్రా నరేందర్, కొక్కు యాదగిరి, షేక్ గౌస్, తడిశెట్టి అనిల్ కుమార్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ ఈ వేసవి కరాటే శిక్షణ శిబిరం అవకాశాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకొని అతి తక్కువ సమయంలో మార్షల్ ఆర్ట్స్ విద్యలో ప్రావీణ్యం పొందడం ఎంతో సంతోషంగా ఉందని అంటూ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.



## ప్రజా హృదయంలో ట్రిపుల్ షూటర్గా
## నిలిచిన హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్

**చౌటుప్పల్, జూన్ 03(ప్రజా ప్రతిభ)**

మాజీమంత్రి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందిన తన్నీరు హరీష్ రావు వారి జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు కర్నాటి విద్యాసాగర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీశ్వరావు తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడని ప్రజల సమస్య పరిష్కారంలో ఎప్పుడు ముందుండే నాయకత్వం ఆయనని అన్నారు. సాగునీరు, రైతు, సంక్షేమం, అభివృద్ధి, కార్యక్రమాల అమలులో ఆయన చూపిన కృషి తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, టి బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు వారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నంత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రానున్నది తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ గవర్నమెంట్ వస్తుందని ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## మాజీ మంత్రి తన్నీరు
## హరీష్ రావు వారి జన్మదిన వేడుకలు

### చౌటుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు

**చౌటుప్పల్, జూన్ 03(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వారి జన్మదిన వేడుకలు చౌటుప్పల్ పట్టణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసులో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఆయన జీవితంలో ఇంకా ప్రజాసేవలో ఉన్నంత పదవులు చేపట్టి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు తాడూరు పరమేశం, సతీష్, తూర్పునూరు మల్లేశం గౌడ్, కానుగు శివ, బండ్ల శ్రీకాంత్, అమీర్, మున్నా, సంగిశెట్టి శివ, అతు ఈశ్వర్, విజయ్, గంగాదేవి రమేష్, గంగాదేవి శివ, శీమకాండ్ల కృష్ణయ్య, నరేందర్ సాగర్, రమణ గోని రఘు, పిల్లలమర్రి సాయి, గుండెబోయిన వెంకటేశం, కొయ్యలగూడెం వెంకటేశం, ముసీర్, హోం మేర్, కల్లెలకుంట్ల నాగరాజు, రెడ్డగోని మల్లేష్, ఊదని రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



**మాడుగులపల్లి జూన్ 03( ప్రజా ప్రతిభ):-**

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలి, ప్రాణ, ఆస్తి నష్టాలను ఎలా నివారించాలనే అంశాలపై మాడుగులపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు, మాక్ డ్రిల్ నిర్వహించారు. ఫైర్ స్టేషన్ అధికారి యాదయ్య , సిబ్బందితో కలిసి ప్రత్యక్ష ప్రదర్శనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో గృహాలలో గ్యాస్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్‌ల వల్ల జరిగే అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆందోళన చెందకుండా ప్రాథమికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బంది ప్రజలకు వివరించారు. వంటగదిలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు అంటుకుంటే, తడి బస్తా లేదా కాటన్ బెడ్‌షీట్‌తో మంటలను ఎలా అదుపు చేయాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరోజ పావని, డి టి సైదులు, ఆర్ ఐ శ్యామ్, సత్యనారాయణ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ జిల్లా చిన్న
## పత్రికల సంఘం కమిటీ ఎన్నిక



**నల్గొండ ప్రతినిధి జూన్ 3 ప్రజా ప్రతిభ**

టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ నకిరేకల్ లో బుధవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి మహాసభలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి నల్లగొండ జిల్లా చిన్న పత్రికల సంఘం జిల్లా కమిటీని ప్రకటించగా. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గంగాధర వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులుగా అబ్బోజు మదనాచారి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇమ్మడి పాక వెంకన్న, గుడిపాటి శ్రీనివాసులు ,ఎండి షరీఫ్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిట్టల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు గా ఎ .జగదీశ్వర చారి, ఎన్ కృష్ణారావు, మహమ్మద్ యజాసోద్దీన్, జిల్లా కోశాధికారి గా పొట్టుముత్తు అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఘా. శంకర్ రెడ్డి, కుదుస్. గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ ఎన్నికైనట్టు మహాసభలో ప్రకటించారు.

## నేటి నుంచి గ్రామ సభలు

### ప్రజలు భాగస్వాములు కావాలన్న ఎంపీడీవో

**పెన్ పహాడ్, జూన్03 (ప్రజా ప్రతిభ):**




రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నేటి నుండి ఈనెల 10వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు, ఆయా గ్రామాల ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీవో ఏ. జానయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4,6,8,10 తేదీలలో మండలం లోని 29 గ్రామపంచాయతీలలో మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో గ్రామపంచాయతీ కార్యదర్శుల తో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు, వివిధ అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామ సభలలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొని గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అదేవిధంగా అధికారులు సూచనలు పాటించాలని పేర్కొన్నారు.

## పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో

### తూకాలలో, తరుగుల
### పేరుతో దోపిడీ... బాధిత రైతుల ఆవేదన
### దోపిడీపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతులు

**పెన్‌పహాడ్, జూన్ 3 (ప్రజా ప్రతిభ):**




పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాలలో, తరుగుల పేరుతో దోపిడీ... బాధిత రైతుల ఆవేదనదోపిడీపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతులులిపెన్‌పహాడ్, జూన్ 3 (ప్రజా ప్రతిభ):లి మండల పరిధి అనంతారం గ్రామంలోని పిఎసిఎస్ రైతు కొనుగోలు కేంద్రంలో అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను దోపిడీ చేస్తున్నారని బాధిత రైతులు జిల్లా కలెక్టర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతుల సంతకాలను వారి అనుమతి లేకుండా సిబ్బందే ఫోర్జరీ చేసి కొనుగోలు పత్రాలను చాలా రోజుల తర్వాత అందజేస్తున్నారని ఆరోపించారు. యాసంగి-2026 సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో బస్తాకు అదనంగా 2 కిలోల వరకు తరుగు తీస్తున్నారని, కొనుగోలు పత్రాలు, రవాణా బిల్లులు, మిల్లుల రశీదుల మధ్య భారీ తేడాలు ఉన్నాయని, తూకాల్లో కూడా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా హమాలీ, రవాణా చార్జీల పేరుతో ప్రతి క్వింటాపై రూ.57.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతోందని, ఇలాంటి ఘటనలు ఒక్క రైతుకే కాకుండా పలువురు బాధిత రైతులకు జరిగాయని పేర్కొన్నారు. పిఎసిఎస్ అధికారులు, సంబంధిత రైస్ మిల్లర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని అనంతారం పిఎసిఎస్ బాధిత రైతులు జనకల నాగార్జున, డి. చెన్న కృష్ణయ్య, వి. కిషోర్ రెడ్డి, ఒర్సు ముత్తయ్య లు కలెక్టర్‌ను కోరారు.

## సూరయ్య కుటుంబానికి అండగా ఉంటాం: దొంగరి సురేష్



పెన్‌పహాడ్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):

మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన గంగారపు సూరయ్య పార్థివ దేహానికి బుధవారం సామాజిక కార్యకర్త, స్థానిక నాయకుడు దొంగరి సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరయ్య అందరితో కలిసిమెలిసి తిరుగుతూ ప్రేమగా, ఆప్యాయంగా పలకరించే మంచి వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. సూరయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల సైదులు, శ్రీకాంత్, నరేష్, తరుణ్, నాగయ్య, సోమేశ్వర్, అంజయ్య, రమేష్, నవీన్ తదితరులు పాల్గొని సూరయ్యకు నివాళులర్పించారు.

## ఈతకు వెళ్లిన బాలుడు మృతి



పెన్ పహాడ్, జూన్ 03 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఈత కొట్టడానికి వెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మాపురం గ్రామానికి చెందిన బొల్లికొండ సోమయ్య కుమారుడు బొల్లికొండ విక్రమ్ (15) బుధవారం గ్రామ శివారులో ఉన్న ఓ బావి వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొట్టే సమయంలో నడుముకు చున్నితో ప్లాస్టిక్ క్యాన్‌ను కట్టుకొని బావిలోకి దిగినట్లు తెలిపారు. అయితే ఈత కొడుతున్న క్రమములో క్యాన్ ఊడిపోవడంతో విక్రమ్ నీటిలో మునిగిపోయాడనీ అతనితో పాటు ఉన్న ఇతర బాలురు భయాందోళనలకు గురై వెంటనే గ్రామానికి చేరుకుని విషయం గ్రామస్తులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని బావిలో గాలింపు చేపట్టగా విక్రమ్ మృతదేహం లభ్యమైంది. బాలుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకొన్నాయి.

## పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ



కోయిలకొండ జూన్ 3 ప్రజా ప్రతిభ

మండలంలోని వివిధ పాఠశాలలకు మండల విద్యాధికారి మినహాజుద్దీన్ బుధవారం మండల ఎంఆర్సి కార్యాలయం నుంచి పాఠ్య పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని తరగతుల పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలానికి సరిపడు పాఠ్యపుస్తకాలు రావడం జరిగిందన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మండల ఎంఆర్సి కార్యాలయానికి చేరుకొని పాఠ్యపుస్తకాలను తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం మొగులయ్య, సి ఆర్ పి లు శంకర్ యాదవ్, వెంకటేష్, మణ్యశీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

### - గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు

కల్వకుర్తి జూన్ 03, ( ప్రజా ప్రతిభ ) ;



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయిందని గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు తెలిపారు.గ్రామ సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఊర్కొండ గ్రామం మరియు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు వారి యొక్క పిల్లల అనారోగ్య సమస్యలు ఏవైనా ఉంటే ఉచిత వైద్య శిబిరంలో చూపించవలసిందిగా కోరారు.ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో సుమారు 80 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ్స్ ఇందిర పిల్లల ఆసుపత్రి కల్వకుర్తి డాక్టర్లు ఎల్ అర్జున్ చౌహాన్,డాక్టర్ బి గోపాల్ కృష్ణ,హాస్పిటల్ అడ్మిన్ భాస్కర్ రెడ్డి,సిబ్బంది,గ్రామ వార్డ్ మెంబర్స్,పిల్లలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది.గ్రామ పెద్దలు పోలే లక్ష్మయ్య,కంఠం రాములు,పోలే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై బీజేపీ దాడి..

## ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలి: మల్లు లక్ష్మి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 3(ప్రజా ప్రతిభ):



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు కాపాడుకోవాలని, ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక ధ్రువీకరణ) పేరుతో మైనారిటీలు, దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆరోపించారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ, ధ్రువీకరణ పత్రాల లేమి కారణంగా పేద ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై అదనపు భారం మోపుతోందని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన మహిళలకు రూ.2,500, వ్యవసాయ కార్మికులకు వార్షిక ఆర్థిక సాయం, గ్యాస్ సబ్సిడీ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### రైతు డిస్కంను ఉపసంహరించుకోవాలి: టి. సాగర్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి. సాగర్ మాట్లాడుతూ, రైతుల పొలాల్లో విద్యుత్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు డిస్కంను తీసుకువచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని కోరారు. కార్మిక చట్టాల మార్పులతో కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని, ఉపాధి హామీ పథకంలో తీసుకొస్తున్న మార్పులు పేదల జీవనోపాధిపై ప్రభావం చూపుతాయని అన్నారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖ కార్యదర్శిలు, సిపిఎం మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జూరాలకు ప్రత్యామ్నాయంగా మూడు రోడ్డు కం బ్యారేజీలు

### - కృష్ణా నదిపై భారీ ప్రణాళికకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

### - నారాయణపేట-రాయచూరు జిల్లాలకు తాగు, సాగునీటి భరోసా





నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 03, ప్రజా ప్రతిభ:

జూరాల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం క్రమంగా తగ్గిపోతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. ప్రతి ఏడాది వేసవిలో నారాయణపూర్‌కు తాగునీటి అవసరాల కోసం కర్ణాటక ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.గత వేసవిలో తెలంగాణ మంత్రులు కర్ణాటకలో పర్యటించి అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపి 5 టీఎంసీల నీటి విడుదలకు ఆమోదం పొందారు. అయితే కేవలం 2 టీఎంసీల నీరే విడుదల కాగా, అందులోనూ సుమారు 0.90 టీఎంసీల నీరే జూరాల ప్రాజెక్టుకు చేరింది.ఈ నేపథ్యంలో జూరాలకు శాశ్వత ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, రెండు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కృష్ణా నదిపై మూడు రోడ్డు కం బ్యారేజీల నిర్మాణంపై చర్చించి సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.కృష్ణా నదిపై కర్ణాటకకు కుడివైపు, తెలంగాణకు ఎడమవైపు ప్రయోజనం చేకూరేలా కొల్పూర్--కొడితేకొండ ప్రాంతంలో ఒక బ్యారేజీ, సుగూరు--లింగంపల్లి--తంగిడి ప్రాంతాల వద్ద మరో రెండు బ్యారేజీలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక్కో బ్యారేజీలో సుమారు 1.08 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఈ బ్యారేజీల నిర్మాణం పూర్తయితే కర్ణాటకలోని రాయచూరు జిల్లా, తెలంగాణలోని నారాయణపేట జిల్లాలకు తాగు, సాగునీటి అవసరాలు తీరనున్నాయి. అలాగే నీటి నిల్వలు పెరగడం వల్ల జూరాల ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన సమయంలో ఈ బ్యారేజీల నుంచి నీటిని విడుదల చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో ప్రతి ఏడాది కర్ణాటకపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.అయితే ప్రతిపాదిత కొల్పూర్--కొడితేకొండ బ్యారేజీ నిర్మాణానికే సుమారు రూ.700 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. మూడు బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి త్వరలోనే సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది.

# వనపర్తి 31 అవార్డు ఆదర్శ వార్డుగా ప్రకటించాలి

### వార్డు ప్రజల డిమాండ్

### వార్డు సమస్యలపై నిరంతరం కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ విజయలక్ష్మి

### 31వ వార్డులో తిరుగులేని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

### ప్రజా సమస్యలు ఆమె ప్రధమ కర్తవ్యం

### భర్త ఆదేశాలు సూచనలు పాటిస్తూ రాజకీయ రంగ ప్రవేశం

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)







వనపర్తి పట్టణ మున్సిపాలిటీలోని 33 వార్డులు ఉన్నప్పటికీ 31 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వర్గీయ బండారు రాధాకృష్ణ తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలుపొంది ఆ తర్వాత ఆయన సతీమణి విద్యావేత్త ఉన్నత చదువు చదువుకున్న కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన బండారు విజయలక్ష్మి భర్త ఆశయాలను ఆదేశాలను పాటిస్తూ 31వ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల ఆదరభిమానాలు పొందిన ఏకైక మున్సిపాలిటీలో మహిళా కౌన్సిలర్ గా చరిత్ర తిరగ రాసింది. ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు 31 వ వార్డు ప్రజల సమస్యలను సమూలంగా పరిష్కరిస్తూ ముఖ్యంగా త్రాగునీటి ఎద్దడి కరెంటు సమస్యతో పాటు డ్రైనేజీలు సిసి రోడ్లు, విద్యుత్తు లైట్లు ఎప్పటికప్పుడు మున్సిపల్ శాఖ అధికారులతో మాట్లాడి మరమ్మతు చేయిస్తూ ఆమె వనపర్తి మున్సిపల్ ఒక చరిత్ర సృష్టించారు. భర్త లేని లోటు మహిళా కౌన్సిలర్ గా నిరంతరం పనిచేయడం గొప్ప విషయం వెంటనే 31 వ వార్డును ఆదర్శ వార్డుగా ప్రకటించాలని ఆ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని ఆ తర్వాత వార్డు సమస్యలను పట్టించుకోకుండా కొంతమంది కౌన్సిలర్లు చేస్తున్న దుర్మార్గాన్ని మాయమాటలను వనపర్తి మున్సిపాలిటీలో చర్చ కొనసాగుతుంది. ప్రజల కోసం పనిచేసే ప్రతి నాయకుడు ఎప్పటికైనా ప్రజానాయకుడు అన్న విషయం గుర్తుపెట్టుకోకుండా బోగస్ మాటలు చెప్పి ఎన్నికల తర్వాత వార్డుల్లో కనిపించకుండా తిరుగుతున్న కౌన్సిలర్లను పట్టుకోవాలని పట్టణ మున్సిపాలిటీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎవరికోసం ఎందుకోసం ఎందుకోసం రాజకీయాలకు వచ్చారని ప్రశ్నలు వస్తున్నాయి. ఎన్నికల ముందు లక్షల రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టి గెలుపొంది ఆ తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలిపెట్టిన కొంతమంది కౌన్సిలర్ లు గాలిలో కొట్టుకపోవడం ఖాయమని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని 31 అవార్డు కౌన్సిలర్ ఆదర్శంగా తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. తినడానికి తిండి లేదు ఇల్లు లేదు అలాంటి కౌన్సిలర్లకు ఎప్పటికైనా స్థానం ఉంటుందని వనపర్తి మున్సిపాలిటీ ప్రజలు అంటున్నారు. నిద్రాహారాలు మానుకొని పిలిస్తే పలికే మాజీ కౌన్సిలర్ గా స్వర్గీయ బండారు రాధాకృష్ణ విజయలక్ష్మి ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తూ 31 వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఎప్పటికీ కొనసాగుతుందని ఆ వార్డు ప్రజలు అంటున్నారు. ఎంతమంది ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన గత మున్సిపాలిటీ ఎన్నికల్లో 31 వార్డులో విజయలక్ష్మి గెలుపు వనపర్తి మున్సిపాలిటీలో భావితరాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పడంలో సందేశం లేదు.

# దిక్కులేని చిన్నారికి మేఘన అభయహస్తం అందజేత

## అయినవారు అనారోగ్యంతో దూరమయ్యారు.

## ఆదుకున్న వనపర్తి మేఘన అభయ హస్తం

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)





అయినవారు అనారోగ్యంతో దూరమయ్యారు అవ్వ, తాత , తల్లి, తండ్రి మృతి చెందారు, తనను ఎవరు చేరదీస్తారు అన్న ఆ చిన్నారికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేనున్నానని భరోసా కల్పించారు.పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందింది.ముదిరాజ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబానికి చెందిన రేణుక చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయారు, భర్త లేడు, తాను చనిపోతానని తెలిసి తన చిన్నారి కూతురు భవ్యశ్రీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ 5వ తరగతి వరకు చదివించింది గత కొంతకాలంగా ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంట్లోనే ఉండేది.మంగళవారం రాత్రి అనుకోకుండా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించింది ఆసుపత్రికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయింది.మృతి చెందడంతో ఆమె తరపు బంధువులు ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారుతనకున్న ఒకే ఒక ఆధారం తన తల్లి చనిపోవడంతో ఆ చిన్నారి హృదయ వేదనతో ఏడ్చిన ఏడుపులు చూపరులను సైతం కన్నీళ్లు పెట్టించాయి.రేణుక మృతదేహాన్ని ఖననం చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకుని ఆమె దహన సంస్కారాలకు తోడ్పాటు అందించారు.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తీవ్ర మనోవేదనకు గురై తక్షణ సహాయంగా 5000 రూపాయలు అందించారు.చిన్నారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆమె చదువును, బాగోగులను సైతం చూస్తానని అధైర్యం వద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో పాటు ఎమ్మెల్యే వీఆర్వో గోపాల్ ను అభినందించారు.

# నేడే నల్లమల్లలో పులిబిడ్డ పర్యటన

## ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటాం బిజెపి హెచ్చరిక

## కొల్లాపూర్ సమస్యలపై స్వాగతం

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)



నల్లమల్ల పులిబిడ్డ పాలమూరు జిల్లా నివాసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 4 5 తారీఖున ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ నల్లమల్ల రాష్ట్రంలో పర్యాటక రంగంగా అభివృద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం సోమశిల లో రాత్రి బస వేస్తూ పెండింగ్ ప్రాజెక్టులు కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధి కోసం వస్తున్న ముఖ్యమంత్రి కి కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రజలు సమస్యలతో స్వాగతం పలకడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఇప్పటికే కొల్లాపూర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు ఎల్లేని సుధాకర్ రావు ముఖ్యమంత్రి పర్యను అడ్డుకుంటామని బహిరంగంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పోలీసులు అలర్ట్ అయ్యారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొల్లాపూర్ ప్రాంతానికి ఎన్నికల ముందు రాష్ట్రంలో ఇచ్చిన హామీలను ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని బిజెపి నాయకులు సుధాకర్ రావు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని ఈ ప్రాంతాన్ని సుదీర్ఘంగా పరిపాలిస్తున్న ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గంలో 167వ జాతీయ రహదారి నిర్మాణంతో పాటు సోమశిల సిద్దేశ్వరం కృష్ణ నది పై ఐకాన్ బ్రిడ్జి తీగల వంతెన నిర్మాణం చేపర్తూ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిందని అంతేకాక త్వరలో రైల్వే లైన్ నిర్మాణం కూడా చేపట్టి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొల్లాపూర్ ప్రాంతానికి అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ ప్రాంతాన్ని పాలిస్తున్న రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన అభివృద్ధిని బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో కల్వకుర్తి మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటివరకు రైతులకు అన్యాయం చేశారని ఎందుకు నష్టపరిహారం చెల్లించలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. వీటితోపాటు కొల్లాపూర్ ప్రాంతంలో అన్ని వనరులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో ఉపాధి లేక రైతులు సామాన్య ప్రజలు నిరుద్యోగ యువతీ యువకులు దేశ దేశాలలో కార్మికులుగా కర్షకులుగా జీవిస్తున్నారని కొల్లాపూర్ ప్రాంతంలో మత్స్య కార్మిక చేపల పెంపకం తో పాటు కాగితపు పరిశ్రమ, మామిడి తోటల పెంపకం మామిడి రైతుల సంక్షేమం కోసం ఫ్రూట్ మార్కెట్ చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వనరులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేక అట్టడుగున నలిగిపోతుందని కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకంతో పాటు మిషన్ భగీరథ పథకం కొల్లాపూర్ ప్రాంతం నుంచి రాష్ట్రానికి కృష్ణమ్మ నీటిని సరఫరా చేస్తున్నా ఈ ప్రాంతాన్ని ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి జూపల్లి కృష్ణారావు విస్మరిస్తున్నాడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన కేవలం మొక్కుబడిగా కాకుండా ఒక లక్ష్యంతో స్పష్టమైన హామీతో పర్యటించాలని ఇప్పటికే ఇచ్చిన హామీలు దిక్కు లేకుండా ఈ ప్రభుత్వం దివాలా తీసింది అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ ప్రాంతం పైన నల్లమల్ల పులిబిడ్డ రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు గ్యారెంటీ హామీలతో పాటు గ్యారెంటీ హామీ ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గాలి మోటార్ లో ప్రయాణం చేస్తూ జల్సాల్ చేయకుండా ఈ ప్రాంతాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అక్రమాలు అవినీతిని బయటపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాక వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సాగునీటి సరఫరాలో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రాజెక్టులు రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటర్ కెనాల్ మరమ్మతులు చేపట్టి కాల్వలకు గండ్లు పడకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వచ్ఛ గ్రామం,సురక్షిత జలవాయు పోస్టర్ ఆవిష్కరణ

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 03(ప్రజా ప్రతిభ న్యూస్:)



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ గ్రామం, సురక్షిత జలవాయు' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి డిఆర్డీఏ రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1 నుండి జూన్ 5 వరకు రోజువారీ కార్యాచరణలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన 2026 నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ నియమాల ప్రకారం వ్యర్థాలను నాలుగు విభాగాలుగా విభజించి పొడి, తడి వ్యర్థాలు మెడికల్,ప్రత్యేక వ్యర్థాలుఈ విధంగా విభజించిన వ్యర్థాలను పర్యావరణానికి అనుకూలమైన పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు విస్తృతంగా అవగహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి డీఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత జిల్లా స్వచ్ఛ్ భారత్ మిషన్ కన్సల్ ట్లైంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్ని పథకాలపై సమీక్ష.

## జిల్లా ను మొదటి స్థానంలో ఉంచాలి.

## జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ విజయచంద్ర .

మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ).



మహబూబాబాద్ పట్టణశీ లోని బుధవారం రైతు వేదిక కార్యాలయం లో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.విజయ చంద్ర జిల్లా లోని ఏడిఏ వ్యవసాయ సహాయ సంచాలకులువ్యవసాయ అధికారులకు ఏఈఓ లకు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్ని పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ పథకాల అమలులో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పథకాల అమలులో ప్రత్యేక దృషి చూపాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న రైతు బీమా రైతుబంధు ఫార్మర్ రిజిస్ట్రీ, పీఎం కిసాన్, క్వాలిటీ కంట్రోల్, వరి కోయిలను కాల్చడంపై కలిగే నష్టాలను, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, ఆయిల్ ఫామ్ పంట వలన రైతుల కు కల్గే లాభాలను,పచ్చిరొట్ట ల వలన కలిగే ప్రయోజనాలు కేతి బచావో ఉపయోగాలను రైతులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామాలలో నిగ్రహణ సమితిల ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, నానో యూరియా వాడకమును పెంచడం,పురుగుమందుల వాడకములు తగ్గించాలని రైతులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉంటూ కల్తీ విత్తనాల మీద రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఉద్యాన వన అధికారి జినుగు మరియన్న, డివిజన్ సహాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు, మరిపెడ ఇంచార్జ్ ఏడిఏ ఏ. శ్రీదేవి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే

# కేస్ నమోదు చేయాలి

## జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 03 (ప్రజా ప్రతిభ న్యూస్:)

సిపిఐఎంఎల్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బందు సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రంలో ఉన్న గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించి నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న యజమాన్యంపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేటుకు అమ్మితే విత్తనాలు కొన్న ప్రతి రైతుకు కంప్యూటర్ బిల్లు ఇవ్వాలని గ్రామాల్లో ఉన్న షాపులలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఒకపక్క ఎరువుల ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విపరీతంగా పెంచినవి ఒక బస్తాకు 2300 ధరపెంచినది రైతే రాజు అంటూ రైతుల యొక్క నడ్డి విరుస్తున్నారు.పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఇబ్బంది పడుతుంటే ఎరువుల ధరలు మాత్రం విపరీతంగా పెంచుతున్నారు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆత్మూరి శ్రీకాంత్ బుర్ర స్వాతి క్రాంతి రవి పాల్గొన్నారు.

# భద్రత విషయంలో రాజీ వద్దు..

## కేటీకే-5 గనిలో జీఎం రాజేశ్వర్ రెడ్డి సూచన





జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 03 (ప్రజా ప్రతిభ న్యూస్:)

ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సూచించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 భూగర్భ గనిలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక భద్రతా అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఉద్యోగుల భద్రత సంస్థకు అత్యంత ప్రాధాన్యమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. సంస్థ నిర్దేశించుకున్న 'జీరో హార్మ్' లక్ష్య సాధనకు అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పనికి ముందు భద్రతా పరిస్థితులను పరిశీలించడం, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) వినియోగించ డం, యంత్రాలను నిర్దేశిత విధానాలకు అనుగుణంగా ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పనిస్థలంలో అసురక్షిత పరిస్థితులు గమనిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, ఏరియా ఇంజనీర్ రాజారావు, కేటీకే-1 గ్రూప్ ఏజెంట్ ములుకుంట్ల తిరుపతి, కాలరీ మేనేజర్ ఎం.రమేష్, కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 03(ప్రజా ప్రతిభ న్యూస్:)

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిపి ప్లాస్టిక్ వాడకంపై అవగాహనకు గుడ్డ సంచులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర హానిజరుగుతున్నదని భూమి, నీరు కలుషితమవుతూ జీవులు ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను అనుసరించాలని సూచించారు.పర్యావరణాన్ని రక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, సిపిఓ జవహర్, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
గురువారం
జూన్ 04, 2026

## బయ్యారం జూనియర్ కాలేజీలో చేరే అమ్మాయిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం




బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 3.

బయ్యారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరే అమ్మాయిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కలిపిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ తెలిపారు.జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కొరకు కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలన్నారు.మండలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,బాలికల కోసం ప్రభుత్వం ఉచిత హాస్టల్ వసతిని కల్పిస్తుంది.పోస్ట్ మేట్రిక్ హాస్టల్ నందు అడ్మిషన్ పొందాలంటే ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### అడ్మిషన్ ప్రక్రియ వివరాలు:

అర్హత ప్రమాణాలు విద్యార్హత ఇంటర్మీడియట్,డిగ్రీ చదువుతున్న విద్యార్థినిలకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయి.ఆదాయ పరిమితి:కుటుంబ వార్షిక ఆదాయం ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి ఉండాలి.రిజర్వేషన్లు: ఎస్సీ,ఎస్టీ,బీసీ,విద్యార్థినిలకు నిర్దిష్టమైన సీట్లు కేటాయించబడతాయన్నారు. కావల్సిన పత్రాలు- కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం,పదో తరగతి మార్కుల మెమో,స్టడీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న పోస్ట్ మాట్రిక్ హాస్టల్ ను సంప్రాదించాలన్నారు.

## కొత్తపేట మసీదులో అరబిక్ తాలీమ్




బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 3.

కొత్తపేట మసీదులో అరబిక్ తాలీమ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇస్లామిక్ విద్యా తరగతులను, ఖురాన్ పఠనాన్ని,మత పరమైన బోధనలను బోదించారు.కొత్తపేట మజీద్ నందు నిర్వహించిన అరబి థాలిమ్ విశ్వాస కార్యక్రమంలో సెలవులలో పిల్లలకు మంచి విధానాలతో అరబీ తాలిమ్ మంచి విధంగా నేర్చుకున్నాం న్నారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పిల్లలందరికి బహుమతులతో సత్కరించారు.

## వచ్చేసారవత్రిక ఎన్నికల్లో విజయ డంక మోగిస్తాం

### గ్రామ గ్రామాన పార్టీని ముందుకు తీసుకెళ్తాం.

### తెలంగాణ రక్షణ సేన మానుకోట ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ .




మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రక్షణ సేన మహబూబాబాద్ జిల్లా నాయకుల సమావేశం బుధవారం జిల్లాలోని షాదీ ఖానా యందు జిల్లా నాయకులు మహబూబాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గంధసిరి వేణు నాయకత్వం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మానుకోట జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర పరిశీలకులు కిషన్ నాయక్, రెండు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకులు అభిలాష్ గౌడ్ హాజరైనారు ఈ సందర్భంగామానుకోట జిల్లా ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా గద్దె ల కార్యక్రమాన్ని గ్రామ గ్రామ నా నిర్వహణ చేయటానికి సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు. ముందుగా 18 మండలాలు 03 మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం నిర్వహణ చేస్తామని తర్వాత గ్రామీణ స్థాయిలో అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ జెండా ఎగురా వేస్తాం అన్నారు. ఈ రాష్ట్రము లో రాబోయే రెండేళ్లలో అధికారం లోకి వస్తామని దిమా వ్యక్తం చేశారు. పాంచా జన్య హామీలు ప్రజల్లోకి తీసుకెళ్ళితే చాలు ప్రజలే టిఆర్ఎస్ కు బ్రహ్మ రథం పడతారని అన్నారు. గిరిజన జిల్లా గా ఉన్న మానుకోట జిల్లాలో గిరిజనులను ఫారెస్ట్ అధికారులు వేదిస్తున్న మురళి నాయక్ పట్టించుకోవడం లేదని ప్రతిపక్ష నాయకులు రవీందర్ రావు, శంకర్ నాయక్, సత్యవతి రాథోడ్ లు ప్రతిపక్షం గా ప్రశ్నించకుండా ఇంట్లో కూర్చుంటున్నారని ఏద్దేవా చేసారు.తధానంతరం 100 మంది యువకులు శ్రీకాంత్ గౌడ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరారు .ఈ కార్యక్రమం లో డోర్నకల్ ఇంచార్జి బోడ అనిల్ నాయక్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు సట్ల శోభా, నాగిరెడ్డి, అసిఫ్ అలీ, శ్యామ్ గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

### అనాథ చిన్నారులకు అన్నదానం, నోట్‌బుక్స్ పంపిణీ చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్.





మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్ష ఉప నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మానుకోటలోని శ్రీ దివ్య కృప అనాథ ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం నిర్వహించడంతో పాటు వారికి అవసరమైన నోట్‌బుక్స్, పండ్లనుఎండి ఫరీద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులు హరీష్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఎండి ఫరీద్ మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న హరీష్ రావు మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్ గౌడ్, దుగ్గి రాంగోపాల్, ఎస్కే జవీద్ మోతుకురి యువరాజ్ మహమ్మద్ గాయాజ్ విజ్ఞేష్ తదితరులు పాల్గొన్నారు.

# జన గణన - 2027 ఇండ్ల గణన వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న జన గణన 2027, ఇండ్ల సర్వే వేగంగా పూర్తి చేయాలని,ఖచ్చితమైన సమాచారాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు,అర్బన్,రూరల్ పరిధిలో సర్వే సిబ్బంది ఎనిమినేటర్స్ సూపర్వైజర్స్ చేస్తున్న పనులను మండల స్థాయిలో తహసిల్దార్లు (చార్జి ఆఫీసర్స్ ) క్షేత్ర పర్యటన చేస్తూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు,గుర్తించిన డోర్ లాక్ గృహాలను మరి ఒకసారి సందర్శించి సర్వే పూర్తి చేయాలని తెలిపారు,ఇప్పటివరకు జరిగిన సర్వే వివరాల ఆన్లైన్ నివేదికలను కలెక్టర్ పరిశీలించారు,ఎనిమినేటర్లు సర్వే వివరాలను వెంటవెంటనే సూపర్వైజర్ లాగిన్లకు సింక్ చేయాల్సిందిగా సూచించారు,తద్వారా జిల్లా నమోదు వివరాలు రాష్ట్రస్థాయిలో రికార్డు అవుతాయని చెప్పారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారులు, జీ.వివేక్, నాగ భవాని, రాజేశ్వరరావు, శ్రీనివాస్ , విజయ, మున్సిపల్ కమిషనర్లు,ఏఎస్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులుతో సమీక్ష

### విద్యార్థులు తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి తిరిగి ప్రారంభించాలి.

### రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణ.

మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)





రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణ అన్ని జిల్లాల కలెక్టర్ల డిఈఓ లక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఇతర ఉన్నత విద్యాశాఖ అధికారులు అందరికీ సమీక్ష నిర్వహిస్తూ విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని,విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని ,కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగుచర్యలు గైకొనాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి , ఇంటర్మీడియట్ అధికారి మదర్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజ్ తదితర విద్యా సంస్థలలో అడ్మిషన్ల శాతం పెంచాలని, జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని,విద్యార్థుల సంఖ్య లేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని,విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

# కన్నన్న సేవలు మరువలేనివి,కన్నన్న ఆశయాలు కొనసాగిస్తాం

### అమరజీవి బి పార్థసారధి రెడ్డి, కన్నన్న వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి .

మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)

.భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత అమరజీవి సిపిఐ మాజీ మండల కార్యదర్శి ప్రజానేత కామ్రేడ్ బి పార్థసారధి రెడ్డి, కన్నన్న వర్ధంతి సభ నేడు 19వ వార్డులోని కన్నన్న కాలనీలో ఘనంగా నిర్వహించడం జరిగింది.పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం వర్ధంతి సభకు కన్నన్న కాలనీ శాఖ కార్యదర్శి కేదాసు రమేష్ అధ్యక్షత వహించారు .ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ కన్నన్న సేవలు మరువలేనివి అన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో చారిత్రాత్మక ఉద్యమాల్లో చెరగని ముద్ర వేశాడన్నారు .ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే సర్పంచ్ గెలవడంలో కన్నన్నదే కీలకపాత్ర అన్నారు దురాలకు వ్యతిరేకంగా పేద ప్రజలకు అండగా పోరాటాలు చేశాడన్నారు క్రీడాకారుడిగా క్రీడలను ప్రోత్సహించాడు అన్నారు. ప్రతి ఇంట్లో పెద్ద కొడుకు లెక్క ఆపద వచ్చిన వారికి స్నేహితుడు లెక్క వారి సమస్యను పరిష్కరించే వాడన్నారు ఎన్నో భూ పోరాటాల్లో పాల్గొని ఈ ప్రాంతంలో వేలాది మందికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి ఇంటి స్థలాలు పంచేలా కృషి చేశాడు అన్నారు పార్టీ కష్ట కాలంలో పార్టీకి వెన్నుముక లెక్క నిలబడి పార్టీని ముందుకు నడిపించాడన్నారు శత్రువులు పన్నిన కుట్రలను తిప్పి కొట్టి పార్టీలు నిలబెట్టిన గొప్ప చరిత్ర కన్నన్నది అన్నారు నిస్వార్థ సేవకుడిగా ఈ ప్రాంతంలో తనదైన శైలిలో ముద్రవేశాడన్నారుయువజన సంఘం నేతగా రైతు సంఘం నేతగా ఆయా సంఘాల్లో తనదైన శైలిలో ఉద్యమాలు సాగించాడు అన్నారు.తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో ప్రత్యేక పాత్ర పోషించాడని ఆయన మన మధ్యన లేకపోవడం బాధాకరమని ఆయన ఆశయాలు కొనసాగిస్తామని బి విజయ సారధి తెలిపారు ఈ వర్ధంతి సభలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, కన్నన్న కుమారుడు సాద్విత్ రెడ్డి పెరుగు కుమార్ వార్డు కౌన్సిలర్లు రేషపల్లి నవీన్ నర్రా సంధ్య శ్రావణ్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగాచారి తండ సందీప్ వెలుగు శ్రావణ్ భానోత్ లింగ్య నాయక్ వంకాయలపాటి చిరంజీవి మంద శంకర్ బీదర్ జానీ నాగేల్లి యాకమ్మ ఎర్రోజు పద్మ సరిత వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మహబూబాబాద్ తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు అమరజీవి కన్నన్న పై పాట రచించి సిడిని ఆవిష్కరించారు.



# నూతన సమీకృత కూరగాయల
# మార్కెట్‌ను తక్షణమే వినియోగంలోకి తేవాలని

నూతన సమీకృత కూరగాయల మార్కెట్ ను తక్షణమే వినియోగంలోకి తేవాలని.

బందీ అయిన గాంధీ పార్క్ ను విడుదల చేయాలి.

సిపిఐ చలో మున్సిపాలిటీ.

నాలుగు కోట్ల జనరల్ ఫండ్ నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి .

సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ,బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్.

కూరగాయల తోపుడు బండ్లు, కూరగాయల బుట్టలు కూరగాయల దండలు మెడలో ధరించి సిపిఐ వినూత్న నిరసన .








మహబూబాబాద్ జూన్ 3 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బజార్ 33 వ వార్డు పరిధిలో గల సమీకృత కొత్త కూరగాయల మార్కెట్ ను వెంటనే వినియోగంలోకి తేవాలని ఐదేళ్లుగా బంధి అయిన గాంధీ పార్క్ ను విడుదల చేయాలని అంబేద్కర్ భవన్ ను అభివృద్ధి చేయాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో కూరగాయల తోపుడు బండ్లు మరియు కూరగాయల బుట్టలు కూరగాయల దండలు మెడలో ధరించి వినూత్న నిరసన నిర్వహించి చలో మున్సిపాలిటీ కార్యక్రమం నిర్వహించగా,ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డిమాట్లాడుతూ గత ఐదేళ్లుగా బందీ అయిన గాంధీ పార్క్ ను విముక్తి చేయాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు సార్లు పూజలు నిర్వహించిన ఇంతవరకు కొత్త మార్కెట్ ప్రారంభం కాలేదు ఎందుకో కాకుండా చూస్తున్న అదృశ్య శక్తులు ఎవరో అన్నారు .కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి శిక్ష చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ పూజలు చేసిన ఎందుకు ప్రారంభం అవుతలేదు అదృశ్య శక్తులు ఎవరు అన్నారు .నాడు ప్రజలు కడుతున్న పన్నులు నల్ల పన్నుల రూపంలో వస్తున్న జనరల్ ఫండ్ నిధులు నాలుగు కోట్లు వెచ్చించి కాంట్రాక్టర్కు ఇచ్చి పనులు చేయించిన ఎందుకు ప్రారంభం అవుతలేదో అన్నారు నాలుకోట్ల జనరల్ ఫండ్ నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .గత ఐదేళ్లుగా బందీ అయిన గాంధీ పార్క్ ను వెంటనే విముక్తి చేయాలన్నారు.రాజకీయ క్రీడా సాంస్కృతిక ముఖ్యంగా శ్రీరామ నవమి వేడుకలు జరిగే ఉపయోగపడే గాంధీ పార్క్ జిల్లా కేంద్రంలో బందీ అవడం శోచనీయమని వెంటనే విడుదల చేసేలా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు.మహబూబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ లో నిర్మించిన అంబేద్కర్ భవన్ కు నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు కన్యకాపరమేశ్వరి టెంపుల్ వద్ద గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన గుంచీలను ధ్వంసం చేసి వారిని రోడ్డున పడేశారని వారికి ప్రత్యామ్నాయంగా జీవనం కొనసాగించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలన్నారు.వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు చొరవచూపి కొత్త కూరగాయల మార్కెట్ను వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అద్య భారం పడకుండా చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ వినోద్ కుమార్ కి వినతి పత్రం అందించారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్య త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వార్డు కౌన్సిలర్లు రేషపల్లి నవీన్ నర్రా సంధ్యా శ్రావణ్, చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ వంకాయలపాటి చిరంజీవి, కూరాకుల పాల్ మందశంకర్ ఎర్రోజు పద్మ ఎండి రఫీ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ సాయి యూసుఫ్ రఫీ తోట రమేష్ బల్లెం శ్రీకాంత్ అల్లివేణు ఉప్పలయ్య రాగం మల్లయ్య బోళ్ల భద్రయ్య భీమరాజు వెంకన్న బాలాజీ వేణు సింగం ఉమా చిలువేరు వికాస్ మంద శీను రవి యాకయ్య రమేష్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
### సి పి ఏం జిల్లా కమిటి సభ్యులు ఆలేటి యాదగిరి డిమాండ్



మద్దూరు జూన్ 3, ప్రజా ప్రతిభ/జాకబ్,

వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో రైతులతో గ్రామస్తులతో కలిసి వడ్ల బస్తాలు రోడ్డుమీద వేసి ధర్నా నిర్వహించారు దీనితో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో మద్దూరు తహసీల్దార్ ఎ జి రహీమ్, ఎస్సై అసిఫ్ ఘటన స్థలానికి చేరుకొగా వారితో ఆలేటి యాదగిరి మాట్లాడుతూ రైతులు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలలో పోసి నెలలు గడుస్తున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల వడ్లు కొనుగోలు కేంద్రాలలో గుట్టలుగా పేరుకుపోయినాయని వల్లంపట్లలో గత వారం రోజులుగా 75% శాతం వడ్లు కాంటాలు పెట్టి నిలువ ఉంచారని వర్షం పడితే రైతుల పరిస్థితి ఏంటి అని అడిగారు. పిఎసిఎస్ అధికారులను కొనుగోల కేంద్ర నిర్వాహకులను రైతులు నిలదీయగా ప్రైవేట్ వాహనములలో తీసుకువెళ్లాలని సూచించారు రైతులు వడ్లు కాంటపెట్టి లోడు ట్రక్ షీట్లు ఇచ్చి దూల్మిట్ట పిఎసిఎస్ గోదాము అలాట్మెంట్ చేశారని అక్కడ ధాన్యం దించుకోమని గోదాము నిర్వాహకులు తెలపడంతో రైతులు ఆందోళన గురయ్యారని అలాగే కొనుగోలు కేంద్రంలో బస్తాకు రెండు కిలోలు కట్ చేయగా రైస్ మిల్లర్లు క్వింటాలుకు నాలుగు కిలోలు కట్ చేస్తున్నారని మరోపక్క లారీలయాజమానులు వెయిటింగ్ చార్జి పేరు మీద బస్తాకు మూడు నుంచి ఐదు రూపాయలు రైతుల దగ్గర వసూలు చేస్తున్నారని పిఎసిఎస్ అధికారులు రైస్ మిల్లర్లు అందరూ కలిసి రైతును అందిన కాడికి దోచుకుంటున్నారని తెలిపారు. దీంతో తాసిల్దార్ స్పందించి వెంటనే పి ఎస్ సి ఎస్ అధికారులతో మరియు రైస్ మిల్లర్లతో వడ్లు దించుకునే విధంగా మాట్లాడి చర్యలు తీసుకొని వారం లోపల వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఖాళీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు బోడపట్ల రమేష్, మీస ఐలయ్య,మాచర్ల కుమార్, జల్ల రమేష్, ఆలేటి రమేష్, గంపల నారాయణ,నారదాసు తిరుపతి, చింతల సురేష్, బోడ పట్ల శ్రీశైలం, చింతల తిరుపతి రెడ్డి, తుమ్మలపల్లి సతీష్, వేల్పుల సిద్దులు, గూళ్ళ కొమరెల్లి,నారదాసు రవి, నారదాసు కనకయ్య,, బోడప్పట్ల ప్రవీణు గంపల పరమేశ్వర్, తుమ్మలపల్లి ఆంజనేయులు తోపాటు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాలకపూర్ ఉపాధి
# కూలీలకు మజ్జిగ,అరటి పండ్లు పంపిణీ

## ఘనంగా హరీష్ రావు జన్మదినం

మద్దూరు జూన్ 3, ప్రజా ప్రతిభ/జాకబ్,

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని మండలంలోని సాలకాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు గ్రామ ఉప సర్పంచ్ శెట్టే ఐలయ్య మజ్జిగ మరియు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడిపె మౌనిక అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ వంగ బాల్ రెడ్డి,వార్డు సభ్యులు, బి అర్ ఎస్ పార్టీ మద్దూర్ మండల యూత్ ప్రెసిడెంట్ గూడ రవీందర్ రెడ్డి,బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిష్టయ్య,మహిళ అధ్యక్షురాలు సంతోష, జంగిటి చంద్రశేఖర్,రాకేష్,ఐలయ్య ఉపాధి హామీ కూలీలు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నర్సాయపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



మద్దూరు జూన్ 3, ప్రజా ప్రతిభ/జాకబ్,

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నరసయ్యపల్లి గ్రామంలో బుదవారం గ్రామ సర్పంచ్ మరియు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మీ యొక్క పిల్లలని మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈసందర్భంగా మద్దూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మరియు నరసయ్య పల్లి గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ తల్లిదండ్రులతో మాట్లాడుతూ మన పాఠశాలలో అనుభవం కలిగినటువంటి ఉపాధ్యాయులు మరియు పాఠశాలలో అత్యున్నతమైనటువంటి సదుపాయాలు డిజిటల్ క్లాసెస్ బోధన అదే విధంగా ప్రభుత్వము నుండి రకరకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నందున ఆ సౌకర్యాలను ఉపయోగించుకొని మీ పిల్లలను మన గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకరి రాజేశం,మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్లు కొనుగోలు చేయాలని
# రోడ్డుపై బైఠాయించిన బైరాన్ పల్లి రైతులు

మద్దూరు జూన్ 3, ప్రజా ప్రతిభ/జాకబ్,

సిద్దిపేట జిల్లా దూలిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలో వడ్లు పండించి, కష్టపడి పంట కోసిన రైతులు తమ హక్కుల కోసం రోడ్డుపైకి వచ్చారు. కానీ ఈ నిరసన ఒక సాధారణ ధర్నా కాదు ఇది రైతు సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి సారించడానికి ఒక మంచి మేల్కొలుపు.బైరాన్‌పల్లి గ్రామస్తులు, మహిళలు, యువకులు అందరూ ఏకమై రోడ్డు పైన నిలబడి వడ్లు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు.రైతు ఆదాయం కాపాడాలని నినాదాలు చేశారు. వారి ఈ ఐక్యత చూసి చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా మద్దతు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంతో స్థానిక అధికారులు తక్షణం స్పందించి, బైరాన్‌పల్లి మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు, మెషిన్లు అందుబాటులోకి తీసుకురావాలని.రైతుల డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకుని, అధికారులువడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా పంట మన రక్తం చెమటతో పండింది. ప్రభుత్వం మా బాధలు అర్థం చేసుకుని స్పందించి త్వరగా కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఇక ముందు ఇలాంటి జాప్యాలు ఉండకూడదన్నారు.బైరాన్‌పల్లి రైతులకు మద్దతుగా గ్రామ సర్పంచ్ బర్మా రాజ మల్లయ్య మరియూ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేటి సంతోష్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం,జూన్ 03 (ప్రజా ప్రతిభ):



సిద్దిపేట జిల్లా గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జన హృదయ నేత హరీష్ రావు జన్మదిన సందర్భంగా జగదేవపూర్ మండలానికి చెందిన బి ఆర్ ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకుడు ఆలేటి సంతోష్ రెడ్డి బుధవారం మాజీ మంత్రి హరీష్ రావు ను వారి నివాసం లో మర్యాదపూర్వకంగా హరీష్ రావు ను కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుతున్నట్లు చెప్పారు,తెలంగాణ రాజకీయాల్లో "ట్రబుల్ షూటర్" అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు తన్నీరు హరీష్ రావు. ఉద్యమ నాయకుడిగా, మంత్రిగా, వ్యూహకర్తగా, పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన నేతగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు అని చెప్పారు,కేసీఆర్‌కు అత్యంత నమ్మకమైన సహచరుడిగా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన హరీష్ రావు... తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు కీలక పాత్ర పోషించారు అని ఆయన పేర్కొన్నారు, హరీష్ రావు ప్రజా నాయకుడు అని అలుపెరుగని శ్రామికుడు నిరంతరం ప్రజల పక్షాన నిలబడే మంచి నాయకుడు హరీష్ రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని వేడుకోవడం జరిగిందని అన్నారు

# మల్లెపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

### అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ

పటాన్చెరు, జూన్ 03(ప్రజా ప్రతిభ ):

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం తెల్లాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ తెల్లాపూర్ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ పిల్లలకు దుస్తులు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేయడంతో పాటు రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కేసీఆర్ నగర్ బీఆర్ఎస్ నాయకులు షకీల్ రూ.5 వేల సహాయం చేశారు. ఆయన మాట్లాడుతూ.. హరీష్ రావు నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, కేసీఆర్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
గురువారం
జూన్ 04, 2026

## భక్తులతో కిటకిటలాడిన
# గణేష్ గడ్డ దేవాలయం



**పటాన్చెరు జూన్ 3 ప్రజా ప్రతిభ**

పటాన్ చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ శ్రీ గణేష్ గడ్డ సిద్ది గణపతి దేవస్థానంలో నేడు సంకష్టహర చతుర్దశి పురస్కరించుకొని ఉదయం విశేష పంచామృత అభిషేకము సింధూర వర్ణంతో ప్రత్యేక దర్శనమిస్తున్న సిద్ధి గణపతి అనంతరం మధ్యాహ్నం నిత్య అన్నదాన కార్యక్రమం మరియు సాయంత్రం శ్రీ గణపతి వ్రతం తదుపరి భజన సంకీర్తన భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు చైర్మన్ మరియు కమిటీ సభ్యులు,ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు, సిబ్బంది, చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే
# హరీష్ రావు జన్మదిన వేడుకలు

**అనంతరం జమ్మికుంట స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం.**

**మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్.**





**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 03, ప్రజా ప్రతిభ:**

జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా నందు మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక శివాలయం నందు ఏర్పాటు చేసిన అన్నదానకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు. కే డి సీ సి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి, మాజీ కౌన్సిలర్లు బొద్దుల రవీందర్, జుగురు సదానందం, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భోగం వెంకటేశ్, మద్ది సంపత్, రామడుగు రవీందర్, మైస రవి, సదానందం వార్డు అధ్యక్షులు గూట్ల మల్లికార్జున్, పరిమళ మాణిక్యం, పొనగంటి సందీప్, హరీష్ రావు అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరంలోని 26, 27, 28 డివిజన్లలో పర్యటించిన

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**




**రామగుండం జూన్ 03 (ప్రజా ప్రతిభ)**

గోదావరిఖని రామగుండంలో పట్టణ ప్రగతి ప్రణాళికల్లో భాగంగా బుధవారం ఉదయం రామగుండం నగరంలోని 26, 27, 28 డివిజన్లలో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లోని రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కార మార్గాలు చూపేందుకు ఇటువంటి పర్యటనలు కొనసాగిస్తామని తెలిపారు అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి..

## సీఎంసీ కమిషనర్ సృజనను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్




**పటాన్చెరు,జూన్ 03(ప్రజా ప్రతిభ ):**

అమీన్పూర్ సర్కిల్, పటాన్చెరు సర్కిల్ పరిధిలోని తొమ్మిది డివిజన్ల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడంతో పాటు.. తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసిలో విలీనమయ్యే సమయంలో గల 250 కోట్ల రూపాయల మిగులు నిధులను సైతం డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం గచ్చిబౌలిలోని సిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ సృజనతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా మినీ స్టేడియాలు, చెరువులు, స్మశాన వాటికలు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరారు. రెండు సర్కిళ్ల పరిధిలో శరవేగంగా నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని.. ఇందుకు అనుగుణంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ సృజన.. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమై పలు అంశాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారుల మధ్య సమన్వయం లోపిస్తుందని.. దీని మూలంగా అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని తెలిపారు. నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పరిష్కరించాలని సూచించారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలో వరద నీటి సమస్య పరిష్కారానికి ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని.. కాలువల నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయబోతున్నట్లు జోనల్ కమిషనర్ అమిత్.. ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల రేడియం రోడ్డు లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఉర్జిత్ విల్లాస్ సమీపంలో వరద నీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మినీ స్టేడియాల అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్సీ శంకరయ్య, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధికి గీతం పెద్దపీట అభివృద్ధి
# చెందుతున్న సాంకేతికతలలో విద్యార్థులకు మార్గనిర్దేశం

**పటాన్చెరు, జూన్ 03(ప్రజా ప్రతిభ ):**

వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో విద్యార్థులకు స్పష్టత, దిశానిర్దేశం అందించే లక్ష్యంతో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్, శిక్షణ, మార్గదర్శనం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను, కెరీర్ మార్గాలను నిర్మించుకోవడంలో సహాయపడటానికి రూపొందించిన సమగ్ర కెరీర్ మార్గ సూచీల శ్రేణిని ప్రవేశపెట్టారు.నేటి విద్యార్థులకు అపారమైన ఆశయాలు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న అనేక రంగాలలో సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో వారు తరచుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని టీఎంసీజీ నిపుణులు గుర్తించారు. దానిని అధిగమించేలా, ప్రాథమిక అభ్యాసం నుంచి పరిశ్రమకు సిద్ధమయ్యే వరకు విద్యార్థుల ప్రయాణాన్ని సులభతరం చేసే నిర్మాణాత్మక అభ్యాస మార్గాలను వారు అభివృద్ధి చేశారు.కృత్రిమ మేధ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, బ్లాక్ చెయిన్, వీఎల్ఎస్ఐ వంటి మరెన్నో సాంకేతికతలు అభివృద్ధి చెందడంతో, విద్యార్థులు తమ వృత్తి ప్రయాణాన్ని ఎక్కడ, ఎలా ప్రారంభించాలో గుర్తించడంలో తరచుగా తడబడుతున్నారు. ఈ అవసరాన్ని తీరుస్తూ, కొత్తగా ప్రారంభించిన మార్గ సూచీలు వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి స్పష్టమైన, ఆచరణాత్మకమైక అభ్యాస మార్గాన్ని అందిస్తున్నాయి. సాంకేతికేతర కెరీర్ రంగాలతో సహా, మరిన్ని అదనపు మార్గ సూచీలు కూడా ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయి.ఈ కార్యక్రమం గురించి డాక్టర్ రోజీనా మాథ్యూ మాట్లాడుతూ, టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం అత్యవసరమని స్పష్టీకరించారు. తాము రూపొందించిన మార్గదర్శకాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఒక లక్ష్యంతో, నిర్మాణాత్మక మార్గదర్శనంతో అభివృద్ధి చెందుతున్న రంగాలను అన్వేషించంలో సహాయపడటానికి ఉద్దేశించినట్టు తెలియజేశారు.'ఏమి నేర్చుకోవాలి, ఎప్పుడు నేర్చుకోవాలి, ప్రాథమిక స్థాయి భావనల నుంచి పరిశ్రమకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా ఎలా ఎదగాలి అనే విషయాలను విద్యార్థులు అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి ఈ మార్గ సూచీలను రూపొందించాం. ఒక విద్యార్థి ఒక రంగాన్ని మొదటిసారి అన్వేషిస్తున్నా లేదా నైపుణ్యాలను పెంచుకునే తదుపరి దశకు ప్రణాళిక వేస్తున్నా, ఈ వనరులు ఒక విలువైన ప్రారంభ బిందువుగా ఉపయోగపడతాయి' అని డాక్టర్ రోజీనా వివరించారు.పరిశ్రమ పోకడలు, సాంకేతిక పురోగతులకు అనుగుణంగా నిరంతరం అధునాతనను సంతరించుకునే సజీవ పత్రాలుగా ఈ మార్గ సూచీలను రూపొందించారు. భవిష్యత్ అభ్యాసకులకు ఈ వనరులు ప్రయోజనకరంగా ఉండేలా చూసేందుకు, లేదా మెరుగుదల కోసం సూచనలు తెలియజేయమని విద్యార్థులను అధ్యాపకులు ప్రోత్సహిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి దిశగా చురుకైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, 'ప్రారంభించడానికి ఉత్తమ సమయం నిన్న. రెండవ ఉత్తమ సమయం ఇప్పుడే' అని వారు ప్రేరేపిస్తున్నారు.విద్యార్థులకు ఆచరణాత్మక మార్గదర్శనం, మెంటార్ షిప్, క్రమబద్ధమైన కెరీర్ అభివృద్ధి వనరులను అందించడం ద్వారా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులను తీర్చిదిద్దడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.'అన్వేషించండి, నేర్చుకోండి, నిర్మించండి, ఎదగండి' అనేది ఈ పరివర్తనాత్మక కార్యక్రమానికి మార్గదర్శక సందేశంగా ఈ వినూత్న కార్యక్రమం నిలుస్తుంది.

# మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట..

**మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, రైస్ మిల్ ఏర్పాటుకు త్వరలో భూమి కేటాయింపులు..**

**మహిళా సమాఖ్య భవనాలు నిర్మాణాలకు నిధులు..**

**అధికారిక కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులకు ప్రథమ ప్రాధాన్యత..**

**స్లాటర్ హౌస్, కుల సంఘాలు, సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలు కేటాయింపు..**

**డిఆర్డిఏ, మెప్మ, రెవెన్యూ, ఎక్సైజ్, హెచ్ఎండిఎ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష..**



**పటాన్చెరు, జూన్ 03(ప్రజా ప్రతిభ ):**

సమాజంలో మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధి, కుటుంబ సంక్షేమంలో మహిళా సంఘాలు (స్వయం సహాయక సంఘాలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని.. నియోజకవర్గ పరిధిలోని ప్రతి స్వయం సహాయక సంఘానికి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాలు మంజూరు చేయడంతో పాటు వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అతి త్వరలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, రైస్ మిల్లు ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించబోతున్నట్లు తెలిపారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఏ, మెప్మ, యుడిసి, రెవెన్యూ, ఎక్సైజ్, హెచ్ఎండిఏ, శాఖల అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల ఏర్పాటుతో మహిళా సంఘాల సమాఖ్యలు డిఆర్డిఏ పరిధితో పాటు మెప్మా, యూడీసీల పరిధిలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రతి మహిళా సంఘానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో రుణాలు మంజూరు చేయాలని డిఆర్డిఏ పిడి జ్యోతి కి సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం కొల్లూరు లో పెట్రోల్ బంక్, గుమ్మడిదల మండలం కొత్తపల్లిలో రైస్ మిల్ ఏర్పాటుకు పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని.. త్వరలో వీటి ఏర్పాటుకు భూ కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం చేపట్టే కార్యక్రమాలను స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారానే చేపట్టాలని సూచించారు. గుమ్మడిదలలో మండల స్థాయి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నివారణకు సమగ్ర ప్రణాళికసమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు శివారు కాలనీలు, పారిశ్రామికవాడలలో వీటి వినియోగం ఎక్కువగా సాగుతుందని తనకు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. నిరంతరం నిఘా పెడుతూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలను కట్టడి చేయడంతో పాటు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల అభివృద్ధి పనులను వేగవంతం చేయండి..పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, దోషం చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. మూడు చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరైన.. పనులు నత్త నడకన కొనసాగడంపై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీ లతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి చెరువుల విభాగం డిఈ అనిల్ ను ఆదేశించారు. స్లాటర్ హౌస్.. కుల సంఘాలకు వెంటనే స్థలాలు కేటాయించండి..పటాన్చెరు డివిజన్ పరిధిలో స్లాటర్ హౌస్ (పశువదశాల) ఏర్పాటు కోసం ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని.. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే భూమిని కేటాయించాలని మండల తహసిల్దార్ హరిబాబుకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. వీటితోపాటు కుల సంఘాలు, సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం సైతం స్థలాలు కేటాయించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి కోసం ఎన్ ఓ సి జారీ చేయాలని ఇప్పటికే కలెక్టర్ ను కోరడం జరిగిందని.. వెంటనే మంజూరు చేసేలా అధికారులతో సమన్వయం చేయాలని అమీన్పూర్ తహసిల్దార్ వెంకటేశంకు సూచించారు. లేనిపక్షంలో కోట అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన పది కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్ళిపోతాయని తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని లాలాబావి కాలనీ, చక్రపురి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం గతంలో శంకుస్థాపన చేయడం జరిగిందని.. హైడ్రా పేరుతో పనులు ఆపడం సమంజసం కాదని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రా అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి జ్యోతి, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యారావు, తహసిల్దారులు, వెంకటేష్, హరిబాబు, హెచ్ఎండిఏ డి ఈ రామారావు, ఎక్సైజ్ సీఐ పరమేశం, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యపై చిన్నబోయినపల్లి చైతన్యం

**- తెలంగాణకు మార్గదర్శకమా? లేక చర్చకు దారి తీసే నమూనామా?**

**ప్రైవేట్ పాఠశాల బస్సులు గ్రామాల్లోకి నో ఎంట్రీ!**

**ప్రభుత్వ విద్య బలోపేతానికి గ్రామ ప్రజలు ఐక్యమత్యం..**

**ప్రభుత్వ పాఠశాలలోకి వందకు పైగా అడ్మిషన్లు**

**ప్రభుత్వ బడి బాట.. ఫీజుల బారి నుండి విముక్తి**

**గ్రామ సభ తీర్మానంతో ప్రభుత్వ బడుల మనుగడకు సరికొత్త మార్గదర్శం**

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 03( ప్రజా ప్రతిభ )





ప్రస్తుతం విద్యారంగంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల భారం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలను తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్న తరుణంలో, ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చిన్న ఆదివాసీ గ్రామం చిన్నబోయినపల్లి తీసుకున్న నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించడం ఒక సామాజిక ఉద్యమానికి నాంది పలికినట్లుగా కనిపిస్తోంది.ఇది కేవలం అడ్మిషన్ల సంఖ్య పెరిగిన కథ మాత్రమే కాదు. ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసం, గ్రామీణ సమాజం సామూహిక బాధ్యత, విద్యా సమానత్వం వంటి అంశాలపై పెద్ద చర్చకు దారి తీసే పరిణామం. ప్రైవేట్ విద్య అనివార్యమనే భావన పెరిగిన ఈ కాలంలో, “నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యమవుతుంది” అనే నమ్మకంతో గ్రామస్థులు తీసుకున్న నిర్ణయం విశేషంగా నిలుస్తోంది.గ్రామసభలో తీసుకున్న తీర్మానం మేరకు, గ్రామంలోని ఏ ఒక్క విద్యార్థినీ ప్రైవేట్ పాఠశాలకు పంపకూడదనే సామూహిక నిర్ణయం తీసుకోవడం, అంతేకాకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులు గ్రామంలోకి రాకూడదని బోర్డులు ఏర్పాటు చేయడం గ్రామస్థుల సంకల్పానికి నిదర్శనం. అయితే, ఈ అంశం మరోవైపు వ్యక్తిగత స్వేచ్ఛ, తల్లిదండ్రుల ఎంపిక హక్కులపై చర్చకు కూడా దారి తీస్తోంది. సమాజ ప్రయోజనం కోసం తీసుకునే నిర్ణయాలు ప్రజాస్వామ్య హక్కులను గౌరవించేలా ఉండాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.ఒక్కరోజే 103 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం సాధారణ విషయం కాదు. నిన్నటివరకు విద్యార్థుల కొరతతో మూతపడే పరిస్థితికి చేరిన పాఠశాల, నేడు పిల్లల సందడితో కళకళలాడడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని సూచిస్తోంది. అధికారులు, ఉపాధ్యాయులు పిల్లలకు వెల్కమ్ కిట్స్ అందిస్తూ బడిని పండుగ వాతావరణంలో ప్రారంభించడం ప్రోత్సాహకర అంశంగా నిలిచింది.అయితే, అడ్మిషన్లు పెరగడం ఒక్కటే సరిపోదు. విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో అదనపు ఉపాధ్యాయులు, సరిపడ తరగతి గదులు, డిజిటల్ బోధన, తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడా సామగ్రి, గ్రంథాలయాలు వంటి మౌలిక వసతులు సమకూర్చడం అత్యవసరం. లేదంటే, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కష్టమవుతుంది.స్థానిక యువత, గ్రామ నాయకత్వం, ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాల అభివృద్ధి చర్యలు ప్రారంభమవడం ఆశాజనకంగా కనిపిస్తోంది. పిల్లల భద్రత కోసం ప్రహరీ గోడ, విద్యాభివృద్ధికి గ్రంథాలయం ఏర్పాటు వంటి చర్యలు మంచి సంకేతాలు. ఈ క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందిస్తే చిన్నబోయినపల్లి ఒక “ప్రభుత్వ విద్యా నమూనా గ్రామం”గా నిలిచే అవకాశముంది.చిన్నబోయినపల్లి కథ ఒక పెద్ద ప్రశ్నను మన ముందుంచుతోంది --- ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగితే, కార్పొరేట్ విద్యపై ఆధారపడాల్సిన అవసరం ఎంతవరకు ఉంటుంది? అదే సమయంలో ప్రభుత్వ విద్యను నిజంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని కూడా ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

# “ఆపదలో అండగా నిలిచే చేయి నిజమైన మానవత్వానికి నిదర్శనం”

**- అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా బి ఆర్ ఎస్ పార్టీ**

**- పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బడే నాగజ్యోతి--జగదీష్**

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 03( ప్రజా ప్రతిభ )



మంగపేట మండలంలోని ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో తీవ్ర నష్టాన్ని చవిచూసిన కుటుంబాన్ని పరామర్శించి, మానవతా దృక్పథంతో బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి--జగదీష్ ఆర్థిక సహాయం అందజేశారుమంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన కోడలి తిరుపతమ్మ నివాసం అగ్నిప్రమాదంలో దగ్ధమైన విషయం తెలుసుకున్న వెంటనే, ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదంతో కలిగిన నష్టంపై ఆరా తీసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తక్షణ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి ఈ సందర్భంగా బడే నాగజ్యోతి--జగదీష్ మాట్లాడుతూ, “అగ్నిప్రమాదంతో సర్వం కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. బాధితులకు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు, తగిన ఆర్థిక సహాయం అందించి తిరిగి సాధారణ జీవితం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి” అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలబడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి అవసరమైన సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి, బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు కొమరం సిద్ధు, యువ నాయకులు గౌని రమేష్, ముప్పారాపు సందీప్, నాగ, ఏడుకొండలు, గౌరీ శంకర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, యువ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం

## – జిల్లా స్థాయి పోటీల నిర్వహణ



ములుగు జిల్లా ప్రతినిధి/జూన్ 3:( ప్రజా ప్రతిభ )



“ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జూన్ 3న జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు వివిధ పర్యావరణ అవగాహన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాస్థాయి నోడల్ ఆఫీసర్ వి. అరుణాదేవి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వి. అరుణాదేవి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ముఖ్యంగా యువత ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఆచరణలో పెట్టి సమాజానికి మార్గనిర్దేశకులుగా నిలవాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు చర్యలకు ప్రాధాన్యం ఇచ్చే వేదికగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుందని తెలిపారు.విద్యార్థుల కోసం నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వాటిలో “రెఫ్యూజ్ ప్లాస్టిక్ -- రిస్టోర్ నేచర్” అంశంపై వ్యాసరచన, “పచ్చని భవిష్యత్తు కోసం సుస్థిర అభివృద్ధి” అంశంపై పోస్టర్ మేకింగ్, పాటల పోటీ, అలాగే “ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు” అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవన విధానాలు, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు ఇంచార్జ్ ప్రిన్సిపల్ మరియు ఎకో క్లబ్ కన్వీనర్ డా. కె. సరిత మాట్లాడుతూ, విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి భావనను బలోపేతం చేయడం, హరిత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్రను చాటి చెప్పడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను అలవరచుకోవాలని సూచించారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేయడంతో పాటు, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వక్తృత్వ పోటీలలో హర్షిత, ఓస్ బారన్, సంజన; పాటల విభాగంలో బన్నీ; పోస్టర్ మేకింగ్‌లో ఎం. సిరివెన్నెల, ఆసిఫ్, మోహిసినా; వ్యాసరచన పోటీలలో తన్మయి, మనోజ్, సుశాంత్ బహుమతులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. దేవకి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్, ఎం.డి. ఆయాజ్ ఖాన్, పి.ఎం. శ్రీ, టి.జి.ఎం.ఎస్ జూనియర్ కాలేజ్, బండారుపల్లి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు

**ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సులో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**











రామగుండం జూన్ 03 (ప్రజా ప్రతిభ)

పాలకుర్తి ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సులో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం అందిస్తున్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించడంతో పాటు వంటనూనెల ఉత్పత్తి పెంపునకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. సాగు విస్తీర్ణాన్ని పెంచి వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకునేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

**నాయకులతో సమీక్ష సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**







రామగుండం జూన్ 03 (ప్రజా ప్రతిభ)

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అధ్యక్షతన బుధవారం రోజున ఉదయం గోదావరిఖని గాంధీనగర్‌లో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొలి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.
రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి మండలంలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని ఆయన సూచించారు. పార్టీ అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, మండల స్థాయి పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటాలు, సోషల్ మీడియా వినియోగం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక
# గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

**ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి**

**: జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.**

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 04( ప్రజా ప్రతిభ )



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వీటిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సభలకు మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని, ఇందుకు సంబంధించిన సిబ్బంది వివరాలను తక్షణమే సమర్పించాలని ఆదేశించారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్రామ సభలను ఉదయమే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సభలు జరిగే చోట తాగునీరు వంటి అన్ని కనీస మౌలిక వసతులు కల్పించాలని, షెడ్యూల్ వివరాలను గ్రామాల్లో ముందే చాటింపు వేయించి ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలని సూచించారు. రహదారుల చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని తెలిపారు. మురుగుకాల్వలు పరిశుభ్రం చేయుట, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటి, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. గ్రామసభలలో మహిళల రక్షణ, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ అకాల వర్షాల వల్ల వాగులు వంకలు పొంగితే తీసుకోవాల్సిన రక్షణ చర్యలు ప్రజలను తరలించేందుకు అవగహన కల్పించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఎన్ లినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంటల అవశేషాలు కాల్చొద్దని దాని వల్ల భూమిలో ఉన్న పోషకాలు చనిపోతాయని కలియదున్నడం వల్ల భూమికి బలం పెరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, తహసిలార్లు, ఎం పి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతంపై రాష్ట్ర స్థాయి సమీక్ష

**- విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యతపై ఫోకస్**



ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 03( ప్రజా ప్రతిభ )

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెంపు, సాంకేతిక విద్య అభివృద్ధి, బోధన నాణ్యత మెరుగుదల వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో బుధవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగిత రానా ఐఏఎస్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో అమలు అవుతున్న పథకాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు పరిస్థితి, మౌలిక వసతుల మెరుగుదల, విద్యా ప్రమాణాల పెంపు, ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలపై సమగ్ర సమీక్ష జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల వైపు వెళ్తున్న విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల వైపు ఆకర్షించేలా నాణ్యమైన బోధన, మెరుగైన వసతులు, సాంకేతిక ఆధారిత విద్యను అందించాల్సిన అవసరాన్ని అధికారులు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, విద్యార్థుల నమోదు పెంపు కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ బోధన, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, పరిశుభ్రత, ఉపాధ్యాయుల అందుబాటు వంటి అంశాల్లో కూడా సమగ్ర మార్పులు తీసుకురావాలని సమావేశంలో సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది.సాంకేతిక విద్యాభివృద్ధి విషయంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాలను బలోపేతం చేయడంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల పెంపుతో పాటు, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాల పెంపుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరై జిల్లా విద్యా పరిస్థితులు, నమోదు ప్రక్రియ, విద్యా అభివృద్ధి చర్యలపై సమీక్షలో పాల్గొన్నారు.అయితే, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నమోదు పెంపు లక్ష్యాలు సాధించాలంటే కేవలం అధికారుల సమీక్షలతో సరిపోదని, గ్రామస్థాయి చైతన్యం, తల్లిదండ్రుల్లో నమ్మకం, మౌలిక వసతుల కల్పన, ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం అత్యవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం రాష్ట్ర విద్యా వ్యవస్థకు సానుకూల సంకేతంగా భావించవచ్చు.ప్రభుత్వ విద్యపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, విద్యార్థులకు పోటీ ప్రపంచానికి సరిపడే నైపుణ్యాలు అందించడమే ఈ సమీక్షల అంతిమ లక్ష్యమని స్పష్టమవుతోంది.



# హుజురాబాద్ పోలీసులకు దక్కిన అరుదైన గౌరవం

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు.**

**హుజురాబాద్ డివిజన్ పరిధిలో ముగ్గురు పోలీస్ అధికారులకు సేవా పురస్కారాలు.**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ సిపి గౌస్ అలం చేతుల మీదుగా.**

**సేవ పురస్కారం అందుకున్న హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్.**

**ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సదానందం, హుజురాబాద్ హెడ్ కానిస్టేబుల్ మధు మల్లయ్య.**

హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 03, ప్రజా ప్రతిభ:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ముగ్గురు పోలీస్ అధికారులకు సేవా పురస్కారాలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కరీంనగర్ సిపి గౌస్ అలం చేతుల మీదుగా అందుకున్నారు. సేవ పురస్కారాలు అందుకున్న హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సదానందం, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మధు మల్లయ్య కు ఈ అరుదైన గౌరవం హుజురాబాద్ నుండి వీరికి దక్కింది. సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు సేవా పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సహచర సిబ్బంది పోలీస్ అధికారులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవా పురస్కారం రావడం సంతోషంగా ఉందని దీనితో మా పై మరింత బాధ్యత పెరిగిందని ఇదే ఉత్సాహంతో మరిన్ని మెరుగైన సేవలు ముందు ముందుఅందిస్తామని అన్నారు.

# మెడికల్ ఫిట్ అయ్యి అపాయింట్మెంట్ ఆర్డర్ కోసం నిరీక్షిస్తున్న

**వారసులకు ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి కోరిన ఏఐటియుసి నాయకులు**

రామగుండం జూన్ 03 (ప్రజా ప్రతిభ)

మెడికల్ ఫిట్ అయ్యి అపాయింట్మెంట్ ఆర్డర్ కోసం నిరీక్షిస్తున్న వారసులకు ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి సింగరేణిలో మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయ్యి వారి డిపెండ్లు మెడికల్ ఫిట్ అయి అపాయింట్మెంట్ ఆర్డర్ కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్ లకు రాజకీయ జోక్యం వలన ఆర్డర్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నందున వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని సింగరేణి వ్యాప్తంగా మన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మన అర్జీ టు లో పెద్ద ఎత్తున ధర్నా చేసి మన ఆర్జి-2 ఏరియా ఏజీఎం పర్సనల్ అరవింద్ కి మేము రాండం ఇవ్వడం జరిగినది ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి డిపెండెంట్ లకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని లేనియెడల జరగబోయే పోరాటాలకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆర్జి-2 బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, ఉపాధ్యక్షులు అన్నా రావు, సహాయ కార్యదర్శి శాంసన్, హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ గంధం సాంబశివరావు అసిస్టెంట్ సెక్రటరీ శాంసన్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు పెట్ సెక్రటరీలు సెగ్గం శంకర్, కే కుమారస్వామి, తౌడం సాంబశివరావు, నాయకులు మాచర్ల శ్రీధర్ వెంకటేష్, జాడి ఆంజనేయులు, కుంట తిరుపతి, గట్టయ్య, లక్ష్మీనారాయణ, అల్లి రమేష్, రాజశేఖర్, వెంకటేష్, రాకేష్, కె.వెంకటస్వామి, సాగేకృష్ణ గూడ శ్రీనివాస్, పి వెంకటేష్, పి రమేష్, సత్యనారాయణ, వీరయ్య రవీందర్, రాజు, శ్రీనివాసరావు, బి కుమార్, ఎస్టి. ఎండి అలీ, ఎం సురేష్ యూనియన్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు డిపెండెంట్ లు ఇక సంఖ్యలోతదితరులు పాల్గొన్నారు





## రామగుండం ఎమ్మెల్యే
## రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

**8 ఇంక్లైన్ కాలనీ లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**8 ఇంక్లైన్ కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో**

రామగుండం జూన్ 03 (ప్రజా ప్రతిభ)



8 ఇంక్లైన్ కాలనీ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 8 ఇంక్లైన్ కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు దోపిడి దొరల చేతిలో పెట్టినందుకు.. ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన 2 సంవత్సరాల్లో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని పనిచేస్తుంది కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులమని చెప్పుకునే నాయకులు గత పదేళ్ల పాలనలో ఏ ఒక్క ఉద్యమ కారుని గుర్తించకుండా వారిని అవమానపరిచిది.. కాంగ్రెస్ పాలన రాగానే ఉద్యమకారులను గుర్తించి వారికి కమిటీ వేయడం జరిగింది ప్రజలు గమనించి మళ్లీ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని 8వ కాలనీ కాంగ్రెస్ పార్టీ పక్షాన సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు ధ్వజమెత్తారు.. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ భగవత్ శంకర్ నాయక్, 18 డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి, 17 డివిజన్ కార్పొరేటర్ అనుము రాములు, 15 డివిజన్ ఇంచార్జ్ బత్తిని శ్రీనివాస్, 20వ డివిజన్ ఇంచార్జ్ బండ రమేష్ రెడ్డి,16వ డివిజన్ ఇంచార్జ్ గడ్డం తిరుపతి, జక్కుల దామోదర్, మార్కరాజు, సారయ్య నాయక్, ఇరికి మహేష్, పరకాల ప్రశాంత్ గౌడ్, ఓదెల కుమార్, అవినాష్, పూజారీ రాకేష్, బొల్లం రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి మేకల అజయ్,పాష,ఓరుగంటి సతీష్,రమేష్,వంశీ, సంపత్,సలావుద్దీన్,తిరుపతి, సది,ప్రశాంత్, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్న దానంతో పాటు.. స్వీట్లు

**అరటి పండ్ల పంపిణీ: మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్..**

**అన్నపూర్ణే! సదాపూర్ణే !శంకర ప్రాణ వల్లభే! జ్ఞాన వైరాగ్య సిద్ధార్ం భిక్షం దేహిచ పార్వతి.**





వేములవాడ, ప్రతినిధి జూన్ 03 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1880 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున రాజన్న ఆలయం వద్ద 200 మంది అన్నార్తులకు, భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్లు, అరటి పండ్లు అందించడం జరిగిందని, ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. నేటి అన్నదాతలుగా కీ.శే. ఆకుల నరేష్ కుమార్ జ్ఞాపకార్థం వీరి అమ్మ ఆకుల భారతి, తమ్ముడు, మరదలు ఆకుల సురేష్- సంజన దంపతులు మరియు జూలపల్లి దామోదర్ రావు జ్ఞాపకార్థం వీరి సతీమణి విజయ, కుమారుడు కోడలు జూలపల్లి రాజు- ప్రణీత దంపతులు మరియు కుటుంబ సభ్యులు. అలాగే జగిత్యాల వాస్తవ్యులు జిల్లా శేఖర్ గారి జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు హరీష్ -రజిత దంపతులు మరియు కుటుంబ సభ్యులు ఈరోజు అన్నదాతలుగా సహకారం అందించారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు మరియు ఇతరత్రా కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక పూట అన్నదానం చేయాలనుకునే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, ట్రస్టు నెంబర్ 9246939388 కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమం లో, సేవలు అందించిన ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్ సింగం గొట్టం శ్రీనివాస్, ఆకుల సంజన మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నేటి దాతలకు.. శ్రీ రాజరాజేశ్వర స్వామి కృప కటాక్షం ఎల్లవేళలా ఉండాలని వారికి ఆయురారోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోరుతున్నాము.ద

# శాత్రాజు పల్లి లో ఈత, తాటి చెట్లు దగ్ధం: గీత కార్మికులకు నష్టం



వేములవాడ, ప్రతినిధి జూన్ 03 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజు పల్లి లో పరంపోగు ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ఈత, తాటి చెట్లు దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంతో గీత కార్మికుల జీవనాధారం తీవ్రంగా దెబ్బ తిన్నదని, అనేక సంవత్సరాలుగా గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఉపాధిని కోల్పోయి ఆందోళన చెందుతున్నాయని తెలిపారు. ఈ ఘటనపై గౌడ సంఘం అధ్యక్షులు వికృతి నారాయణ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం వల్ల గీత కార్మికులకు అపార నష్టం వాటిని, కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత గీత కార్మికులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. అలాగే దగ్ధమైన ఈత, తాటి చెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి వారి ఉపాధిని పునరుద్ధరణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, గీత కార్మికులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.

## జనసేన పోటీతో కాంగ్రెస్‌కు నష్టం లేదు.?

# రెండోసారి ఘనవిజయం

రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి రెండో సారి అధికారంలోకి రావడం కాయం.

ఇతర పార్టీలతో ఎన్నికల బరిలో దిగినా కాంగ్రెస్ విజయంపై ఎలాంటి ప్రభావం ఉండదు కాంగ్రెస్.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ.

హామీల అమలుతో ప్రజల్లో విశ్వాసంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో.

ప్రజా మద్దతుతో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే విజయం.. సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్.










హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 03, ప్రజా ప్రతిభ:

పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసినా, ఇతర పార్టీలతో కలిసి ఎన్నికల బరిలోకి దిగినా కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం ఉండదని కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం రాష్ట్ర నాయకులు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ అన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని వరుసగా రెండో సారి అధికారంలోకి రావడం ఖాయమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. హామీల అమలుతో ప్రజల్లో విశ్వాసంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు సహా మంత్రివర్గ సభ్యులు ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తున్నారని తెలిపారు. మాటకు కట్టుబడి ఉండే పార్టీగా కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్నిసంపాదించుకుంటోందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధితెల్ల రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, గృహావసరాల కోసం నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సహాయం, ఇందిరమ్మ గృహాలమంజూరు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి వరుస నోటిఫికేషన్ల జారీ, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయో జనం చేకూరుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన మేలు జరుగుతోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని తెలిపారు.ప్రతిపక్ష వైఫల్యాలపై విమర్శలు గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల ఆశ యాలను పూర్తిగా నెరవేర్చలేక పోయిందని, కుటుంబ పాలన కారణంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతిపక్షంగా కూడా ఆ పార్టీ తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించలేకపోతోందని అన్నారు. అధికారం కోల్పోయిన నిరాశతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వానికి ప్రజల మద్దతు మరింత పెరిగేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం మరింత బలపడుతుందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం కాంగ్రెస్ పార్టీదేనని సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ బడుల్లో బడిబాట పండగ... నాణ్యమైన విద్య

వేములవాడ, ప్రతినిధి జూన్ 03 (ప్రజా ప్రతిభ):



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "ప్రొఫెసర్ జయశంకర్" బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తో ప్రతిజ్ఞ చేయించి, బడిబాట ఆవశ్యకత మరియు ప్రతిజ్ఞ యొక్క పూర్తి వివరాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బడిబాట కార్యక్రమంలో భాగస్వామిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి "ప్రొఫెసర్ జయశంకర్" బడిబాట కార్యక్రమం ను విజయవంతం చేయాలని పాఠశాల వయస్సు ఉన్న పిల్లలందరినీ బడుల్లో చేరేలాగా చూడాలని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య ప్రమాణాలను అందించడం మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక సహాయం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు పౌష్టిక ఆహారం, మధ్యాహ్న భోజనం, విశాలమైన ఆట స్థలంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించబడుతుందని అన్నారు. మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక సంఖ్యలో పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్సెటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కి డి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సస్పెక్టుల ప్రతి కదలికపై నిఘా ఉంచాలి

## జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, జూన్ 3:-

సస్పెక్టుల ప్రతి కదలికపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. బుధవారం రాత్రి మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల నియంత్రణ చర్యలపై సమీక్షించారు. సస్పెక్టుల ప్రతి కదలికపై నిఘా ఉంచాలని, బాధితులతో గౌరవంగా వ్యవహరించి తక్షణ పరిష్కారం చూపాలని, ముందస్తు సమాచారం సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని ఆదేశించారు. -100 కాల్స్ అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యానికి తావివ్వకూడదని, అప్పగించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలుమాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో కామారెడ్డి-సిరిసిల్ల రాష్ట్ర రహదారి ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నివారణ చర్యలు అమలు చేయాలని, సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, నేరాల నివారణలో చురుకైన పాత్ర పోషించాలన్నారు.

సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యువతకు సైబర్ భద్రత, ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్...వార్డు సభ్యులు:హన్మాజిపేట

హన్మాజీపేట ఉప సర్పంచ్ ఆవునురి శంకరవ్వ, పలువురు వార్డు సభ్యులు.

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





వేములవాడ, ప్రతినిధి జూన్ 03 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఆవు నూరి శంకరవ్వ - వార్డు సభ్యులు ఆవు నూరి కార్తీక్, కోడం రవి, గొర్రె నర్సవ్వ తో పాటు సుమారు 50 మంది ముఖ్య కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా విప్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. నేటి నుండి వీరందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న: రాష్ట్ర ప్రభుత్వ విప్





వేములవాడ, ప్రతినిధి జూన్ 03 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం మర్తన్నపేట, కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనె లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డుల సందర్శన...

### మార్కెట్ కమిటీ సభ్యులు.

వేములవాడ, ప్రతినిధి జూన్ 03 (ప్రజా ప్రతిభ):



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ స్టడీ టూర్ కార్యక్రమం లో భాగంగా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోండీ రాజు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి వివిధ ప్రాంతాలలో ఉన్న మార్కెట్ యార్డులను ఆయా ప్రాంతాల్లో పండించే పంటలను సందర్శించడానికి వెళ్లడం జరిగిందని తెలిపారు. రైతులు అవలంబించే అధునాతన పద్ధతులను మరియు పంటల తెగుళ్ళ గురించి, పంటల దిగుబడి, తదితర అంశాలపై అవగాహన చేసుకొనుటకు ఈ టూర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వారిలో వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు కత్తి కనకయ్య, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశురాం, చెరుకు శంకర్, మానుపాటి పరశురాం, తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పంటకు మంట పెట్టిన గుర్తు తెలియని దుండగులు

### ఫైర్ ఇంజన్ ఆలస్యంతో మరింత పంట నష్టం



**రాయికల్, జూన్ 03 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ పట్టణంలోని వాటర్ బెడ్ దగ్గర మోసరపు సాయబు కి చెందిన ఆయిల్ ఫాం తోటకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టగా చేతికి పంటకు వచ్చిన ఆయిల్ పంట దాదాపు అరవై వరకు చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి దాంతో భారీ పంట నష్టం జరిగింది. మంటలు ఎగిసి పాడగా ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా అగ్నిమాపక శకటం ఆలస్యంగా రావడంతో పంట నష్టం మరింత పెరిగింది,తక్షణమే సదరు అధికారులు స్పందించి దుండగుల గుర్తించి శిక్షించాలని ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించాలని రైతు విజ్ఞప్తి చేశారు.

## బొమ్మనపల్లిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..



**చిగురుమామిడి, జూన్3 ప్రజా ప్రతిభ**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అల్లెపు రాజయ్య(48) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో బుధవారం మృతి చెందినట్లు చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అల్లెపు రాజయ్యకు తన భార్య పోచవ్వకు,కూతురు రేణుకకు భూమి రిజిస్ట్రేషన్ విషయంలో నిత్యం గొడవలు జరుగుతున్నాయని,ఈ నేపథ్యంలో తన కుమారుడుని భార్య,కూతురు కలిసి చంపి ఉంటారని పూర్తి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మృతుడి తల్లి కొమురవ్వ చిగురుమామిడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు.తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు ం

## జూనియర్ జడ్జి మానసకు ఐఎంఏ డాక్టర్ల సన్మానం

**హుజురాబాద్ కు చెందిన జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై పని చేస్తున్న బత్తుల మానస.**

**నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానం..మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి.**

**ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి, పట్టుదల కారణం తప్ప డబ్బు కాదు అని మానస నిరూపణ.**

**ఐఎంఏ డాక్టర్లు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు.**



**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 03, ప్రజా ప్రతిభ:**

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై పని చేస్తున్న బత్తుల మానసను బుధవారం ఐఎంఏ డాక్టర్లు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావులు ఘనంగా సత్కరించారు. హుజురాబాద్ లోని ఆమె నివాసంలో జడ్జి మానసను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని అందుకు ఉదాహరణ మానస అని అన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి, పట్టుదల కారణం తప్ప డబ్బు కాదని మానస నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు, డాక్టర్ రామ లింగారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, డా. నాగలింగం, డాక్టర్ తొగరు విద్యాసాగర్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రదీప్ రావు, మనోజ్, ఉమాదేవి, అనిత, గౌరీ శంకర్, తూము వెంకట రెడ్డి, ముక్కెర కనకయ్య, రావుల దేవేందర్ రెడ్డి, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి కళా ప్రాంగణంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**ఆర్జి-1 జీఎం డి లలిత్ కుమార్ ఆధ్వర్యంలో**

**ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, సన్మానాలు**

**ఆకట్టుకున్న స్టాళ్లు, ఫోటో గ్యాలరీ సాంస్కృతిక ప్రదర్శనలు**




**రామగుండం జూన్ 03 (ప్రజా ప్రతిభ)**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ?గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ గ్రౌండ్ నందు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడము జరిగినది. ఆర్జి-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ , మహంకాళి స్వామి రామగుండం కార్పొరేషన్ నగర మేయర్ మహంకాళి స్వామి విశిష్ట అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ హాజరయ్యారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంతోషాన్ని పంచుకుంటూ అధికారులతో కలిసి ఒక భారీ కేకును కట్ చే చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల, త్యాగధనుల బలిదానాలు పోరాటాల వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని గుర్తుచేశారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ, అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ వేడుకల సందర్భంగా జీఎం కాలనీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లు మరియు సింగరేణి ప్రగతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సేవా సమితి సభ్యులు, స్థానిక కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల చిన్నారుల ఆటపాటలు అందరినీ ఎంతగానో అలరించాయి ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, సన్మానం:వివిధ గనులు డిపార్ట్మెంట్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ సింగరేణి ఉద్యోగులకు, అధికారులకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ఘనంగా ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ వేడుకలలో భాగంగాఒకరు కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకలలో జాంగేటి సమ్మయ్య (కన్వేయర్ ఆపరేటర్, జీడికే-1 సి.ఎస్.పి), గోదావరిఖని వేడుకలలో చాట్ల చంద్రమోహన్ (ఈ.పి.ఆపరేటర్, జీడికే, సీఎం, (2సి,2 ఏ,5) ఉత్తమ ఉద్యోగులకు సన్మానం చేసి బహుమతులు అందజేయడం జరిగినది అలాగే ఉత్తమ సేవా సమితి సభ్యులను కూడా ఈ సందర్భంగా ఘనంగా సత్కరించడము జరిగినది. ఈ వేడుకల్లో సింగరేణి సేవా సమితి ఆర్జి-1 అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, సుజయ్ ముజేందర్ ,ఆర్జి రీజియన్ జిఎం క్వాలిటీ, ఏఐటీయూసీ (ఏఐటియుసి) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, కోలా మల్లేష్ కార్యదర్శి సి.యం. ఓ. ఓ. ఎ. ఐ, సేవా జాయింట్ సెక్రెటరీ రజిత, లేడీస్ క్లబ్ సెక్రెటరీ శిరీష, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి లతో పాటు ఇతర ఉన్నతాధికారులు, అన్ని గనుల ఏజెంట్లు, వివిధ శాఖల అధికారులు, కార్మిక ప్రతినిధులు , పట్టణ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## భార్య మృతితో కన్నీటి వీడ్కోలు.. నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

**ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఒక గొప్పమానవతా కార్యక్రమం చోటు.**

**కొక్కుల విజయ మంగళవారం రోజు మరణం..భార్య మరణం తో కుటుంబంలో తీవ్ర విషాదం.**

**భర్త కొక్కుల దేవేందర్, కుటుంబ సభ్యులు గుండె నిబ్బరం చేసుకొని సాహసోపేతమైన ఆదర్శ నిర్ణయం.**

**హైదరాబాద్‌లోని ప్రసిద్ధ రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్.**

**వెంటనే సిరిసేడు గ్రామానికి చేరుకొని, మృతురాలి భౌతికకాయం నుండి నేత్రాలు సేకరణ.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 03, ప్రజా ప్రతిభ:**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఒక గొప్పమానవతా కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొక్కుల విజయ మంగళవారం రోజు మరణించారు. భార్య మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్నప్పటికీ ఆమె భర్త కొక్కుల దేవేందర్, కుటుంబ సభ్యులు గుండె నిబ్బరం చేసుకొని ఒక సాహసోపేతమైన ఆదర్శ నిర్ణయం తీసుకున్నారు. మరణించిన భార్య రూపంలో మరొకరి జీవితంలో వెలుగులు నింపాలనే సంకల్పంతో ఆమె నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సమాచారం అందుకున్న హైదరాబాద్‌లోని ప్రసిద్ధ రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది వెంటనే సిరిసేడు గ్రామానికి చేరుకొని, మృతురాలి భౌతికకాయం నుండి నేత్రాలను విజయ వంతంగా సేకరించారు.ధృవీకరణ పత్రం అందజేత, వైద్యుల ప్రశంసలు.ఈ సందర్భంగా దేవేందర్ కుటుంబ సభ్యుల అమోఘమైన త్యాగాన్ని అభినందిస్తూ ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు వారికి అధికారిక నేత్రదాన ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. దుఃఖంలో ఉండి కూడా సమాజ హితం కోసం ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం అత్యంత ప్రశంసనీయం, సూపర్ అని వైద్య సిబ్బంది కొనియాడారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండనున్నాయి. విజయ అంత్యక్రియల వేళ జరిగిన ఈ మానవతా ప్రక్రియ స్థానికంగా ఎందరికో స్ఫూర్తినిచ్చింది.



## స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియాకి ఎంపికైన విస్డం విద్యార్థిని

**రాయికల్, జూన్ 03 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండల కేంద్రానికి చెందిన విస్డం పాఠశాలలో చదువుతున్న చిదుమల్ల సాన్విక అనే విద్యార్థిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా (క్రీడా పాఠశాల)కు ఎంపికైంది.గత మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇదే మొదటిసారి కావడం గమనార్హం.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ జగిత్యాల లాంటి పట్టణాలలో అన్ని రకాల వసతులు ఉన్నా కూడా గత మూడు దశాబ్దాల కాలంలో ఏ పాఠశాల విద్యార్థి కూడా ఈ ఎంపిక కాలేకపోవడం ఒకింత బాధ కలిగించే విషయం.కానీ సాన్విక ఈ ఘనత సాధించడం పట్ల విస్డం పాఠశాల కరస్పాండెంట్ రాజురెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల నుంచి విద్యార్థులను క్రీడారంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన విధంగా శిక్షణ ఇస్తున్నామని. ఈరోజు అందుకు తగిన ప్రతిఫలం లభించిందని హర్షం వ్యక్తం చేశారు. సాన్విక మొదటి నుండి క్రీడలలో చురుకుగా పాల్గొంటుందని అది గుర్తించి ఆమెపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శిక్షణ ఇచ్చామని ఆమెకే కాకుండా పాఠశాలలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి క్రీడలలోని ప్రాథమిక అంశాల నుండి వారి లోపాలను సరిదిద్దుతూ శిక్షణ కొనసాగుతుందన్నారు.చదువులలో విద్యార్థులు రాణించాలంటే వారు క్రీడల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలి.మేము చదువుతో పాటు క్రీడలపై కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తాం.. క్రీడల ద్వారా శారీరక మరియు మానసిక ప్రశాంతత నెలకొంటుంది.ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందుకు సాగుతారు.కేవలం క్రీడలనే కాకుండా విద్యార్థులు ఏ ఏ రంగాలలో తమ నైపుణ్యాన్ని చూపిస్తారో వాటిలో వారికి శిక్షణ ఇస్తాం అన్నారు.మంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం ఆనందంగా ఉంది.ఇలా ఉండగా గత మూడు దశాబ్దాల కాలంలో మొదటిసారిగా క్రీడా పాఠశాలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థిని సాన్వికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ సన్మానించడం పట్ల విస్డం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎమ్ .రాజు రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## గ్రామయూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అదిల్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి జూన్03 (ప్రజా ప్రతిభ)

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలో జగన్ గూడా బుధవారం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆదిల్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేయించి శాలువతో సత్కరించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గడిచిన వీరారెడ్డి , ఆదిల్ జన్మదిన రోజున హోమ్ ఫర్ ది డిసబుల్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు , అన్నదాన కార్యక్రమం లో అనాధ పిల్లలు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, శ్రీధర్ గౌడ్,మణికంఠ, నరేందర్ రెడ్డి, సందీప్, ఉపేందర్, ప్రవీణ్, అరవింద్. తరీదులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లిలో నూతన ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌కు ఘన స్వాగతం

.రావులపల్లి కలాన్ ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ

.శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



శంకర్‌పల్లి, జూన్ 03 (ప్రజా ప్రతిభ/సురేష్):

శంకర్‌పల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ను రావులపల్లి కలాన్ గ్రామానికి చెందిన వానరాసి సువర్ణ కృష్ణమూర్తి, ఎండి అన్వర్, హనుమంతు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన నిర్వహణపై ఎంపీడీవోతో చర్చించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు.అనంతరం నూతన ఎంపీడీవో ప్రవీణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు.బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన బైక్ ర్యాలీ

నిజామాబాద్ బ్యూరో జూన్ 3(ప్రజా ప్రతిభ)

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో బుధవారం అటవీ శాఖ కార్యాలయ సిబ్బంది ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ వారసవ కార్యక్రమాలను అటవీ రేంజ్ అధికారి అనిత ప్రారంభించారు.హరిత తెలంగాణ -- స్వచ్ఛమైన పర్యావరణం -- ఆరోగ్యకరమైన భవిష్యత్తు అనే నినాదంతో అటవీశాఖ కార్యాలయం నుండి జాతీయ రహదారి మీదుగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి అనిత మాట్లాడుతూ అడవులను కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనుమతులు లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్, భీంగల్ డిప్యూటీ రేంజ్ అధికారి సిద్ధార్థ, కోనాపూర్ అటవీ సెక్షన్ అధికారి బాపూరావు, భీమ్ నగర్ అటవీ సెక్షన్ అధికారి రాజేందర్, రేంజ్ పరిధిలోని బీట్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఫిన్లాండ్ విద్యా విధానాల అధ్యయనం చేసిన ఉపాధ్యాయుడు బాలాజీకి ఘన సన్మానం

.విద్యారంగానికి గౌరవం తీసుకొచ్చిన బాలాజీని సత్కరించిన చైర్‌పర్సన్ ప్రవీణ్ కుమార్

.ఫిన్లాండ్ పర్యటనతో విద్యా సంస్కరణలపై కొత్త ఆశలు - బాలాజీ

.శంకర్‌పల్లిలో ఉపాధ్యాయుడికి సన్మానం, అభివృద్ధి పనులకు భూమిపూజ

శంకర్‌పల్లి, జూన్ 03 (ప్రజా ప్రతిభ/సురేష్ ):



ఫిన్లాండ్‌లోని ఆధునిక విద్యా వ్యవస్థలను అధ్యయనం చేసి స్వగ్రామానికి తిరిగి వచ్చిన శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు బాలాజీకి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.ప్రవీణ్ కుమార్ ఘన సన్మానం నిర్వహించారు.శాలువాతో సత్కరించి ఆయన చేసిన విద్యా సేవలను కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున విదేశీ విద్యా విధానాలపై అధ్యయనం చేసే అవకాశాన్ని పొందిన బాలాజీ, అక్కడి విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులు, విద్యార్థి కేంద్రిత అభ్యాస విధానాలను పరిశీలించి వచ్చారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, తనపై చూపిన ఆదరణకు చైర్‌పర్సన్ ప్రవీణ్ కుమార్‌తో పాటు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఫిన్లాండ్‌లో నేర్చుకున్న ఉత్తమ విద్యా విధానాలను స్థానిక విద్యార్థుల అభివృద్ధికి అన్వయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సన్మానం తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, విద్యారంగంలో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్లు చెప్పారు.చైర్‌పర్సన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బాలాజీ సాధించిన ఈ గౌరవం శంకర్‌పల్లి ప్రాంతానికే గర్వకారణమన్నారు.అంతర్జాతీయ స్థాయిలో విద్యా విధానాలను అధ్యయనం చేసి వాటిని స్థానిక స్థాయిలో అమలు చేయాలనే ఆయన సంకల్పం అభినందనీయమని పేర్కొన్నారు.ఇటువంటి ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్ కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.బాలాజీకి అభినందనలు తెలియజేస్తూ ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం, పార్కు అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ ప్రవీణ్ కుమార్ భూమిపూజ నిర్వహించారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాలు స్థానికంగా విశేష ఆసక్తిని రేకెత్తించాయి.

## వృత్తిపరమైన పోలీసింగ్‌లో శిక్షణ కీలక పాత్ర

### తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్





రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 03,(ప్రజా ప్రతిభ)



జాతీయ పారిశ్రామిక భద్రతా అకాడమీ (ఎన్ఐఎస్ఏ)లో గతంలో తాను పనిచేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ వృత్తిపరమైన పోలీసింగ్‌లో శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ (ఆర్ బివిఆర్ఆర్-టిజీపిఏ)ని తెలంగాణ డీజీపీ సివి. ఆనంద్ బుధవారం సందర్శించారు.అకాడమీకి చేరుకున్న డీజీపీకి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐపీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డీజీపీకి అకాడమీలో గౌరవ వందనం సమర్పించారు.తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అధిపతి (డిజీపి-హెచ్ఓపిఎఫ్)గా ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డీజీపీ సివి ఆనంద్ అకాడమీలోని యూనిట్ హాస్పిటల్, పరిపాలనా విభాగం, ఆడిటోరియం, తరగతి గదులు, మెస్‌లు, క్రీడా భవన్, ఫైరింగ్ రేంజ్, పరేడ్ గ్రౌండ్లు తదితర శిక్షణా మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు.అనంతరం అకాడమీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అధికారులతో మరియు సిబ్బందితో పరస్పర చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ అకాడమీలో నిర్వహిస్తున్న ప్రాథమిక (ఇండక్షన్) మరియు సేవాకాల (ఇన్-సర్వీస్) శిక్షణా కార్యక్రమాలు, శిక్షణా ప్రణాళికలు, సంస్థాగత బాధ్యతలు, మౌలిక వసతులు, నిర్వహించిన వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సంక్షేమ కార్యక్రమాలు మరియు అకాడమీ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లపై సమగ్ర ప్రజెంటేషన్ అందించారు.

సమీక్ష అనంతరం సివి. ఆనంద్ మాట్లాడుతూ..... అకాడమీలో శిక్షణ అందిస్తున్న అధికారులను అభినందించారు. దేశంలోని అత్యుత్తమ పోలీసు శిక్షణా సంస్థల్లో తెలంగాణ పోలీస్ అకాడమీ ఒకటిగా నిలిచిందని ప్రశంసించారు. నాణ్యమైన పోలీసు శిక్షణ కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో జట్టుగా పనిచేయాలని సూచించారు.రాష్ట్రంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు (పిటిసిఎస్), జిల్లా శిక్షణా కేంద్రాలు (డిటిసిఎస్) సహా అన్ని శిక్షణా సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు మరియు ఇతర సంస్థాగత అవసరాల విషయంలో ప్రధాన కార్యాలయం నుండి పూర్తి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అన్ని హోదాల్లోని పోలీసు సిబ్బందికి తప్పనిసరి శిక్షణా కోర్సులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు.అలాగే మాదకద్రవ్యాల నియంత్రణ (ఎన్డీపిఎస్), సైబర్ నేరాల దర్యాప్తు, మోటార్ వాహనాల చట్టం అమలు, రోడ్డు భద్రత మరియు ప్రజల్లో అవగాహన కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అకాడమీ అధికారులను ఆదేశించారు.

తెలంగాణ పోలీసు అధికారుల రిట్రీట్ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ మొదటి వారంలో క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు.అదేవిధంగా పోలీసు శాఖలో మహిళా సిబ్బంది సంక్షేమం, సమాన అవకాశాలు మరియు సంస్థాగత సంస్కరణలను బలోపేతం చేయడానికి "తెలంగాణ కాన్ఫరెన్స్ ఫర్ ఉమెన్ ఇన్ పోలీస్" కార్యక్రమాన్ని కూడా ప్రతి సంవత్సరం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అకాడమీకి చెందిన సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం పోలీసుల తనిఖీల్లో గంజాయి స్వాధీనం

గోదావరి కరకట్ట వద్ద గంజాయి విక్రేతలు అరెస్ట్

మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై పోలీసుల కొరడా

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులు జైలుకు

రూ.45 వేల విలువైన గంజాయితో ఇద్దరు అదుపులోకి

భద్రాచలం, జూన్ 3( ప్రజా ప్రతిభ ):

భద్రాచలం పట్టణంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు ఒక కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం డీఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్ పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం గోదావరి కరకట్ట, రెడ్డి సత్రం సమీప ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు వాడపర్తి సురేష్, షేక్ షఫీర్ పాషా అలియాస్ సప్పుగా గుర్తించారు. వీరిద్దరూ భద్రాచలం ప్రాంతానికి చెందిన వారేనని పోలీసులు తెలిపారు.గత కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.45 వేల విలువైన ఒక కిలో గంజాయితో పాటు ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.నిందితులపై కేసు నమోదు చేసిన భద్రాచలం పట్టణ ఎస్ఐ బి. రామకృష్ణ వారిని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు.ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ మాట్లాడుతూ ఇటీవల భద్రాచలం ప్రాంతంలో గంజాయి వినియోగం, రవాణా ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు.

గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ విక్రయం, రవాణా, నిల్వలపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలిపారు.



# చేదు మిగిల్చిన చేపల వల

## వలలో చిక్కుకుని మృతిచెందిన కుటుంబ యజమాని
## నిరాశ్రయులుగా మారిన నిరుపేద కుటుంబం
## తండ్రి మరణంతో బోరున విలపిస్తున్న ఇద్దరు బాలికలు
## ఆదుకోవాలని మత్స్యకారుడు సతీశ్ కుటుంబం వేడుకోలు

జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 03(ప్రజా ప్రతిభ న్యూస్:)

ఆ కుటుంబానికి చేపల వేట జీవనాధారం. ఆ చేపల వేటకు అవసరమైన వల.. నేడు ఇంటిని దుఃఖంలో ముంచింది. చేపల వలలో కాలు చిక్కుకుని ప్రమాదవశాత్తు ఆ కుటుంబ యజమాని మరణంతో ఇంటిల్లిపాది నిరాశ్రయులుగా మారారు. సొంత ఇల్లు లేని, చేపల వేటే అధారంగా బతుకుతున్న ఆ కుటుంబం ఇంటిపెద్దను కోల్పోయి ఆపన్న హస్తం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. తండ్రి మరణంతో మృతుడి ఇద్దరు చిన్నారి కుమార్తెలు రోధిస్తున్న తీరు అందరి హృదయాలను కలిచివేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి గ్రామంలో చోటుచేసుకున్న ఈ సంఘటన గ్రామాన్ని విషాదంలో ముంచింది.





### చేపల వల మిగిల్చిన విషాదం..

కొత్తపల్లిగోరి గ్రామానికి చెందిన కట్ల సతీష్ ముదిరాజ్ (33) కుటుంబానికి చేపల వేటే ఆధారం. అతడికి తల్లి, భార్య, ఇద్దరు అడపిల్లలు తొమ్మిదేళ్ల హన్సిక, నాలుగేళ్ల జ్ఞాన్సిక ఉన్నారు. చేపలు పట్టి వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నాడు. సొంత ఇల్లు కూడా లేదు. ఉన్నంతలో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. అయితే, అతని జీవితంలో ఉన్నట్టుండి విషాదం అలుముకుంది. చేపల వేటకు అవసరమైన వలే అతడికి శాపంగా మారింది. ఎప్పటిలాగేసతీశ్ బోక్కు చెరువులోకి చేపలు పట్టేందుకు వెళ్లాడు. చెరువులో ఓ లోతైన బొందలో వల వేస్తుండగా ఆ వల కాళ్లకు చుట్టుకుంది. తప్పించుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేక నీటమునిగి ప్రాణాలు కోల్పోయాడు.నిరాశ్రయులుగా మారిన కుటుంబం చేపల వేటతోనే కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబం ఇంటియజమాని చేపల వలకే బలికావడంతో ఆ కుటుంబం నిరాశ్రయులుగా మారింది. తండ్రి మరణంతో సతీశ్ పిల్లలు ఇద్దరు రోధించిన తీరు అందరిని కలిచివేసింది. నిరుపేద కుటుంబం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోవడంతో ఊరంతా దిగ్భ్రాంతికి లోనయింది. ఊహించని పరిణామంతో నిరాశ్రయులుగా మారిన 9 కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దయార్థ్ర హృదయులు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఫోన్ పే నం.8008791400. రేగుల సహదేవ్కు పంపించాలని మెపా రాష్ట్ర కమిటీ కోరుతోంది.

# ఆటో డ్రైవర్లకు ఎన్నికల హామీలు అమలు చేయాలని హెచ్ఎంఎస్ డిమాండ్

## ఆటో కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు హెచ్ఎంఎస్ వినతి

మంచిర్యాల బ్యూరో జూన్ 3 (ప్రజా ప్రతిభ)



మంచిర్యాల జిల్లా కేంద్రంలో హింద్ మజ్దూర్ సభ అనుబంధ హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల నిర్మాణం వంటి పలు హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఆ హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉచిత బస్సు పథకం అమలుతో ఆటోలకు గిరాకీ గణనీయంగా తగ్గిపోయి డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిన్నదని తెలిపారు. మరోవైపు పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, బ్యాంకు రుణాల భారం కారణంగా ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రతి ఆటో డ్రైవర్‌కు వార్షికంగా రూ.12 వేల ఆర్థిక సహాయం అందించడం, ప్రత్యేక ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల నిర్మాణం, గుర్తింపు కార్డుల జారీ, ప్రమాద మరియు ఆరోగ్య బీమా, ఆటో కార్మికుల పిల్లలకు విద్యా సహాయం, ఆటో స్టాండ్ల వద్ద మౌలిక వసతుల కల్పన, వృద్ధాప్య పింఛన్, తక్కువ వడ్డీ రుణాలు వంటి డిమాండ్లతో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.జిల్లాలో వేలాది మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని యూనియన్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగురం శ్రీనివాస్, నాయకులు కర్ణకంటి రవీందర్, కలవాల అంజన్నతో పాటు ఆటో డ్రైవర్లు పల్లపు శ్రీనివాస్, చల్లా సురేష్, అనంతుల మహేష్, రాజుగారి మహేష్, తాజ్ బాబా, సంతు, స్టాలిన్, మహేందర్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి ప్రథమ బహుమతి

మంచిర్యాల బ్యూరో జూన్ 3: (ప్రజా ప్రతిభ)

12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ప్రత్యేక ప్రతిభ కనబరిచింది. ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన స్టాల్‌కు ప్రథమ బహుమతి లభించింది.అదేవిధంగా సమాజంలో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో హాస్పిటల్ సిబ్బంది ప్రదర్శించిన స్కిట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా డివై సీఎంఓ (అడ్మిన్) మధుకుమార్ మాట్లాడుతూ, ఈ విజయం ఆసుపత్రి సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజారోగ్య పరిరక్షణతో పాటు సామాజిక అవగాహన కార్యక్రమాల్లో ఇదే ఉత్సాహంతో పాల్గొని సంస్థకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఇక అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం చీఫ్ మెడికల్ ఆఫీసర్ చేత ప్రశంసాపత్రం అందుకున్న మ్యాట్రన్ విజయలక్ష్మి, సిహెచ్ సుశీలను ప్రత్యేకంగా అభినందించారు.



# జీజీహెచ్‌లో తొలి ప్లాస్టిక్ సర్జరీ విజయవంతం

నిజామాబాద్, బ్యూరో జూన్ 3 (ప్రజా ప్రతిభ)

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇద్దరు మహిళలకు తొలిసారి నిర్వహించిన ప్లాస్టిక్ సర్జరీ విజయవంతమైంది. ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చేపట్టిన చికిత్స విజయవంతం కావడంతో ఇద్దరు మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు జీజీహెచ్ సూపరింటెండెంట్ నాగ మోహన్ బుధవారం వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తొలి ప్లాస్టిక్ సర్జరీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది.గాంధారి మండలానికి చెందిన లచ్చవ్వ (45 సంవత్సరాలు) అనే రోగికి ముఖం ఎడమ చెంప భాగంలో (బాసల్ సెల్ కారసి నోమా ) వ్యాధి నిర్ధారణ కావడంతో, ప్లాస్టిక్ సర్జన్ డా. శివాని ఆధ్వర్యంలో రొటేషన్ ఫ్లాప్ రికన్స్ట్రక్షన్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ శస్త్రచికిత్స సర్జరీ విభాగాధిపతి డా. విజయ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిందన్నారు.శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉండి, కోలుకుంటున్నారని నాగ మోహన్ తెలిపారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్‌లో నిర్వహించిన మొట్టమొదటి ప్లాస్టిక్ సర్జరీ కేసు విజయవంతం కావడం వైద్యుల మెరుగైన సేవలకు నిదర్శనం అన్నారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సేవలు మరింత విస్తరిస్తున్నాయని డాక్టర్ నాగమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ సర్జరీ విభాగం వైద్య బృందాన్ని అభినందించారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి కట్టుబడి ఉందని జీజీహెచ్ సూపరింటెండెంట్ నాగమోహన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇదే ఆస్పత్రిలో నిజామాబాద్ నగరానికి చెందిన మమత అనే మహిళకు కాలుకు దీర్ఘకాలిక వ్యాధి సోకడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతుందన్నారు. చికిత్స నిమిత్తం ఆమె జిల్లా జనరల్ ఆస్పత్రికి రాగా ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చికిత్స అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి మెరుగుగా ఉందని ఆమెకు శస్త్ర చికిత్స అందించిన డాక్టర్ శివాని తెలిపారు.



# మత్తు పదార్థాల నిరోధానికి. సమిష్టిగా కృషి చేయాలి

## అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





నిజామాబాద్, బ్యూరో జూన్ 3 ( ప్రజా ప్రతిభ)

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ

## పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి
## నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
## మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు..




మెదక్ జిల్లా బ్యూరో జూన్ 3(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )౦

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, బుధవారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యం పోషణ పై అవగాహన కల్పించాలి

### హెల్త్ ఆఫీసర్ ఠాగూర్



నాగిరెడ్డిపేట, జూన్ 03:-

నాగిరెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఏఎం తాండూర్, జప్తి జానకంపల్లి గ్రామాలలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న గ్రామ ఆరోగ్య, పారిశుధ్య మరియు పోషణ దినోత్సవం విహెచ్ఎండి కార్యక్రమాలను బుధవారం ఎల్లారెడ్డి డివిజన్‌కు చెందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. ఠాగూర్, సబ్ యూనిట్ అధికారి పాశం గోవిందరెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విహెచ్ఎండి వేదికలను ఉపయోగించి గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలబాలికలు మరియు గ్రామీణ ప్రజలకు ఆరోగ్య విద్య, పోషకాహారం, పారిశుధ్యం, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జూన్ మాసం "యాంటీ మలేరియా మంత్" సందర్భంగా ప్రతి జ్వర బాధితుని నుండి రక్త నమూనాలు సేకరించి మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే "ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐ డి సి ఎఫ్)" కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు 0-5 సంవత్సరాల పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, డయేరియా నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. డయేరియా మరియు మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య పర్యవేక్షకురాలు సునంద, ఏఎన్ఎం సంధ్య, ఎమ్మెల్ హెచ్ పి అపర్ణ, మంగ ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీసీని డిప్యూటీ సీఎంగా ప్రకటించి సామాజిక న్యాయం పాటించాలి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ మే 3



తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గం అయినప్పటికీ అధికార పదవుల్లో వారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని గుర్తించి ఒక బీసీ నాయకుడిని డిప్యూటీ ముఖ్యమంత్రిగా నియమించాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో, పార్టీ బలోపేతంలో, ప్రజా ఉద్యమాల్లో బీసీల పాత్ర కీలకమైనప్పటికీ వారికి తగిన స్థాయిలో రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో వెనుకబాటు కనిపిస్తోందన్నారు. ఎలాగూ ముఖ్యమంత్రి పదవి బీసీలకు దక్కే పరిస్థితి కనిపించడం లేదని, కనీసం డిప్యూటీ ముఖ్యమంత్రి పదవినైనా బీసీ వర్గానికి కేటాయించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను చాటుకోవాలని ఆయన కోరారు. బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి బీసీల ఆకాంక్షలను గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .

## బొజ్జన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా నాగవెల్లి ముఖేష్



నర్సింహుల పేట (జూన్ 3

బొజ్జన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా నాగవెల్లి ముఖేష్ బుధవారం ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జనుకల రమేష్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భానోత్ దస్రు నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్ సమన్వయ కమిటీ అధ్యక్షులు అల్వాల శ్రీనివాస్ సోషల్ మీడియా అధ్యక్షులు సతీష్ వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ కాసాయాకయ్య బొజ్జన్నపేట సర్పంచ్ మరియు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గాడిపల్లి శ్రీనివాస్ మార్క రమేష్ కళ్యాణ్ శ్రీను రాజు మెరుగు నరేష్ గౌడ్ పాపా నాయక్ మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది

# గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష

### అధికారులకు దిశానిర్దేశం చేసిన అదనపు కలెక్టర్లు



నిజామాబాద్, బ్యూరో జూన్ 3 ( ప్రజా ప్రతిభ)



ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఎం.పీ.ఓలు, వివిధ శాఖల అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు గ్రామ, వార్డు సభల నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన విధి, విధానాలు, ప్రస్తావించాల్సిన అంశాలు, ప్రజలకు విశదపర్చాల్సిన విషయాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం గురించి అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు దిశానిర్దేశం చేశారు. గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. సభ నిర్వహణకు ఒకరోజు ముందే టాంటాం ద్వారా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు ముందస్తుగానే సమాచారం తెలియజేయాలని తెలిపారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ గురించి సభలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ కార్యక్రమానికి సహకరించాల్సిందిగా కోరాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలులో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర క్రియాశీలకం అయినందున రాజకీయ పార్టీలు సత్వరమే బీ.ఎల్.ఏలను నియమించుకుని నిర్దేశిత నమూనాలో జాబితాను సమర్పించేలా ప్రజాప్రతినిధులను కోరాలని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దరిమిలా పంటల మార్పిడి ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేయాలని, వర్షపు నీటి నిలువ, పొదుపుగా సాగు జలాల వినియోగం, అవసరం మేరకే ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించాలని హితవు పలికారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పాలని, ప్రకృతి సమతుల్యత కోసం అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆపదమిత్ర వాలంటీర్ల సేవలను సద్వినియోగం చేసుకోవడం, ఎవరికైనా విపత్తుల వల్ల నష్టం సంభవిస్తే ఆయా పథకాల ద్వారా ప్రభుత్వాలు అందించే నష్టపరిహారం గురించి సభలలో తెలియజేయాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత, తడి,పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం నియంత్రణపై ప్రజల్లోఅవగాహనను పెంపొందించాలని, వాల్టా, వన్యప్రాణి సంరక్షణ చట్టాల గురించి తెలియజేయాలని సూచించారు. రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, సానిటేషన్ వంటి వాటి కోసం ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరిస్తూ, వారి నుండి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరిస్తూ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములయ్యేలా చూడాలని, రహ్ వీర్ వంటి పథకాల గురించి వారికి విశదపర్చాలని అన్నారు. ఆపద్బంధు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వంటి వాటిని అర్హులైన వారి సద్వినియోగం చేసుకునేలా ఆయా పథకాల గురించి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం గురించి, రెండవ విడత ఇళ్ళ మంజూరీ ప్రక్రియ గురించి సభలలో వివరించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, గ్రామ, వార్డు సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, డీ.ఎఫ్.ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 85 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత.

69,685 రైతుల వద్ద నుంచి

3,40,078.200 మెట్రిక్ టన్నులధాన్యాన్ని కొనుగోలు చేయగా,

55,590 మంది రైతుల ఖాతాల్లోకి రూ. ,597కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.

వారం రోజుల్లో అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, కేంద్రాలను ముసి వేస్తాము.

రైతు కష్టానికి భరోసా.. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి.

కొనుగోలు కేంద్రాల నుంచి సమీక్షల వరకు కలెక్టర్ క్రియాశీల పర్యవేక్షణ.

ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహణ.

కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటవెంటనే గోదాములు, మిల్లులకు తరలింపు.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.





మెదక్ జిల్లా బ్యూరో జూన్ 3(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )




రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రతిరోజూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం కొనుగోళ్లు, రవాణా, మిల్లులకు తరలింపు, సమస్యలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నారు. మరోవైపు జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శిస్తూ, రైతులతో మాట్లాడుతున్నారు. కాంటా ప్రక్రియ, తేమ శాతం పరీక్షలు, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పరిశీలిస్తూ, కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం బస్తాలు కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా వెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన చోట అదనపు వాహనాలు, హమాలీలను అందుబాటులో ఉంచి కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు 69,685 మంది రైతుల వద్ద నుంచి 3,40,078,200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా,55,590 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 597,09 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. 180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందని,ప్రతి మిల్లు, కేంద్రం వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అనే వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్, అన్లోడింగ్, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి ఆలస్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 600 లారీలు, 50 డీసీఎంలు, 300 ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గోదాములు, రైస్ మిల్లుల వద్ద నిలిచిపోయిన లారీలను వెంటనే అన్‌లోడ్ చేసి, తిరిగి కొనుగోలు కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మిల్లులకు వచ్చే ధాన్యాన్ని మరింత మంది హమాలీలను పెట్టుకొని, త్వరగా దిగుమతి అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, నిరంతరం పర్యవేక్షించాలనీ బుధవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.


# గ్రామ,వార్డుల సభలను సమర్థవంతంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో జూన్ 3(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు,.మున్సిపాలిటీలో గ్రామ, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం నుండి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ .. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలోని వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలని సూచించారు. రహదారుల చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని తెలిపారు. మురుగుకాల్వలు పరిశుభ్రం చేయుట, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటి, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. గ్రామసభలలో మహిళల రక్షణ, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ అకాల వర్షాల వల్ల వాగులు వంకలు పొంగితే తీసుకోవాల్సిన రక్షణ చర్యలు ప్రజలను తరలించేందుకు అవగహన కల్పించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఎన్ లినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంటల అవశేషాలు కాల్చొద్దని దాని వల్ల భూమిలో ఉన్న పోషకాలు చనిపోతాయని కలియదున్నడం వల్ల భూమికి బలం పెరుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ..పోలీస్ అధికారులు మండల, డివిజన్ స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్ట రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో పోలీస్ అధికారులు పాల్గొనాలని ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, పిడుగుల వల్ల తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తేదీన జరుగనున్న ప్రతి గ్రామసభలో అరైవ్ ఎలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రహదారి సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 12వ తేదీన డ్రగ్స్ మహమ్మారిపై జరుగనున్న సభలలో ప్రజలకు అవగహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే పిడి యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. సీజన్ కు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా, విద్యుత్, విద్య, ప్రణాళిక, తదితర శాఖల అధికారులతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు





## కాజల్.. 'జిగేల్'

- కొత్త ఫొటో షూట్‌లో చెమటలు పట్టిస్తున్న చందమామ
- పెళ్లై, బాబు పుట్టినా తగ్గని గ్లామర్ డోస్
- 'హలో జూన్' అంటూ సమ్మర్ వైబ్స్‌తో పిచ్చెక్కించిన బ్యూటీ
- నెట్టింట వైరల్ అవుతున్న హాట్ లుక్స్

**టాకీస్:** టాలీవుడ్ 'చందమామ' కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో మరోసారి సెన్సేషన్ సృష్టించింది. పెళ్లై, ఒక బాబుకు తల్లి అయినా కూడా తన గ్లామర్ ఏమాత్రం తగ్గలేదని నిరూపిస్తూ ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఒక హాట్ ఫోటో ఇప్పుడు నెట్టింట మంటలు రేపుతోంది. కొత్తగా వచ్చిన జూన్ నెలకు అదిరిపోయే రేంజ్ లో వెల్కమ్ చెప్తూ సమ్మర్ వైబ్స్‌తో కుర్రకారుకు పిచ్చెక్కించింది.

### సమ్మర్ సూర్యుడి కంటే హాట్‌గా..

ఈ లేటెస్ట్ ఫోటో షూట్‌లో కాజల్ అగర్వాల్ చాలా కాన్ఫిడెంట్‌గా, ఎంతో బోల్డ్‌గా ఫోజ్ ఇచ్చింది. బ్రైట్ కోరల్ ఆరెంజ్ కలర్ ఓవర్ సైజ్డ్, వైడ్-స్లీవ్స్ క్రాప్ టాప్‌లో ఆమె మెరిసిపోయింది. చేతులను పైకెత్తి, ప్రశాంతమైన లుక్‌తో సమ్మర్ సూర్యుడి కంటే హాట్‌గా కనిపిస్తూ కుర్రకారు మనసు దోచేసింది. జూన్ నెల రాకను సెలబ్రేట్ చేస్తూ ఆమె షేర్ చేసిన ఈ 'హలో జూన్' వైబ్స్ నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.

### క్రేజీ లుక్.. స్పెషల్ అట్రాక్షన్!

ఈ సమ్మర్ ఫోటో షూట్‌లో కాజల్ వేసుకున్న బాటమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆరెంజ్ క్రాప్ టాప్‌కు మ్యాచింగ్‌గా ఆమె ధరించిన 'డిస్ట్రెస్డ్ డెనిమ్ హాట్ షార్ట్స్' లుక్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

### సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్..

అతిగా హడావుడి లేకుండా చాలా సింపుల్‌గా చేతులకు బంగారు ఉంగరాలు పెట్టుకుని, జుట్టును మధ్యలోకి పాయతీసి సాఫ్ట్ వేవ్స్‌లాగా వదిలేసింది. ఇక ఆమె వేసుకున్న నేచురల్ మేకప్ ఈ బోల్డ్ అండ్ క్యాజువల్ లుక్‌ను మరింత అందంగా మార్చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.



## వైట్ మ్యాక్సీలో 'కృతి సనన్'

- స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ మ్యాజిక్.. నెట్టింట కృతి లేటెస్ట్ పిక్స్ వైరల్
- నెక్ బోసిగా ఉంచి.. పొడువాటి ఇయర్ రింగ్స్‌తో అదిరిపోయే పోజ్
- తెల్లటి డ్రెస్‌లో దేవకన్యలా మెరిసిపోతున్న ముద్దుగుమ్మ
- సైడ్ అందాలతో సెగలు రేపుతున్న బాలీవుడ్ భామ

**టాకీస్:** సినీ సెలబ్రిటీలు నిత్యం దేవకన్యల్లా మెరిసిపోతూ, గ్లామర్ టచ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారంటే.. వారి వెనుక డిజైనర్లు, స్టైలిస్టుల కష్టం ఎంత ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు తెర వెనుక ఉన్న వీరి గురించి పెద్దగా తెలిసేది కాదు కానీ, సోషల్ మీడియా వాడకం పెరిగాక ట్రెండ్ మారింది. సెలబ్రిటీలతో పాటు వారి స్టైలిస్టులు కూడా ఇప్పుడు ఇంటర్నెట్‌లో సెన్సేషన్ అవుతున్నారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట గిలిగింతలు పెడుతున్నాయి.

### వైట్ మ్యాక్సీలో వయ్యారాల విందు!

నిత్యం తన కిల్లింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారే కృతి సనన్, తాజాగా సరికొత్త అవుట్‌ఫిట్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. వైట్ కాంబినేషన్‌లో ఉన్న హై కాంట్రాస్ట్ మ్యాక్సీ డ్రెస్‌ను ధరించి హొయలు పోయింది. ఈ డ్రెస్‌లో తన సైడ్ అందాలను చూపిస్తూ కృతి ఇచ్చిన పోజులు అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.

### బోల్డ్ అండ్ క్లాసీ లుక్..

ఈ ట్రెండీ లుక్ కోసం కృతి సనన్ నెక్ లైన్‌ను బోసిగా (ఎలాంటి నెక్లెస్ లేకుండా) ఉంచి, కేవలం పొడువాటి ఇయర్ రింగ్స్ మాత్రమే ధరించింది. జుట్టును ఫ్రీగా వదిలేసి తన లుక్‌ను మరింత హైలైట్ చేసుకుంది. క్లాస్ అండ్ మాస్ కాంబినేషన్‌లా ఉన్న ఈ కాన్సెప్ట్ కుర్రాళ్లకు పిచ్చెక్కిస్తోంది.

### తెర వెనుక అసలు సూత్రధారి..

కృతి సనన్‌ను ఇంత బ్యూటిఫుల్‌గా అలంకరించిన క్రెడిట్ ప్రముఖ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ కే దక్కుతుంది. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్న ఈ ఫోటోలు షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే లాక్స్ కొద్దీ లైకులు, కామెంట్లతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.



## అబ్బాయ్ సినిమాకు బాబాయ్ ఆశీస్సులు

### - 'పెద్ది' కోసం పవన్ స్పెషల్ వీడియో

**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కించిన 'పెద్ది' సినిమాపై అంచనాలు పెరుగుతున్న వేళ.. జనసేన అధినేత, చెర్రీ బాబాయ్ పవన్ కల్యాణ్ ఆ చిత్రానికి తన మద్దతు తెలిపారు. 'పెద్ది' టీమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.



పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ 'ఎక్స్' ఖాతా ద్వారా విడుదలైన ఈ వీడియోలో రామ్ చరణ్ సినీ ప్రయాణంలోని పలు ముఖ్యమైన సన్నివేశాలను పొందుపరిచారు. రామ్ చరణ్ అనే పేరులోనే శ్రీరామభక్తుడైన హనుమంతుడి లక్షణాలు ఉన్నాయని, ఆయన భక్తి, శక్తి, సమర్పణ భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పోలిక అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రం రేపు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉండగా, పవన్ స్వయంగా వీడియో విడుదల చేయడం ఆ అంచనాలను మరింత పెంచింది. 'పెద్ది' సినిమా మార్గంలో ఎలాంటి అడ్డంకులు ఎదురవకుండా ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని, ఈ చిత్రం ఘన విజయం సాధించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించాలని పవన్ కల్యాణ్ తన వీడియోలో ఆకాంక్షించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్‌లకు రామ్ చరణ్ కృతజ్ఞతలు

**టాకీస్:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం 'పెద్ది' నేడు గురువారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతించిన సంగతి తెలిసిందే. ఈ ఇరు రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు రాంచరణ్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు:** "తెలుగు సినిమా పరిశ్రమకు నిరంతరం మద్దతు, ప్రోత్సాహం అందిస్తున్న గౌరవనీయులైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని రామ్ చరణ్ పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు:** "తెలుగు చిత్ర పరిశ్రమ అభ్యున్నతికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని చరణ్ రాసుకొచ్చారు.

ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ నటించింది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించారు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.



### సెన్సెక్స్ 300 పాయింట్లు పతనం..

## నిఫ్టీ 23,400 వద్ద ముగింపు

- భారీ ఒడుదొడుకుల మధ్య నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- ఐటీ షేర్లలో భారీ అమ్మకాలతో పతనమైన సూచీలు
- పీఎస్‌యూ బ్యాంక్, ఫైనాన్షియల్ షేర్ల కొనుగోళ్లతో తగ్గిన నష్టాలు
- నిఫ్టీ 78 పాయింట్లు నష్టం
- రెండో రోజూ పతనమైన రూపాయి.. అమెరికా టారిఫ్‌ల ఆందోళన

**ముంబై:** బుధవారం నాడు భారత ఈక్విటీ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ఐటీ షేర్లలో భారీ అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌యూ), ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రా-డే కనిష్ట స్థాయిల నుంచి మార్కెట్లు గణనీయంగా కోలుకున్నాయి. దీంతో నష్టాలు కొంతమేర తగ్గాయి.

ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 303.67 పాయింట్లు నష్టపోయి 74,346.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 77.95 పాయింట్లు తగ్గి 23,405.60 వద్ద ముగిసింది. సెషన్ మొత్తంలో మార్కెట్లలో తీవ్ర ఒడుదొడుకులు కనిపించాయి.

రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 5 శాతానికి పైగా పతనమై అత్యంత బలహీనంగా నిలిచింది. టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్ వంటి షేర్లు సెన్సెక్స్ పతనానికి ప్రధాన కారణమయ్యాయి. మరోవైపు, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ అత్యధికంగా లాభపడింది. నిఫ్టీ బ్యాంక్, ప్రైవేట్ బ్యాంక్, హెల్త్‌కేర్ సూచీలు కూడా మార్కెట్లకు మద్దతునిచ్చాయి. అపోలో హాస్పిటల్స్, టాటా మోటార్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్లు లాభపడ్డాయి.

మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 23,500 కీలక నిరోధక స్థాయిగా ఉంది. ఈ స్థాయిని దాటితే 23,800 వరకు రికవరీకి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అలాగే, తక్షణ మద్దతు 23,300-23,350 వద్ద ఉందని తెలిపారు.

ఇదిలా ఉండగా, భారత రూపాయి విలువ వరుసగా రెండో సెషన్లోనూ పడిపోయింది. విదేశీ పెట్టుబడుల తరలిపోవడం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ప్రతిపాదనలపై ఆందోళనలు రూపాయి పతనానికి కారణమయ్యాయి. టెక్నికల్‌గా స్పాట్ యూఎస్‌డీ-ఐఎన్‌ఆర్‌కు 96.50 వద్ద నిరోధం, 95.10 వద్ద మద్దతు ఉన్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.

## కివీస్ గడ్డపై టీమిండియా మెగా టూర్..

### 40 రోజుల్లో 12 మ్యాచ్‌లు.. పూర్తి షెడ్యూల్ ఇదే

- ఈ ఏడాది చివర్లో న్యూజిలాండ్‌లో పర్యటించనున్న భారత క్రికెట్ జట్టు
- మొత్తం 12 మ్యాచ్‌లతో కూడిన అతిపెద్ద ద్వైపాక్షిక సిరీస్‌కు రంగం సిద్ధం
- 5 టీ20లు, 5 వన్డేలు, 2 టెస్టు మ్యాచ్‌లలో తలపడనున్న ఇరు జట్లు
- భారత్-కివీస్ క్రీడా సంబంధాలకు 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన
- అక్టోబర్ 22న ప్రారంభమై డిసెంబర్ 1న ముగియనున్న 40 రోజుల టూర్

**స్పోర్ట్స్ (ప్రజా ప్రతిభ):** భారత క్రికెట్ జట్టు ఈ ఏడాది చివర్లో న్యూజిలాండ్‌లో సుదీర్ఘ పర్యటనకు సిద్ధమైంది. ఇరు దేశాల మధ్య క్రీడా సంబంధాలు ప్రారంభమై 100 ఏళ్లు పూర్తయిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ మెగా సిరీస్‌ను నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 1 వరకు 40 రోజుల పాటు సాగే ఈ పర్యటనలో ఇరు జట్లు మొత్తం 12 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇందులో 5 టీ20లు, 5 వన్డేలు, 2 టెస్టు మ్యాచ్‌లు ఉన్నాయి. న్యూజిలాండ్ గడ్డపై ఇప్పటివరకు ఏ దేశంతోనూ ఇంత పెద్ద ద్వైపాక్షిక సిరీస్ జరగకపోవడం ఈ పర్యటనకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది.

ఈ ప్రతిష్ఠాత్మక పర్యటన అక్టోబర్ 22న క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరగనున్న తొలి టీ20 మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. మొత్తం ఐదు టీ20ల సిరీస్ నవంబర్ 1న ముగుస్తుంది. ఆ తర్వాత నవంబర్ 4న ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో తొలి వన్డే తో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ మొదలవుతుంది. ఈ సిరీస్‌లోని చివరి రెండు వన్డేలకు మౌంట్ మాంగనూయ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

ఈ పర్యటనలో అందరి దృష్టి టెస్టు సిరీస్‌పైనే కేంద్రీకృతమై ఉంది. రెండు మ్యాచ్‌ల ఈ టెస్ట్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు నవంబర్ 19 నుంచి 23 వరకు వెల్లింగ్‌టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతుంది. ఇక రెండోది, పర్యటనలో చివరిది అయిన టెస్టు మ్యాచ్ నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు క్రైస్ట్‌చర్చ్‌లోని హ్యాగ్లీ ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌తో టీమిండియా 40 రోజుల సుదీర్ఘ పర్యటన ముగుస్తుంది.

2019-20 తర్వాత భారత జట్టు న్యూజిలాండ్‌లో టెస్టు సిరీస్ ఆడటం ఇదే తొలిసారి. అయితే, ఈ మధ్య కాలంలో కివీస్ జట్టు రెండుసార్లు భారత్‌లో పర్యటించింది. ముఖ్యంగా 2024-25 పర్యటనలో భారత్‌ను సొంత గడ్డపైనే 3-0 తేడాతో ఓడించి టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో తాజా సిరీస్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య 100 ఏళ్ల క్రీడా బంధానికి గుర్తుగా న్యూజిలాండ్ ప్రభుత్వం ఈ పర్యటనకు ప్రత్యేక మద్దతు ఇస్తోంది.




### భారత్-న్యూజిలాండ్ సిరీస్ పూర్తి షెడ్యూల్:

**టీ20 సిరీస్:**

మొదటి టీ20: అక్టోబర్ 22, క్రైస్ట్‌చర్చ్
రెండో టీ20: అక్టోబర్ 24, క్రైస్ట్‌చర్చ్
మూడో టీ20: అక్టోబర్ 27, వెల్లింగ్‌టన్
నాలుగో టీ20: అక్టోబర్ 30, ఆక్లాండ్
ఐదో టీ20: నవంబర్ 1, హామిల్టన్

**వన్డే సిరీస్:**

మొదటి వన్డే: నవంబర్ 4, ఆక్లాండ్
రెండో వన్డే: నవంబర్ 7, వెల్లింగ్‌టన్
మూడో వన్డే: నవంబర్ 10, హామిల్టన్
నాలుగో వన్డే: నవంబర్ 13, మౌంట్ మాంగనూయ్
ఐదో వన్డే: నవంబర్ 15, మౌంట్ మాంగనూయ్

**టెస్టు సిరీస్:**

మొదటి టెస్టు: నవంబర్ 19-23, వెల్లింగ్‌టన్
రెండో టెస్టు: నవంబర్ 27-డిసెంబర్ 1, క్రైస్ట్‌చర్చ్

## ఒక్క భారత్-పాక్ మ్యాచ్‌కే కాదు.. టోర్నీ మొత్తానికి హైప్ తీసుకురండి: స్మృతి మంధాన

- ఒకే ఒక్క మ్యాచ్‌తో వరల్డ్ కప్‌ను చుట్టేయకండి
- అభిమానులకు, మీడియాకు టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన విజ్ఞప్తి
- జూన్ 14న బర్మింగ్‌హామ్‌లో చిరకాల ప్రత్యర్థుల సమరం

**స్పోర్ట్స్ (ప్రజా ప్రతిభ):** మహిళల టీ20 ప్రపంచకప్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. జూన్ 14న బర్మింగ్‌హామ్ వేదికగా జరగబోయే దాయాదుల పోరు (భారత్ వర్సెస్ పాకిస్థాన్) కోసం క్రికెట్ ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌పై భారత జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కేవలం భారత్-పాక్ మ్యాచ్‌కే పరిమితం కాకుండా, టోర్నీ మొత్తానికి విపరీతమైన ఆదరణ వచ్చేలా ప్రచారం కల్పించాలని మీడియాను, అభిమానులను ఆమె కోరింది.

### ఆ ఒక్క మ్యాచ్‌కే ప్రచారం అవసరం లేదు..!

టోర్నీ ప్రారంభానికి ముందు మంధాన మీడియాతో మాట్లాడుతూ.. "గతంలో బర్మింగ్‌హామ్‌లోనే జరిగిన 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్, పాక్ తలపడినప్పుడు టిక్కెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఈసారి కూడా అదే క్రేజ్ ఉంది. అయితే, కేవలం ఒకే ఒక్క మ్యాచ్ గురించే మాట్లాడకుండా.. మనం ఈ టీ20 ప్రపంచ కప్‌నకు టోర్నీ మొత్తంగా మరింత ప్రచారం కల్పించాలని ఆశిస్తున్నాను. ఆ ఒక్క మ్యాచ్‌పై ఇప్పటికే కావాల్సినంత హైప్ ఉంది. అభిమానులు ప్రతి మ్యాచ్‌కు తమ మద్దతు అందిస్తారని ఆశిస్తున్నాం. వారి నమ్మకాన్ని నిలబెడుతూ మేము అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాం."

### గ్రూప్-ఎ లో భారత్ సవాల్.. షెడ్యూల్ ఇదే!

ఈ మెగా టోర్నీలో గ్రూప్-ఎ లో ఉన్న భారత జట్టు లీగ్ దశలో గట్టి ప్రత్యర్థులను ఢీకొట్టబోతోంది. టీమిండియా మ్యాచ్‌ల షెడ్యూల్ పరిశీలిస్తే:

జూన్ 14 : పాకిస్థాన్ (తొలి మ్యాచ్)
జూన్ 17 : నెదర్లాండ్స్
జూన్ 21 :సౌతాఫ్రికా
జూన్ 25 : బంగ్లాదేశ్
జూన్ 28 : ఆస్ట్రేలియా



### ఫామ్ అందుకోవాల్సిన సమయం..

భారత జట్టు ప్రస్తుత ఫామ్ విషయానికొస్తే.. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ సేన మిశ్రమ ఫలితాలను చవిచూసింది. తొలి మ్యాచ్‌లో అద్భుత విజయాన్ని అందుకున్నప్పటికీ.. ఆ తర్వాత జరిగిన రెండు మ్యాచ్‌ల్లో వరుసగా ఓడిపోయి సిరీస్‌ను ఇంగ్లాండ్ చేతిలో చేజార్చుకుంది. ఈ నేపథ్యంలో లోపాలను సరిదిద్దుకుని, ప్రపంచకప్ వేటలో లీగ్ దశ నుంచే సత్తా చాటాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341